సండే మ్యాగజైన్ గత వారంతో పోలిస్తే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
14-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 226, పేజీలు : 10+4 వెల : 6.50

ఉచితంగా మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు 5లో

భూమిని పోలిన మరో గ్రహంపై జీవం ఉనికి


బుధవారం ఆరోగ్యశ్రీపై సమాచార పత్రికను ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

## 30 నుంచి అమలులోకి
# జగనన్న ఆరోగ్య సురక్ష

### దీర్ఘకాలిక వ్యాధులవారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం
### రాష్ట్రమంతటా ఆరోగ్య శిబిరాల నిర్వహణ: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్యాన్సర్,మూత్రపిండాలు వంటి దీర్ఘ కాలికవ్యాధులతో బాధపడేవారికి కచ్చితంగా ఆరోగ్యశ్రీ, ఆ పథకం అనుసరణగా ఆరోగ్య ఆసరా సేవలు అందాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. ప్రతి ఇంటింటికి తిరిగి రోగులకు సంబంధించిన సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు. ఈ అంశాలు కీలకంగా ఈ నెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. జగనన్న సురక్ష తరహాలోనే చేపడుతున్న ఈ కార్యక్రమం మంచి ఫలితాలను సాధించే దిశలో వైద్య ఆరోగ్యరంగంలో మంచి ఫలితాలను సాధించాలన్నారు. తాడేపల్లి లోని తన వ్యక్తిగత కార్యాలయంలో సీఎం ≫2

## హైకోర్టులో చంద్రబాబు పిటిషన్‌పై
# విచారణ 19కి వాయిదా






### క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘంగా సాగిన విచారణ
### చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయవాది సిద్ధార్థ లూథ్రా
### కస్టడీ పిటిషన్‌పై కూడా విచారణ 18కి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత నారా చంద్రబాబు నాయుడుపై సిఐడి నమోదు చేసిన కేసులను కొట్టివేయాలంటూ దాఖలైన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టుపై బుధవారం విచారించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈనెల 19కివాయిదా వేసింది. ఈ కేసులో కౌంటరు దాఖలు చేయాలని సిఐడి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణ సమయంలో చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని, చంద్రబాబు అరెస్ట్‌కు గవర్నర్ అనుమతి తీసుకోలేదని, రాజకీయ కక్షతో అరెస్ట్ చేసారని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా వాదనలు వినిపించారు. ఈ సందర్భంలో కేసును విచారిస్తున్న న్యాయమూర్తి చంద్రబాబు న్యాయమూర్తి సిద్ధార్థ లూథ్రాను ఒక కీలక ప్రశ్న వేసారు. గతంలో తాను పిపిగా పనిచేసానన్నారు. అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్నారు. ఈ విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని సిద్ధార్థ లూథ్రా స్పష్టం చేసారు. ఈ క్రమంలో సిఐడి తరపు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కౌంటరును దాఖలు చేస్తామని వివరించారు. ఇందుకు గడువుకు సమయం కావాలని సిఐడి కోర్టు అభ్యర్థించింది. ఈ కేసులో పిటిషన్ తరపు వాదనలు కాకుండా ప్రతివాదుల వాదనలు వినాల్సి ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. కౌంటర్ దాఖలకు గడువును ఈ నెల18 వరకు గడువు ఇస్తూ కేసు విచారణను ఈ నెల 19వ తేదికి వాయిదా వేసింది

**కస్టడీ పిటిషన్‌ను ఈ నెల 18వరకు విచారించవద్దు**

ఎసిబి కోర్టులో చంద్రబాబును అమరావతి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కస్టడీకి ఇవ్వాలంటూ సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై చంద్రబాబు న్యాయవాదులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపైబుధవారం విచారణను చేపట్టిన హైకోర్టు చంద్రబాబు పక్ష న్యాయవాదులు, సిఐడి న్యాయవాదులు తమ వాదనలను హైకోర్టుకు వివరించారు. ఈ నేపథ్యంలో ఎసిబి కోర్టులో ≫2

## సామినేని, దేశాయ్ శరత్‌చంద్రారెడ్డికి హైకోర్టు నోటీసులు

### నేరచరితులకు టిటిడి పదవులు ఎలా ఇచ్చారని పిటిషన్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి సభ్యులుగా ఉన్న ఎపి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, దేశాయ్ నికేతన్, శరత్ చంద్రారెడ్డిల నియమాకాన్ని సవల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఎపి హైకోర్టు బుధవారం విచారణ నిర్వహించింది. రైల్వేస్ పూర్వ ఉద్యోగి చంతా వెంకటేశ్వర్లు నేరచరిత్ర కలిగిన వీరికి టిటిడి పదవులు ఇవ్వడాన్ని ఆయన తన ఫిల్‌లో తప్పుపట్టారు. పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు. మంచి నడవడిక లేని, అనర్హులను, నేర చరిత్ర ఉన్నవారిని టిటిడి సభ్యులుగా నియమించడం చట్ట వ్యతిరేకమని అన్నారు.

దీనిపై జస్టిస్ రావు రఘునందనరావు ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరింది. శిక్ష ఇంకా విధించని కారణంగా నేరస్తులుగా పరిగణించలేదని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది వివరణ ఇచ్చారు. దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. ఎపి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, దేశాయ్ నికేతన్, శరత్ చంద్రారెడ్డిలకు వ్యక్తిగత నోటీసులు అందించారు.

## ప్రజలకు అందుబాటులో
# బాబు రిమాండ్ రిపోర్టు

### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అవినీతి కేసులో అరెస్టయిన తరువాత కూడాగ్లోబెల్స్ ప్రచారాలను నమ్ముకొని ముందుకు వెళ్తున్నారని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా చంద్రబాబుకు అరెస్ట్‌కు సంబంధించి న్యాయస్థానం సాక్ష్యాధారాలు ఉన్నాయని భావించిందన్నారు. అందువలనే చంద్రబాబు జ్యూడిషియల్ కస్టడీకి పంపిందన్నారు. చంద్రబాబు కుట్రలు బహిర్గతమైనా టిడిపి, ఆ పార్టీ మాధ్యమాలు, చంద్రబాబు పెంచి పోషించిన వ్యక్తులు ప్రభుత్వంపై బురద జల్లేందుకు నానా పాట్లు పడుతున్నారన్నారు. 73 ఏళ్ల వృద్ధుడిని హింసిస్తున్నట్లు చూపించే ప్రయత్నం దారుణమన్నారు.

న్యాయస్థానం, ఆధారాలు ఉన్నాయి, అందుకే స్కిల్ స్కామ్‌లో కుట్రఉన్నట్లు నమ్మిందన్నారు. రాష్ట్ర ఖజానాకు రూ.వందల కోట్లు నష్టం కలిగించారన్నారు. రూ.370 కోట్లు పక్కకు పంపడం దీని కోసం చంద్ర బాబు వేసిన వ్యూహాలు అందరికి కన్పిస్తున్నాయి. హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేయడం మానవహక్కులకు భంగం కలిగిందంటే ఎలా అన్నారు. పక్కా ఆధారాలతో రిమాండ్ రిపోర్టు ఏజెన్సీ ఇచ్చిందన్నారు. కేంద్ర సంస్థ కుడా గతంలోనే ఇదే విషయం నిర్ధారించిందన్నారు. అయితే అప్పుడు ఆధారాలను చంద్రబాబు తడిచేసారన్నారు. సెంట్రల్ ఏజెన్సీ ఆధారంగా ఎపి సిఐడి దృష్టి పెట్టి డబ్బును హవాలా మార్గం ద్వారా చేరాల్సిన చోటుకు చేర్చిందన్నారు. చివరకు సిమెన్స్ కంపెనీ తమకు సంబంధం లేదని చెప్పినా దానికి లింక్ పెడతారు. ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులకు కుడా తాము చేసింది నిజమేనా అనే అనుమానం వచ్చేలా ఇక్కడ దబాయిస్తున్నారన్నారు. వీటికి తాము సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై కాశ్మీరు నుంచి కన్యాకుమారి నుంచి పెద్ద, పెద్ద నాయకులతో స్టెట్మెంట్ ఇప్పించారన్నారు. పిల్లల భవిష్యత్తు, యువతకు సంబంధించిన ఈ ప్రాజెక్ట్‌లో దోచుకుంటే వదిలిపెట్టాలా, చంద్రబాబు రాజ్యాంగానికి అతీతుడా, చెప్పాలన్నారు. ఆయన జైల్లో ఉంటేనే తప్పు అంటే ఎలా జ్యూడిషియల్ కస్టడీ ఇచ్చాక కూడా ఆయనకు ఇంటి భోజనం, మందులు ఓకేఅన్నారు. గృహఖైదు కుదరదని మాత్రమే విచారణ సంస్థ అభ్యంతరం తెలిపింది. ఈ కేసు విచారణ చేసే అధికారులు చంద్రబాబుకు ఎంతో మర్యాద ఇచ్చారన్నారు. ప్రజలను అడ్డం పెట్టుకుని "బాబుతో నేను" అనే క్యాంపెయిన్ ఇచ్చి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. సానుభూతి, వ్యతిరేకత, తద్వారా రాజకీయ ప్రయోజనం కోసం చంద్రబాబు ఈ కేసును చూస్తున్నారు. రాజకీయ కక్షతోచేయాలనుకుంటే ఎప్పుడో చేసుండే వాళ్లమన్నారు. చంద్రబాబు రిమాండ్ ప్రజలందరికి అందించేందుకు పబ్లిక్ డొమైన్‌లో ఉందన్నారు.

## 'స్కిల్' స్కాంలో చంద్రబాబును నిందితునిగా
# నిర్ధారించే ఆధారాలు

### ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్




**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు నిందితునిగా నిర్ధారించే పకడ్బంది ఆధారాలు ఎన్నో ఉన్నాయని ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్ స్పష్టం చేసారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జరిగిన అక్రమాలను వివరంచారు. నిబంధనలను పటించుకొకుండా ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసారని వివరించారు. రూ.370 కోట్లు మంజూరు చేయాలని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చంద్రబాబు నోట్ రాసారన్నారు. కార్పొరేషన్‌కు సంబంధించి చంద్రబాబు సంతకాలు ఉన్నాయన్నారు. గంటా సుబ్బారావు అనే ప్రైవేటు వ్యక్తికి మూడు పదవులు అప్పగించారన్నారు. సుదీర్ఘకాలం పాటు టిడిపికి సేవలందించిన ఆడిటర్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నియమించారు, కేవలం జీవో ద్వారానే కార్పొరేషన్ ఏర్పాటు చేసారన్నారు.

రూ.313 కొట్లలో రూ.241 కోట్లు నేరుగా డొల్ల కంపెనీల్లోకి వెళ్లాయన్నారు. ఈ అంశమే కేసులో కీలకమన్నారు. రూ.241 కోట్లను డొల్ల కంపెనీల నుంచి వివిధ రూపాల్లో మళ్లించారన్నారు. రూ.241 కోట్లు ఎందుకు మళ్లించారంటే సమాధానం లేదన్నారు. హవాలా మార్గంలో డబ్బు బయటకు వెళ్లాక రెండు కంపెనీలు భాగస్వామ్యమయ్యాయన్నారు. ఈ స్కామ్‌పై జర్మనీలోని సీమెన్స్ యాజమాన్యం కూడా స్పందించిందన్నారు. సీమెన్స్ ఇండియా ఉద్యోగులు తమకు వాస్తవాలు చెప్పకుండా దాచారని సీమెన్స్ యాజమాన్యం కుడా తెలిపిందన్నారు. సీమెన్స్ సంస్థ తమకు రూ.58.8 కోట్లు మాత్రమే అందాయని తెలిపింది. సీమెన్స్ సంస్థ సాఫ్ట్‌వేర్ కోసం రూ.58.8 కోట్లు మాత్రమే వెచ్చించింది, ఈ సాఫ్ట్‌వేర్ ఉందా లేదనే విషయంలో మన ఉహాగానాలకు వదిలేసారన్నారు. ఆరు చోట్ల కేంద్రాలు పెట్టాలని నిర్ణయించారు. ఆ వెంటనే డబ్బు విడుదల చేసారన్నారు. మొత్తంగా రూ.370 కోట్లు ఒప్పందంలో సాఫ్ట్‌వేర్ ఖర్చు పోగా రూ.311 కోట్లు దుర్వినియోగమైందన్నారు. ఈ కేసులో చంద్రబాబు అన్ని ఆధారాలను పరిశీలించిన తరువాతనే నిందితునిగా అరెస్ట్ చేసామన్నారు.

# లోకేష్‌తో నేతల భేటీ

### భవిష్యత్ కార్యక్రమంపై చర్చ


బుధవారం లోకేష్‌తో భేటీ అయిన వివిధ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు భేటీ అయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం నారా లోకేష్ రాజమండ్రిలోనే ఉండి పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల అంశంతో పాటు, అరెస్టుపై పార్టీ చేపట్టిన నిరసనలపై పార్టీ నేతలతో చర్చించారు. పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు ధర్నా చౌక్‌లో కూడా అనుమతించక పోవడం జగన్ నియంత పోకడలకు అద్దం పడుతోందని అన్నారు. నిరాహార దీక్ష చేసిన వారిపై కూడా హత్యాయత్నం కేసుపెట్టి రిమాండ్‌కు పంపిన చరిత్ర దేశంలో ఎక్కడాలేదని లోకేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుతో జగన్ తాత్కాలిక ఆనందం పొంది ఉండవచ్చు కానీ ప్రజలు దీన్ని ఆమోదించే పరిస్థితి లేదని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల్లో అసంతృప్తి, ఆవేదన రోజు రోజుకూ పెరుగుతోందని లోకేష్ అన్నారు. చంద్రబాబు అరెస్టుపై మద్దతు తెలిపిన నేతలకు ఆయన ధన్యవాదాలుతెలిపారు. మాజీమంత్రులు బుచ్చయ్య చౌదరి, అయ్యన్న పాత్రుడు, కళావెంకట్రావు, చినరాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపి కనకమేడల రవీంద్రలతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపిలు, వచ్చి కలిశారు.



## జైల్లో చంద్రబాబుతో లాయర్ సిద్ధార్థ ములాఖత్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ మంత్రి నారా చంద్రబాబు నాయుడును అడ్వకేట్ లూథ్ర కలిశారు. ప్రత్యేక వాహనంలో సెంటర్ జైలుకు వచ్చిన ఆయన లోపలికి వెళ్లి చంద్రబాబును కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు.


## 'ప్రత్యేక పార్లమెంటు' నేపథ్యంలో
# 17న అఖిలపక్ష భేటీ



### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకోసం ఈనెల 17వ తేదీ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లద్ జోషి వెల్లడించారు. ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల సభాపక్ష నాయకులతో సమావేశం ఉంటుందని ఆయన వివరించారు. ఇప్పటికే ఇమెయిల్స్ ద్వారా ఆహ్వానాలను కూడా అన్ని పార్టీల నాయకులకు పంపించినట్లు ఆయన వివరించారు. ఈనెల 18వ తేదీనుంచి ఐదురోజులపాటు పార్లమెంటు ప్రత్యేకసమావేశాలు నిర్వహిస్న్ను సంగతి తెలిసిందే. ఈ సమావేశాల నిర్వహణలో ఆంతర్యం ఏమిటన్నది మాత్రం రాజకీయ పార్టీలకు అంతుబట్టడంలేదు. అంతేకాకుండా సమావేశాల అజెండాపైనా తీవ్రస్థాయిలో చర్చలుజరుగుతున్నాయి. ముందస్తులోక్‌సభ ఎన్నికలని కొందరు, జమిలి ఎన్నికలని కొందరు, ఇండియాపేరును భారత్ పేరుగా మార్చాలని కొందరు ఇలా రకరకాలుగా చర్చలు తెరపైకి వచ్చాయి. అలాగే 33శాతం మహిళల రిజర్వేషన్ అంశాలుంటాయని మరికొందరు ప్రతిపక్ష నేతలు చెపుతున్నారు. అయితే వీటిపై ఏ ఒక్క అంశంపైనా కూడా కేంద్రంనుంచి ఇప్పటివరకూ స్పష్టత రాలేదు. జి20 సమావేశాల్లో ఇండియాకు ≫2

## కడప జిల్లాలో ముగ్గురు
# సబ్ రిజిస్ట్రార్ల సస్పెన్షన్ 2లో




బుధవారం గాంధీనగర్‌లో గుజరాత్ అసెంబ్లీనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# విచారణ 19కి వాయిదా

≫చంద్రబాబును కస్టడీకి అప్పగించాలన్న సీఐడీ దరఖాస్తు చేసింది.దాని ఎసిబి న్యాయస్థానం న్యాయమూర్తి విచారణను నేటికి వాయిదా వేసింది.ఈ నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై హైకోర్టు పూర్వాపరాలు పరిశీలించి,చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా చంద్రబాబును ఎసిబి కోర్టులో అయిదు రోజుల రిమాండ్ కోరుతూ పిటిషన్ వేసిందని,ఈ కేసులో ఎటువంటి ప్రమేయం లేని చంద్రబాబుపై సిఐడి అనుచితంగా వ్యవహరించే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.స్కామ్‌లు పలు అంశాలను చంద్రబాబు గోప్యంగా ఉంచారని,అందుకే కస్టడీ కోరుతున్నామని సిఐడి కోర్టుకు తెలిపింది.సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 18వరకు విచారించవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టుకు చేరుకున్నారు.కస్టడీ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలను గురించి ఆ కోర్టు న్యాయమూర్తికి వివరించారు.దాంతో న్యాయమూర్తి హైకోర్టు ఉత్తర్వులు అందాకే తదుపరి ఆదేశాలు ఇస్తామని న్యాయమూర్తి స్పష్టం చేసారు.

**రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు బెయిల్‌పై దాఖలైన కేసుపై విచారణ ఈ నెల19కి వాయిదా**

రాజధాని నగర మాస్టర్ ప్లాన్,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎనలైన్‌మెంట్ నిర్ణయవం వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి చంద్రబాబునాయుడిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ కేసులో చంద్రబాబు నాయుడికి ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో విచారణను బుధవారం చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి సీఐడీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.విచారణను ఈ నెల19కి వాయిదా వేసారు.ఏపీ రాజధాని నగరానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ డిజైనింగ్,ఇన్నర్ రింగ్‌రోడ్డు దాన్ని అనుసంధానించే రహదారులు ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి అధికార పార్టీ శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు చేసారు.ఈ కేసులో చంద్రబాబును సీఐడీ కీలక నిందితునిగా పేర్కొంది. అయితే ఈ కేసును 19వ తేదికి హైకోర్టు వాయిదా వేసింది.మొత్తమ్మీద చంద్రబాబుకు సంబంధించిన మూడు కేసుల్లో దాఖలైన పిటిషన్లను హైకోర్టు నేడు వాయిదా వేసింది,


**టిడిపి నేతల గృహ నిర్బంధంపై దాఖలైన కేసులు రెండు వారాలు వాయిదా**

టిడిపి నేతల గృహ నిర్బంధంపై దాఖలైన కేసులువిషయంలో దాఖలైన పిటిషన్పఐ హైకోర్టులో విచారణ జరిగింది.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షనేతలను లక్ష్యం చేసుకుందని పేర్కొంటూ వినుకొండ మాజీ ఎంఎల్‌ఏ జీవీ ఆంజనేయులు పిటిషన్ దాఖలు చేసారు.ఆయన తరపున న్యాయవాది బాలాజీ వాదనలు విన్పించారు, గృహనిర్బంధం చట్ట వ్యతిరేకమైన చర్య అని న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళారు.సుప్రీం కోర్టు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని న్యాయవాది బాలాజీ వాదించారు.అధికార పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వం అనుమతిలిస్తూ, ప్రతిపక్షపార్టీలకు నిరాకరింస్తోందని న్యాయస్దానానికి తెలిపారు.దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయం కోరారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ, హోంశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# జగనన్న ఆరోగ్య సురక్ష

≫ జగన్ ఆరోగ్యశ్రీ.జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలపై ఉన్నత స్థాయిలో అధికారులతో సమీక్షను నిర్వహించారు.ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే అంశాలతో కూడిన సమాచార పత్రికను సిఎం జగన్ ఆవిష్కరించారు. జగన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి ప్రతి ఇంటి వెళ్లాలన్నారు.వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు.ఒక నిర్ణీత రోజున వారికి మంచి జరిగేలా హెల్త్ క్యాంపు నిర్వహించాలన్నారు. సురక్ష ద్వారా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి, ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలన్నారు.వాటికి పరిష్కారమిచ్చే గొప్ప బాధ్యతను మనం తీసుకుంటున్నామన్నారు.ప్రతి గ్రామంలో ఒక నిర్దేశిత తేదిన ఆరోగ్య శిబిర నిర్వహణ ఉండాలన్నారు. అలా మనం జల్లెడ పట్టిన గ్రామాన్ని మ్యాపింగ్ చేసి, ఆ గ్రామంలో ఏ సమస్యలున్నాయనేది తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్ అక్కడికి వెళ్లాలన్నారు.విలేజీ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరించచాలన్నారు.ఆ తరువాత ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఎవరికి ఎలాంటి ట్రీట్‌మెంట్ జరగాలనేది నిర్ణయం తీసుకోవాలన్నది నిర్ణయించి, ఎలాంటి మందులు కావాలో సూచిస్తారన్నారు.ఒక వైపు తనిఖీలు చేస్తునే,మందులు కూడా ఇవ్వబోతున్నామన్నారు.ఇది చాలా పెద్ద మార్పు దీనికి సంబంధించిన బాధ్యత మీరు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఇళ్లు కవర్ కావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారి ఇళ్లను మరింత ప్రత్యేకంగా లక్ష్యం చేసుకుని పనిచేయడంతో పాటు వారిని చేయిపట్టుకుని నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు,బాలింతలతో పాటురక్తహీనత ఉన్నవాళ్లను కూడా గుర్తించాలన్నారు. రక్తపోటు,మధుమేహం,నియోనేటల్ కేసుల వారికి గుర్తించి చికిత్స అందించాలన్నారు.ప్రతి మండలంలో నెలకు నాలుగు గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహించాల్నారు. దీని వల్ల ప్రతి ఆరునెలలకు ఒక మారు ఆ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ఆరోగ్యశిబిరం నిర్వహించినట్లు అవుతుందనా న్నారు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను లైన్ డిపార్ట్మెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం, ఈ నెల 16 నుంచి ఏఎన్‌ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, జౌషదాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలనిసూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు.

ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్ధులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్ధులను గుర్తించి,వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగాఉన్న మహిళా పొదుపుసంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి, ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని ఆదేశించారు.ఈ నెల 30 నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసం ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 685 మండలాల్లో ప్రణాళికాబద్దంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు,ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, స్దానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు.అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు. వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక సిఎస్ ముఖ్యా తిరుమల కృష్ణబాబు, పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ కోటేశ్వరరావు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి,పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్,సెర్ప్ సీఈవో ఇంతియాజ్. రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ నివాస్, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హారేంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమంలో నేతలు అచ్చెన్నాయుడు, యనమల, పంచుమర్తి అనురాధ, దారపనేని తదితరులు

## చంద్రబాబుకు మద్దతుగా
# 'బాబుతో నేను' ప్రారంభం

**అమరావతి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఖండిస్తూ, ఇక్కడి జాతీయ టిడిపి కార్యాలయంలో 'బాబుతో నేను' అనే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు యనమల, పయ్యావుల, టిడి జనార్ధన్, రెడ్డివారి శ్రీనివాస్‌రెడ్డి, పొంగూరు నారాయణ, పంచుమర్తి అనురాధ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పుత్త నరసింహారెడ్డి, బోర్ల రామాంజనేయులు, ఎవి రమణ, దారపనేని నరేంద్రబాబు, తదితదులు పాల్గొన్నారు.

# 20న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ మంత్రివర్గ సమావేశం ఈ నెల 20న సచివాలయంలో నిర్దేశిత బ్లాక్‌లో జరుగనున్నది. సీఎం జగన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అనేక కీలకంశాలపై మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అసెంబ్లీ సమావేశాలపై ఈ బేటీలో చర్చిస్తారు.

ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి,దాని స్దానే జీపీఎస్‌ను ప్రవేశపెట్టడం.నిర్దేశిత పరిమిత లేకుండా ప్రభుత్వం కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగుల క్రమబద్దీకరణ, వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ అంశాలు, ఈనెల, వచ్చే నెలలో అమలుచేసే వివిధ పథకాలు,అంటే లబ్దిదారులకు డిబిటి పద్దతిలో వారి ఖాతాలకు నగదు జమ,కొత్తగా రెండు కీలక పథకాలను అమలు చేసే అంశంపైన మంత్రి మండలి బేటీలో చర్చిస్తారు. ఇక్కడ చెల్లించిన బేటీలను మరుసటి రోజు లేదా ఆ మరుసటి రోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లుల ప్రవేశపెట్టి ఆమోదిస్తారు.ఇవే కాకుండా కొన్ని ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు,మరి కొన్ని కొత్త బిల్లులను సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టి అవకాశం ఉంది.తాజా సమాచారాన్ని అనుసరించి ఈ నెల 21నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి.అయిదు నుంచి వారం రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 422887
2nd Prize Rs.7000/- 61216
3rd Prize Rs.3500/-
25615 28390 41574 48000 51837
53354 76666 86235 90417 91719
4th Prize Rs.200/-
0750 0777 4066 4532 4857 5573 5604
6214 8014 9161
5th Prize Rs.100/-
0169 1319 3389 3972 4909 5183 5501
5724 7752 7956
6th Prize Rs.50/-
0080 1798 3663 4904 6100 7454 9248
0121 1967 3752 4928 6121 7545 9269
0183 2217 3845 4952 6167 7664 9273
0270 2554 4007 4964 6180 7757 9287
0293 2610 4037 4979 6296 8076 9365
0531 2655 4068 5077 6335 8114 9505
0557 2659 4289 5107 6345 8363 9551
0746 2966 4417 5373 6370 8535 9842
0851 3127 4525 5451 6378 8774 9913
1110 3187 4623 5473 6411 8783 9990
1225 3259 4670 5638 6477 8923
1299 3274 4684 5796 6615 9045
1454 3306 4735 5832 6645 9141
1481 3353 4743 5861 6948 9196
1778 3473 4871 6023 7374 9210

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 841620
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
02599 07922 10038 10828 12326
35548 36293 44826 70192 79882
4th Prize Rs.200/-
0640 2195 2443 2891 3598 4037 5646
8740 8862 9677
5th Prize Rs.100/-
1123 3120 5535 5846 6111 7538 8215
8510 8879 9740
6th Prize Rs.50/-
0016 1572 2795 4177 5636 6854 8316
0078 1576 2803 4205 5776 6906 8477
0100 1678 2983 4576 5912 6919 9007
0139 1827 3058 4721 5956 6943 9011
0243 1882 3198 4773 5996 7182 9078
0250 2059 3236 4776 6040 7388 9227
0329 2318 3399 4853 6148 7639 9297
0431 2345 3574 4909 6164 7673 9637
0441 2401 3620 4934 6202 7782 9803
0475 2415 3772 5062 6215 7883 9944
0503 2511 3893 5067 6315 7930
0736 2632 3930 5216 6323 7949
0875 2640 4062 5389 6326 8094
1423 2761 4067 5579 6519 8109
1565 2782 4136 5605 6812 8165

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 756504
2nd Prize Rs.7000/- 00345
3rd Prize Rs.3500/-
05964 10959 18283 20756 33506
33598 33857 38020 73125 97083
4th Prize Rs.200/-
2256 2811 3026 3162 3296 5341 7993
8402 8584 9507
5th Prize Rs.100/-
0802 1813 2393 3149 4078 5135 6831
6840 7485 8437
6th Prize Rs.50/-
0019 0758 2936 4504 6414 7787 9044
0038 0863 2971 4629 6483 7816 9047
0133 0985 2980 4983 6498 7833 9211
0205 1241 3182 4985 6508 7841 9287
0222 1290 3312 5144 6551 7971 9459
0243 1414 3412 5215 6599 8057 9495
0287 1504 3637 5217 6695 8188 9542
0309 1520 3807 5439 6881 8242 9668
0356 1532 4010 5866 6957 8296 9818
0392 1977 4017 6080 7057 8324 9942
0478 1994 4050 6106 7131 8474
0539 2025 4299 6174 7347 8608
0574 2175 4306 6277 7589 8708
0601 2586 4404 6352 7736 8863
0637 2728 4423 6371 7756 8976

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 232738
2nd Prize Rs.7000/- 27370
3rd Prize Rs.3500/-
00488 12235 23900 36492 40950
53712 62591 92349 92556 97782
4th Prize Rs.200/-
0883 1141 1773 1949 3108 3155 3776
3802 5774 9729
5th Prize Rs.100/-
0645 0939 1687 2212 2870 3211 4619
7934 8407 9238
6th Prize Rs.50/-
0061 1430 2865 4001 5516 6963 8764
0186 1436 2993 4048 5658 7045 8887
0287 1458 2999 4184 5797 7099 8898
0310 1600 3001 4213 5816 7197 8943
0544 1685 3105 4408 5951 7201 9262
0627 1748 3157 4540 6038 7630 9263
0637 1789 3171 4580 6076 7664 9293
0689 2069 3178 4766 6089 7847 9442
0772 2072 3186 4936 6188 7872 9810
0780 2141 3307 4988 6291 7903 9818
0968 2239 3400 5199 6415 8446
0982 2271 3635 5273 6578 8505
1146 2354 3830 5326 6691 8548
1186 2468 3854 5426 6786 8683
1376 2648 3910 5507 6812 8713

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 674672
2nd Prize Rs.7000/- 45025
3rd Prize Rs.3500/-
08386 29547 32045 34452 35805
36144 58383 59328 61718 79236
4th Prize Rs.200/-
3836 4266 5508 5518 5976 6433 6537
7322 7415 8913
5th Prize Rs.100/-
0051 2406 3652 4394 4751 5276 7574
8163 8183 8438
6th Prize Rs.50/-
0076 1716 3167 4617 5974 7404 9492
0381 1782 3278 4629 6118 7453 9584
0695 1884 3296 4631 6240 7613 9704
0698 1885 3525 4723 6319 7743 9729
0751 2318 3703 4818 6356 7842 9743
0805 2638 3753 4902 6524 7912 9746
0829 2722 3925 4992 6612 8111 9892
0900 2743 3962 5151 6656 8293 9911
1057 2807 4052 5154 6880 8294 9951
1094 2835 4109 5241 7052 8403 9959
1219 2914 4125 5295 7136 8781
1297 2928 4284 5525 7171 8855
1331 2980 4366 5869 7303 9057
1523 3027 4399 5900 7339 9331
1527 3098 4502 5962 7346 9487

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 371306
2nd Prize Rs.7000/- 24115
3rd Prize Rs.3500/-
12747 15839 21514 45995 54656
81683 91900 93771 94961 98181
4th Prize Rs.200/-
0175 1882 4390 5216 5355 6300 7515
7805 8514 9692
5th Prize Rs.100/-
1322 1477 2932 2947 4231 6366 6952
7863 9225 9624
6th Prize Rs.50/-
0082 2349 3465 4468 5729 7117 8810
0306 2395 3518 4525 5747 7352 8930
0394 2439 3586 4676 6032 7436 8995
0521 2693 3597 4734 6062 7623 9036
0635 2854 3611 4798 6150 7748 9073
0792 2986 3701 4898 6253 7815 9090
1205 2992 3779 4924 6319 7896 9125
1284 3027 3840 4928 6322 7961 9282
1313 3121 3926 4980 6340 8322 9584
1512 3162 3985 4986 6523 8380 9799
1611 3178 4005 5083 6643 8383
1776 3304 4009 5234 6683 8444
1911 3411 4221 5246 6845 8464
2122 3425 4403 5639 6881 8548
2337 3458 4425 5666 7028 8690

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 549919
2nd Prize Rs.7000/- 82788
3rd Prize Rs.3500/-
08663 35301 44781 46750 78984
82006 85860 91495 97862 98427
4th Prize Rs.200/-
1260 2376 2516 4230 4239 4655 6157
7984 8398 9208
5th Prize Rs.100/-
0087 0504 1349 1523 2444 4275 5946
7277 9247 9993
6th Prize Rs.50/-
0173 2048 3521 4884 6194 7944 8897
0437 2076 3578 4919 6354 7962 9111
0887 2099 3975 4978 6538 8006 9452
0956 2222 4018 5144 6565 8237 9526
1075 2431 4083 5233 6777 8281 9560
1275 2539 4284 5241 6871 8382 9588
1355 2555 4332 5299 6927 8405 9689
1403 2572 4343 5443 7010 8447 9842
1410 2710 4525 5492 7169 8562 9911
1531 2808 4542 5493 7282 8595 9935
1620 2828 4587 5718 7296 8647
1841 2891 4694 5918 7335 8671
1919 2938 4759 5920 7399 8708
1939 2986 4770 6054 7446 8726
1958 3510 4775 6095 7713 8731

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 258593
2nd Prize Rs.7000/- 54862
3rd Prize Rs.3500/-
14426 17493 23221 25446 29140
38377 65349 70967 85522 90577
4th Prize Rs.200/-
1228 1430 2013 2854 4117 5797 7545
7935 8356 9264
5th Prize Rs.100/-
1049 1767 2342 3255 6894 7779 9200
9615 9616 9777
6th Prize Rs.50/-
0141 1560 2916 4880 6277 7517 9246
0176 1587 2936 4934 6313 7548 9272
0245 1692 3125 5144 6337 7700 9317
0382 1841 3190 5236 6353 7744 9373
0392 2143 3197 5241 6393 7764 9393
0442 2175 3434 5438 6469 8108 9553
0460 2272 3528 5444 6537 8116 9705
0635 2396 3781 5513 6588 8204 9831
0884 2516 3913 5530 6618 8260 9838
1067 2621 3998 5625 6782 8339 9955
1081 2624 4086 5829 6837 8629
1170 2683 4525 6002 6965 8656
1229 2867 4556 6021 7271 8773
1377 2884 4607 6107 7442 8881
1547 2904 4767 6123 7463 8945

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 644960
2nd Prize Rs.7000/- 32436
3rd Prize Rs.3500/-
10681 11377 56593 62053 71649
77619 78818 96011 96458 96553
4th Prize Rs.200/-
0054 1643 2573 2683 3218 3409 4560
5424 8042 9082
5th Prize Rs.100/-
0164 0908 1292 5188 6225 6751 7386
7641 9473 9692
6th Prize Rs.50/-
0223 1894 3672 5116 6381 7769 9281
0381 1954 3709 5200 6387 8026 9289
0529 1968 3773 5236 6485 8069 9318
0594 2107 3799 5536 6609 8084 9325
0708 2541 3891 5539 7093 8205 9503
0724 2632 3915 5629 7113 8225 9547
0739 2720 4616 5755 7165 8227 9605
0774 2743 4666 5973 7269 8325 9644
0909 2789 4677 6020 7274 8349 9904
1191 2803 4685 6041 7510 8595 9978
1529 3074 4688 6081 7529 8772
1600 3119 4951 6165 7702 8877
1601 3153 5002 6180 7741 8948
1669 3524 5069 6220 7742 9034
1891 3572 5072 6342 7751 9132

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 236138
2nd Prize Rs.7000/- 45235
3rd Prize Rs.3500/-
14926 19297 21797 22071 79984
81945 87892 93572 93730 99252
4th Prize Rs.200/-
0297 1064 3057 3292 3375 3796 5344
6242 6682 8540
5th Prize Rs.100/-
2004 2864 4247 4320 5142 6293 7104
7572 7717 9165
6th Prize Rs.50/-
0129 2011 2854 4374 5827 7199 8694
0137 2066 2857 4441 5894 7318 8765
0183 2125 2873 4475 5949 7661 8860
0536 2175 2958 4493 6233 7723 8875
0715 2227 3044 4817 6274 7731 8951
0859 2265 3052 4995 6277 7808 9568
0959 2275 3120 5066 6394 7945 9587
0985 2278 3141 5287 6396 8043 9810
1149 2281 3176 5407 6421 8180 9860
1160 2306 3253 5414 6513 8196 9941
1320 2346 3464 5496 6721 8214
1327 2443 3784 5674 6792 8245
1499 2504 4140 5754 6827 8523
1793 2583 4299 5759 6972 8578
1991 2777 4315 5765 6992 8632

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 672129
2nd Prize Rs.7000/- 83530
3rd Prize Rs.3500/-
15521 26621 37323 48273 59249
59622 61662 72852 83801 94706
4th Prize Rs.200/-
0648 1740 3071 3449 3702 3956 6682
6917 8832 8858
5th Prize Rs.100/-
0845 1086 1297 4088 5385 6263 6894
7237 8339 8499
6th Prize Rs.50/-
0000 1496 2684 4865 6342 7943 9268
0084 1702 3002 4907 6572 8030 9284
0095 1703 3028 4992 6628 8069 9290
0109 1992 3371 5143 6631 8190 9588
0165 2019 3504 5195 6790 8197 9596
0254 2051 3895 5196 6819 8207 9695
0261 2154 3972 5250 6954 8239 9705
0355 2180 4118 5320 7026 8659 9844
0469 2228 4158 5399 7357 8745 9881
0860 2236 4313 5480 7425 8899 9895
1224 2283 4407 5538 7457 8978
1255 2363 4523 5563 7722 9079
1288 2462 4569 5758 7765 9089
1292 2504 4750 6034 7858 9198
1440 2657 4779 6128 7911 9251

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 647937
2nd Prize Rs.7000/- 69715
3rd Prize Rs.3500/-
14649 25615 36795 47255 58266
69245 71502 82396 93269 93945
4th Prize Rs.200/-
1589 2734 3152 5769 6691 6933 7082
7401 8464 8871
5th Prize Rs.100/-
0157 0228 0289 1357 2488 4175 4455
4550 6858 7950
6th Prize Rs.50/-
0142 1054 2789 4831 6026 7647 9003
0186 1178 2835 4959 6140 7664 9060
0238 1350 2875 4996 6309 8092 9225
0316 1465 3270 5022 6491 8177 9246
0332 1829 3517 5121 6575 8320 9270
0343 1872 3522 5189 6585 8361 9328
0600 1898 3540 5238 6748 8414 9483
0631 2023 3588 5315 6967 8430 9628
0649 2141 3711 5374 7059 8433 9778
0670 2252 3809 5393 7145 8531 9934
0684 2370 4163 5589 7195 8737
0697 2391 4171 5719 7222 8878
0741 2422 4370 5781 7370 8947
0856 2598 4558 5808 7498 8962
0961 2685 4659 5825 7554 8991

# 17న అఖిలపక్ష భేటీ

≫ బదులుగా భారత్ అన్న పదాలనే అన్ని చోట్లా వినియోగించారు. దీనిపైనే ఇపుడు ఇండియాపేరును మార్చేందుకు కూఏడా ఈ సమావేశాల్లో చర్చకువస్తుందని విపక్ష నేతల అంచనాగా ఉంది. ప్రధానమంత్రి తన ప్రసంగాల్లో భారత్ అన్న పదాన్ని మాత్రమే వాడారు. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరిట విందు ఆహ్వానాలు అచ్చువేసారు. ప్రారంభ సభలో మోడీ నేమ్‌కార్డు కూడా భారత్ అనే ఉంది. ఇక వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కోసం ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మందితోకమిటీని వేసింది. లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీలు, పంచాయత్‌లకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకోసం ఈ కసరత్తు చేసినివేదిక ఇస్తుంది. కమిటీలో హోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, మాజీ ప్రతిపక్షనేత గులామ్ నబీ ఆజాద్, ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, సీనియర్ న్యాయవాది హరిష్ సాల్వే, లోక్‌సభ కార్యదర్శి జనరల్ సుభాష్ సి కశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలున్నారు. కమిటీనుంచి ఆధిర్‌రంజం చౌదరి తప్పుకున్నారు. కమిటీ అజెండా కేంద్రం చేయాల్సిన వాటికి ముగింపు ఇచ్చేదిగా ఉందని ఏంచేయాలో కూడా కమిటీకి దిశానిర్దేశంచేసారని, అందుకే తప్పుకుంటున్నట్లు ఆధిర్‌రంజన్‌చౌదరి ప్రకటించారు. ఇక కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ ప్రధాని నరేంద్రమోడీకి ప్రభుత్వ ప్రత్యేక సమావేశాల నిర్వహణపట్ల మోడీ మౌనం వహించడంపై లేఖరాసారు. ఈ ప్రత్యేకసమావేశాల్లో తొమ్మిది అంశాలను ప్రస్తావించి వీటిపై చర్చజరగాలని కోరారు. మరో విశేషం ఏమిటంటే కొత్త భవనంలో ఈప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బందికి ప్రత్యేక కొత్త డ్రెస్‌కోడ్‌ను కూడా అమలుచేస్తున్నారు. ఛాంబర్ అటెండెంట్లు, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్ మొత్తం అందరికీ విభిన్న కొత్త యూనిఫామ్‌లు అందచేస్తారు.

# అప్రూవర్‌గా మారిన అరుణ్ పిళ్లై

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నేరగాడుగా వున్న హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారాడు. ఈ మేరకు ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులకు 164 సెక్షన్‌కింద వాంగ్మూలం ఇచ్చారు. పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఆయనను ఈడీ అధికారులు బుధవారం నాడు విచారించి కీలక సమాచారం సేకరించారు. లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు, రామచంద్ర పిళ్లై బినామీగా వున్నట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. లిక్కర్ స్కాంలో పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఈడీ అధికారులు కవితను వచారించే వీలుంది. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి, అరబిందో పార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డిలు అప్రూవర్‌లుగా మారడం తెలిసిందే. వీరినుంచి కూడా ఈడీ అధికారులు కీలక సమాచారం సేకరించారు. ఇప్పుడు అప్రూవర్‌గా మారిన జా బితాలో పిళ్లై కూడా చేరిపోయాడు.

# సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ఆసక్తికర ట్వీట్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు కేసుల్లో కీలకన్యాయవాదిగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ అడ్వోకేట్ సిద్దార్ద లూథ్రా ఎక్స్(పూర్వపు ట్వీటరు)లో ఆసక్తికర కామెంట్‌ను ట్వీట్ చేసారు.న్యాయం కనుచూపుమేరలో లేనప్పుడు కత్తి పట్టడమే పోరాటానికి సరైన విధానమని నేటి సూక్తి అంటూ లూథ్రా వ్యాఖానించారు.గురుగోవింద్ సింగ్ సూక్తులను ప్రస్తావిస్తూ ఆయన ట్వీట్ చేసారు. చంద్రబాబుపై సిఐడి అబియోగించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన ఆయన పక్షాన సిద్దార్ద లూథ్రా వాదించారు.ఇంకా చంద్రబాబుపై పలు కేసుల్లోపై ఆయన హైకోర్టులో వాదిస్తున్నారు.చంద్రబాబుకు రిమాండ్ విధింపులేకుండా విజయవాడ ఎసిబి కోర్టులో సిద్దార్ద లూథ్రా సుమారు 8గంటలపాటు వాదించారు. సిఐడి చంద్రబాబుపై ఆపాదించిన ఆరోపణలకు సంబంధించి ఆయన పలు తీర్పులను ఉదాహరిస్తూ వాదించారు. చంద్రబాబు ఆరోగ్యం,వయస్సు రీత్యా గృహఖైదు అంశంపైన ఆయన కోర్టులో కీలకంగా వాధించారు,ఏసీబీ కోర్టు ఆయన వాదనలతో ఏకీభవించలేదు.ఈ నేపథ్యంలో సీనియర్ అడ్వోకేట్ సిద్దార్ద లూథ్రా ఎక్స్‌లో చేసిన కామెంట్ ఆసక్తికరంగా మారింది.

# కడప జిల్లాలో ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లు సస్పెన్షన్

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** అవినీతి అక్రమాలకు పాల్పడిన ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లను కడప జిల్లాలో సస్పెన్షన్ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కడప గ్రామీణ సబ్‌రిజిస్ట్రార్ పరిధిలోని చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో 22ఎకరాల శోత్రియం భూములను రెవెన్యూ రికార్డుల్లో ఏ మాత్రం ఆధారాలు లేకపోయినా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెషన్ చేసినట్లుతెలుస్తోంది. ఆ సబ్‌రిజిస్ట్రార్ స్థానంలో కార్యాలయంలోనే సీనియర్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మరో అధికారికి ఇన్‌ఛార్జిబాధ్యతలను బుధ వారం అప్పగించినట్లు తెలిసింది. 20రోజుల క్రితమే ఈ సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడినా ఇద్దరు ఉన్నతాధికారులు తొక్కిపెట్టి బయటకురాకుండా చేసినట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి. మరోవైపు ప్రొద్దు టూరులో ఎపిఐఐసి భూముల రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్‌జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారంలోనే క్రిస్టియన్ సొసైటి భూములను అక్రమ రిజిస్ట్రేషన్ చేయడంతో రామలక్ష్మి అనే సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెన్షన్ చేసినట్లు తెలి సింది. ఆమెస్థానంలో వెంకటరత్నమ్మ సబ్‌రిజిస్ట్రార్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇదే కేంద్రంలో గతంలో పనిచేసి ప్రస్తుతం పక్క నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్‌నుకూడా సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

**14-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య పూర్తి; పుబ్బ తె.4.54
వర్జ్యం ఉ.10.58-12.46
దుర్ముహూర్తం ఉ.10.00-10.49
మరల మ.2.54-3.43
శుభ సమయం: లేదు
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులకు మీ వంతు సహకారం అందిస్తారు. బాకీలు తీరుస్తారు. రాజకీయ సమీకరణలు చేస్తారు.

**వృషభం:** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వ్యక్తిగత పురోభివృద్ధికి ప్రాముఖ్యమిస్తారు.

**మిథునం:** మిత్రులతో కలిసి వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారులకు ప్రతికూలం.

**కర్కాటకం:** క్రీడల పట్ల ఆసక్తి కలిగి వుంటారు. పలుకుబడిని ఉపయోగించి పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** గోప్యంగా వ్యవహరిస్తారు. కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యం ఇస్తారు.

**కన్య:** రోజువారి వాయిదాలు చెల్లించడం కష్టమవుతుంది. నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు.

**తుల:** లీజులు, లైసెన్సులను పొడిగించుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. సహోదర వర్గంతో విభేదాలు.

**వృశ్చికం:** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరు సంపాదిస్తారు. ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల్లోనివారి క్షేమ సమాచారం తెలుస్తుంది. ఉమ్మడి కొనుగోళ్లను సాగిస్తారు.

**మకరం:** విలాసవంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభం చేస్తారు.

**కుంభం:** దేవాలయం సందర్శిస్తారు. ఆదాయ,వ్యయాలు సరిసమానంగా ఉంటాయి.

**మీనం:** సాహిత్య కళా రంగాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. ఆర్థిక పురోగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

## కాకినాడ జిల్లా సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం విమర్శ



బుధవారం కాకినాడలో జరిగిన అఖిలపక్షం సమావేశం దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసే విధానం అప్రజాస్వామికంగా ఉందని రాష్ట్రంలో ప్రజా సంఘాలు ప్రజా ఆందోళనను పోలీసులతో అణిచి వేస్తున్నారని దీనిని అఖిలపక్షం ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం స్థానిక బాల చెరువు కాస్మో పాలిటిన్ క్లబ్బులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును అదేవిధంగా ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్న వైఖరికి నిరసనగా రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం చాలా దారుణం అన్నారు. ఎవరి కళ్ళల్లో ఆనందం కోసం సిబిసిఐడి పనిచేస్తుందని వారు విమర్శించారు. ప్రజా వేదిక కూల్చడం ద్వారా కక్ష సాధింపుతో జగన్ పాలన ప్రారంభమైందని వారు విమర్శించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై నియంతల పాలన చేస్తున్నారని వారు తెలిపారు. వైఎస్సార్సీని ఓడించడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చునని వారు పేర్కొన్నారు. జగన్ లాంటి నియంతకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ కేసు ఎత్తివేసే వరకూ ప్రజా ఆందోళన కొనసాగుతుందని దీనికి సహకరిస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు నవీన్, కొండబాబు అభినందనలు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం విలువలు పతనమవుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు బలమైన ప్రజా ఉద్యమం రావాల్సిన అవసరం ఉందని అందుకు ప్రతీ ఒక్కరూ ముందు కొచ్చి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. జనసేన జిల్లా అధ్యక్షులు తోట సుధీర్ మాట్లాడుతూ పరిపాలన దక్షకుడు చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని జనసేన పార్టీ తప్పుపడుతుందని ఆయన అన్నారు. టిడిపి ఉద్యమానికి జనసేన అండగా ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ మోడీ జగన్ ఇద్దరు తోడుదొంగలుగా ప్రజాస్వామ్య మానవ హక్కుల్ని హరిస్తున్నారని ఆయన అన్నారు. ఆనాడు రాహుల్‌గాంధీ చిన్న సమావేశంలో మోడీ అన్నందుకు కోర్టులు సాకుతో పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని, ఇక్కడ జగన్ కూడా నియంతృత్వ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషు బాబ్జి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా ఉద్యమాలపై అణిచివేత ధోరణి అవలంభించారని అన్నారు. చంద్రబాబును అరెస్టుచేసే విధానం రాజ్యాంగ హక్కులకు భంగం కల్గిస్తుందని అన్నారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆర్‌పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట వరప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి దళిత గిరిజన బలహీన వర్గాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆయన విమర్శించారు. టిడిపి చేసే ఉద్యమాలకు ఆర్పిఐ పూర్తి సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. జై భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఈరోజు చంద్రబాబు అరెస్టుతో న్యాయ వ్యవస్థపై కూడా నమ్మకం పోయేలా ఉందని ఆయన తెలిపారు. అన్యాయం ఎక్కువ కాలం నడవదని చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని మల్లిఖార్జున రావు తెలిపారు. ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా నాయకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలోనే ప్రజాస్వామ్యం మంట కలుగుతుందని మోడీ అధికారులు ఉన్నంత వరకూ ఈ రాష్ట్రంలో మానవ హక్కులు ఉండవని మోడీ జగన్ ఇద్దరు కలిసి చంద్రబాబును అరెస్టు చేశారని తెలిపారు. చివరగా ఏఐటియూసి జిల్లా ప్రధానకార్యదర్శి తోకల ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశంలో 93 కులాల ఐక్యవేదిక నాయకులు మాకిరెడ్డి గణేష్‌బాబు దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు చల్లంగి వేణుగోపాల్, ఆర్పిఐ జేఏసి పప్పు దుర్గా రమేష్, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఎంజిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, టిడిపి నగర అధ్యక్షులు వీరు తమ్మలపల్లి రమేష్, జనసేననాయకులు సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు తాళ్లూరి రాజు, పిఎస్ నారాయణ, పప్పు ఆదినారాయణ, గదుల సాయిబాబా, ఫానేశ్వరావు తదితరులు ప్రసంగించారు.



## జనబాహుళ్యంలోకి అన్నమయ్య సంగీతామృతం

### 'శ్రీవేంకటేశపదములు' పుస్తకావిష్కరణలో టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల, సెప్టెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని తన సంకీర్తనలద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసిన తాళ్ళపాక అన్నమాచార్యుల సంగీతామృతాన్ని మరింతగా జనబాహుళ్యంలోకి తీసుకెళతామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. సమాజంలోని కులవివక్షతను 600 సంవత్సరాల క్రితమే వ్యతిరేకించి పోరాడిన గొప్ప సంఘసంస్కర్త ఆయన అన్నారు. సామాజిక దాష్టీకాలపై పోరాడిన వ్యక్తి, శ్రీవేంకటేశ్వరస్వామి కీర్తిని సరళమైన భాషలో ప్రజలకు అందించిన తాళ్ళపాక అన్నమాచార్యుల 600వ జయంతి ఉత్సవాలను గతంలో తాను ఛైర్మన్‌గా ఉన్నసమయంలో తాళ్ళపాక గ్రామంలో అద్భుతంగా జరిపించానని తెలిపారు. తిరుమల తిరుపతి ధార్మికప్రాజెక్టులు, శాంతా వసంత ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన "శ్రీవేంకటేశ పదములు"పుస్తకావిష్కరణ బుధవారం ఉదయం మహతి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ తాళ్ళపాకలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఆవిష్కరించమన్నారు. అన్నమయ్య రచించిన 32వేల సంకీర్తనల్లో 12వేలు మాత్రమే లభించాయని, వీటిని మరింత జనబాహుళ్యంలోనికి తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు రాబోయే రోజుల్లో ఈ దిశగా మరింత బాధ్యతగా పనిచేస్తుందని ఛైర్మన్ చెప్పారు. నిరంతరం సామాజిక, ఆధ్యాత్మిక సేవలో తలమునకలై ఉండే డాక్టర్ వరప్రసాద్ రెడ్డి అన్నమయ్య సంకీర్తనలను పరిష్కరించి పుస్తక రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్ళడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విరాట్ పుస్తకాన్ని 25వేలు కాపీలు తెలుగులో ముద్రించి ఉచితంగా అందిస్తానని కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. అన్నమాచార్యప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు వెయ్యి సంకీర్తనలకు అర్థతాత్పర్యాలు పూర్తి చేశామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మిగిలినవి కూడా పూర్తిచేయడానికి కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి తంజావూరు లైబ్రరీలోఉన్న సంకీర్తనలను సేకరించి ప్రత్యేక బృందం ద్వారా వీటిని పరిష్కరించి పుస్తక రూపంలో తేవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాంతావసంతా ట్రస్ట్ (హైదరాబాద్) వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మవిభూషణ్ డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, గ్రంథ పరిష్కార కర్తలు వేటూరి ఆనందమూర్తి, సాయి కృష్ణయాచేంద్ర, టిటిడి ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు ఆకెళ్ల విభీషణశర్మ పాల్గొని ప్రముఖులను శాలువతో, శ్రీవారిప్రసాదాలతో సత్కరించారు.

## దక్షిణాది రాష్ట్రాల రాజ్యసభ ఎంపీల విప్‌గా మరోసారి జివిఎల్ నియామకం



**విశాఖపట్నం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** బిజెపి పార్లమెంటరీ పార్టీ రాజ్యసభలో దక్షిణాది రాష్ట్రాల విప్‌గా బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావును మరోసారి నియమించినట్లు బుధవారం బిజెపి పార్లమెంటరీ పార్టీ ప్రకటన జారి చేసింది. ఎపి, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల ఎంపీలకు ఎంపి జివిఎల్ విప్‌గా వ్యవహరిస్తారు. ఈసందర్భంగా పలువురు జివిఎల్ నరసింహారావుకి అభినందనలు తెలిపారు.

## తిరుప్పావై ప్రవచన కర్తలనుండి అంగీకారపత్రాలకు ఆహ్వానం

**తిరుమల, సెప్టెంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో డిసెంబర్ 17నుండి 2024 జనవరి 14వరకు తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు సమర్థులైన శ్రీవైష్ణవసిద్ధాంతం తెలిసిన పండితులు నుండి అంగీకారపత్రాలు టిటిడి ఆహ్వానిస్తోంది. 2023 డిసెంబర్ 17నుండి 2024 జనవరి 14వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహించాల్సి వుంటుంది. ఆసక్తి అర్హత వున్న శ్రీవైష్ణవసిద్ధాంతం పండితులు తమ దరఖాస్తులు, అంగీకారపత్రాలను టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. తమ అంగీకారపత్రాలను అక్టోబర్ 15వతేదీ సాయంత్రం 5గంటలలోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్‌దివ్య ప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి ,తిరుపతి -517502 చిరునామాకుగానీ, "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"వెబ్‌సైట్‌కు పంపాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9676120226, 8978734947 నంబర్లకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించవచ్చు.

## చంద్రబాబును ఆధారాలు లేని కేసులో ఇరికించారు

### వైఎస్సార్సీ నేతలు, అధికారులు దమ్ముంటే స్కిల్ సెంటర్లు లేవని నిరూపించాలి: మాజీమంత్రి సోమిరెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** వైఎస్ జగన్మోహనరెడ్డి తన నాలుగున్నరేళ్ల కాలంలో చంద్రబాబుపై ఒక్క నేరాన్ని కూడా నిరూపించలేక కడుపు మంటతో రగిలిపోయాడని చివరకు ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును ఇరికించి అక్రమంగా అరెస్టు చేశారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. రాజమహేంద్రవరంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఒక్క ఆధారంకూడా లేక చివరకు కుట్రపన్ని తప్పుడు కేసు పెట్టారన్నారు. భారతదేశంలో మోడీ హయాంలో సీమెన్స్ కంపెనీ గుజరాత్‌లో మొదటగా మోడీ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అమలు చేశారని దాన్ని చూశాక ఏపిలోని విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డిజైన్ టెక్, సీమెన్స్ కంపెనీ మూడు కలిసి ట్రైపార్టీ అగ్రిమెంట్ చేసుకున్నారన్నారు. డిజైన్ టెక్ ఎండి వికాస్ కన్వేల్కర్‌ను సిఐడి పోలీసులు అరెస్టు చేసి ఈ కేసులో అక్రమంగా జైలుకు పంపారన్నారు. గొంతు వ్యాధితో బాధపడుతున్నా ఆయన నిన్న ఒక వీడియో విడుదల చేశారన్నారు. 40 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు అవసరమైన కంప్యూటర్లు, ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేశామని చెబుతూ వెండార్లు సరఫరా చేసిన మెటీరియల్స్‌కు చేసిన చెల్లింపుల వివరాలను వికాస్ కన్వేల్కర్ విడుదల చేశారని తెలిపారు. మొత్తం రూ.371.25 కోట్లలో ఖర్చులు పోగా తమకు రూ.17.85 కోట్లు అంటే 4.8 శాతంమాత్రమే లాభం వచ్చిందని కన్వేల్కర్ స్పష్టంగా వివరించారన్నారు. అయినప్పటికీ సిఐడీ పోలీసులు తనను అరెస్టు చేసి, చంద్రబాబు పేరు చెప్పాలంటూ చిత్రహింసలు పెట్టారని చెబుతూ తమ అకౌంట్లను కూడా చెక్ చేసుకోవాలని స్టేట్మెంట్ విడుదల చేశారన్నారు. సిఐడి పెట్టిన ఇబ్బందులకు కన్వేల్కర్ ఆరోగ్యం చెడిపోయిందన్నారు. గొంతులో పక్షపాతం వచ్చిందన్నారు. చివరకు హైకోర్టు చీవాట్లు పెట్టడంతో ఆయనను విడుదల చేసిన విషయం తెల్సిందేనన్నారు. చంద్రబాబుకు ఒక్కరూపాయి కూడా ముట్టలేదని ఆధారాలు ఉన్నా ప్రభుత్వం తప్పుడు కేసుపెట్టారన్నారు. రూ.371 కోట్లలో ఒక్క రూపాయి ఏదైనా కంపెనీ నుండి చంద్రబాబుకు ముట్టిందంటే మేం దేనికైనా సిద్ధం అన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉండా జగన్మోహనరెడ్డి భారతీ సిమెంట్,



సాక్షి కంపెనీల నుండి నిధులు దోచుకున్నారన్నారు. క్విడ్ ప్రోకోను ఈ దేశానికి పరిచయం చేసింది జగన్మోహనరెడ్డి అని తెలిపారు. 2019లో జూన్ నుండి నవంబర్ మధ్యలో ఏమీ చేయకుండానే జగన్ స్కిల్ డెవలప్మెంట్‌లో దేశంలో దేశంలో మొదటి స్థానం సాధించామని పేపర్లలో యాడ్‌లు వేయించుకున్నారన్నారు. వికాస్ కన్వేల్కర్ మంగళవారం మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 2.13 లక్షల మందికి శిక్షణ, 75వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 350 ట్రక్కుల్లో కంప్యూటర్లు తరలించామని చెప్పారు. శిక్షణ పొందిన విద్యార్థులు, ఎక్విప్‌మెంట్ తరలించిన వాహనాల వివరాలతో సహా ఆధారాలన్నీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మాపాలనలో స్కిల్ డెవలప్మెంట్ పెట్టకపోతే ఇప్పుడున్న సెంటర్లు, వాటిలో ఉన్న ఎక్విప్‌మెంట్ నేడు విమర్శించే సుందరాంగులు, సుందరీమణులు పెట్టారా, వాళ్ల తాతలు వచ్చి పెట్టారా అని ప్రశ్నించారు. కేంద్రం ఏజన్సీ వెరిఫికేషన్‌కు వచ్చి మొత్తం పరిశీలించి సర్టిపై చేసిన తర్వాత దానికి చంద్రబాబు స్కిల్ డెవలెప్మెంట్‌కు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్ కంటే తక్కువ రేటుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టడమే చంద్రబాబు చేసిన పాపమా? అప్పటి స్కిల్ డెవలెప్మెంట్ ఎండి ఎన్ ప్రేమ్‌చంద్రారెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ అజమ్ కల్లాంలు ఈ నిధులను విడుదల చేస్తే వాళ్లను ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. సిఐడి జగన్ బూట్ల కింద నలిగిపోతోందని నిష్పక్షపాతంగా కేసులు విచారణ చేయడం లేదని ఇలాంటి వాళ్లకు పోలీస్ డ్రస్ వేసుకోవడానికి సిగ్గు లేదా అని విమర్శించారు.

## భక్తుల భద్రతే ధ్యేయంగా బ్రహ్మోత్సవ విధులు

### తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,సెప్టెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి మొదలు కానున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పోలీసు విధుల్లో భాగస్వాములవుతున్న అధికారులు, సిబ్బంది భక్తుల భద్రతే ధ్యేయంగా పనిచేయాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహ కిశోర్ తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు ఉదయం,రాత్రి జరిగే స్వామివారి వాహన సేవల వీక్షణకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులతో సిబ్బంది మర్యాదగా, హుందాతనంగా ప్రవర్తించాలన్నారు. భక్తుల రక్షణలో భాగంగా అన్నిశాఖల అదికారులతో సమన్వయంగా పనిచేస్తూ వెంకన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల భద్రతలో భాగంగా పార్కింగ్ ప్రాంతాలు, వసతి గృహ సముదాయాలు, తిరుమలలో క్యూలైన్లు, గ్యాలరీలు,ప్రవేశ నిష్క్రమణ గేట్లను ఆయన పర్యటించి తనిఖీలు చేశారు. 18వతేదీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సిసిటివి కమాండ్ కంట్రోల్ రూమ్‌లోకూడా విధులు నిర్వహించే సిబ్బంది 24గంటలూ జాగరూకతతో వ్యవహరించాలన్నారు.

## 'నియంతపాలనను తరిమికొడదాం'

### తిరుపతిలో టిడిపి రిలేనిరాహారదీక్షలు

**తిరుపతి, సెప్టెంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగన్నరేళ్ళుగా నియంతపాలన సాగుతోందని, ప్రజలు,రైతులు, సామాన్యులు అన్ని వర్గాల వాళ్ళు నిర్వీర్యమయ్యారని, నియంతపాలనలో నిజాయితీ ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయడం దారుణమని తెలుగుదేశం నేతలు అన్నారు. అనేక అవినీతి అక్రమ కేసుల్లో జైలుకెళ్లిన సిఎం జగన్ 16నెలలు జైల్లో ఉన్నాననే కుట్రతో, కక్షతో చంద్రబాబును జైలుకు పంపాలని అధికారులను ఆదేశించడం ఎంతవరకున్యాయం అనిప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, బాబుకు తోడుగా తామంతా ఉన్నామని తెలియజేస్తూ తిరుపతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. బుధవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పాతనగరపాలకససంస్థ కార్యాలయం వద్ద ఈ దీక్షలు చేపట్టారు. తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, రాష్ట్రకమిటీ నాయకులు సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, మబ్బుదేవనారాయణరెడ్డి, పులిగోరుమురళి, వట్టికుంట శంకరనారాయణ, ఊకా విజయకుమార్, దంపూరి భాస్కర్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, తదితరులు నల్లదుస్తులు ధరించి భారీసంఖ్యలో రిలేనిరాహారదీక్షల్లో పాల్గొన్నారు.

## ఎసిబి వలలో జలకనూరు విఆర్వో

### లంచం తీసుకుంటుండగా పట్టివేత



**మిడుతూరు, సెప్టెంబరు13, ప్రభాతవార్త ;** నంద్యాల జిల్లా మిడుతూరు మండలం జలకనూరు గ్రామానికి చెందిన వెంకటరమణయ్య తన ముగ్గురు కూతుళ్ల పేరిట తన భూమిని దాన విక్రయంగా రిజిస్టర్ చేయించాడు. సదరు భూమిని తన పేరు నుంచి వారి పేర్లపై ఆన్‌లైన్‌లో మార్పు చేసి పాసు పుస్తకాలు ఇవ్వడానికిగానూ వీఆర్వో వెంకట రమణారెడ్డి ఫిర్యాదుదారుడైన వెంకటరమణయ్య అనే వ్యక్తి నుంచి రూ.10 వేలు లంచం ఆశించి ముందుగా రూ.3 వేలు తీసుకుని మిగిలిన రూ.7 వేలు లంచం మిడుతూరు గ్రామంలోని తన ప్రయివేట్ కార్యాలయంలో తీసుకుంటూ ఉండగా బుధవారంనాడు ఎసిబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు.

ఈ దాడుల్లో ఎసిబి ఇన్‌స్పెక్టర్‌లు తేజేశ్వర్‌రావు, వెంకటకృష్ణారెడ్డి, ఇంతియాజ్‌అహ్మద్, కృష్ణయ్య, వంశీనాథ్, సిబ్బంది పాల్గొన్నారని కర్నూలు ఎసిబి డీయస్పీ వెంకటాద్రికి తెలియజేశారు. ఎసిబి అధికారులు రైడ్ చేసే సమయంలో గమనించిన వీఆర్వో తన వద్ద ఉన్న డబ్బులను బయటికి విసిరేయగా, ఎసిబి అధికారులు ఆ డబ్బులను వెతికి స్వాధీనం చేసుకున్నారు.

## చంద్రబాబు ఎప్పటికి తప్పు చేయడు

### సూపర్‌స్టార్ రజనీకాంత్



**విజయవాడ, సెప్టెంబరు13 ,ప్రభాత వార్తప్రతినిధి:** తప్పు అనే పదాన్ని చంద్రబాబు దగ్గరకు రానివ్వరని దక్షిణాది చలనచిత్ర రంగం సూపర్‌స్టార్ రజనీకాంత్ వ్యాఖ్యానించారు. తన ఆప్తమిత్రుడు చంద్రబాబు ఎప్పటికి తప్పుచేయడని స్పష్టం చేసారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో విపక్షనేత చంద్రబాబు జైలు పాలయ్యారు. ఈక్రమంలో పలువురు రాష్ట్ర, అంతరరాష్ట్ర ప్రముఖులు ఆయనకు మద్దతుగా ప్రకటనలు జారీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు నారా లోకేష్‌కు రజనీకాంత్ ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. తన మిత్రుడు చంద్రబాబు గొప్ప పోరాట యోధుడని రజనీకాంత్ లోకేష్‌తో ఫోన్‌లో అన్నారు. ఆయన ఎప్పుడు దేనికి భయపడలేదు. ధైర్యం సడలకుండా ముందడుగు వేసారు. ఆయన ఇబ్బందులు పెట్టాలనుకున్న వారు వెనక్కి తగ్గారు తప్పించి ఆయన మాత్రం ఆత్మస్థయిర్యంతో రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారన్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబుకు రక్ష అన్నారు.

## సూధాకర్‌నాయుడు, వీరన్న కుటుంబానికి టిడిపి ఎల్లవేళల అండగా ఉంటుంది: బివి



సుధాకర్‌నాయుడు బౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి

### చంద్రబాబు అరెస్టుతో గోనెగండ్లలో ఇద్దరు టిడిపి నాయకులు గుండె పోటుతో మృతి

### వీరన్న, సుధాకర్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటు

**గోనెగండ్ల సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** టిడిపి అధినేత మాజీ సిఎం చంద్రబాబుకు ఎసిబి కోర్టులో బెయిల్ రాలేదనే బెంగంతో గుండెపోటుకు గురై మృతి చెందిన బి.అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్‌నాయుడు కుటుంబానికి ఎల్లవేళ్లల టిడిపి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. అలాగే నిన్న గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామానికి చెందిన వీరన్న మృతి చెందాడు. వీరన్న కుటుంబానికి ఎల్లవేళల టిడిపి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. అగ్రహారం గ్రామంలో సుధాకర్‌నాయుడు మృతి చెందిన వార్త తెలుసుకున్న అనంతరం బుధవారం ఉదయం అగ్రహారం గ్రామానికి చేరుకొని సుధాకర్‌నాయుడు మృతదేహంకు పార్టీ కండవా కప్పి నివాళి అర్పించారు. సుధాకర్ నాయుడు మృతి పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఆయన భార్యను,కుటుంబసభ్యులను ఓదార్చరు. అలాగే నిన్న మంగళవారం ఉదయం అలువాల గ్రామానికి వెళ్లి వీరన్న మృతదేహంకు పార్టీ కండువా కప్పి నివాళి అర్పించారు. గ్రామంలో వీరన్నమృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన భార్య పిల్లలకు బీవీ ఓదార్చరు. వారికి పార్టీ అదుకుంటుందని బీవీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ మెన్న అలువాల గ్రామంలో వీరన్న మృతి,నిన్న అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్‌నాయుడు మృతి ఇలా వెంటనే గోనెగండ్ల మండలంలోని ఇద్దరు టిడిపి నాయకులను కోలుపోవడం చాలా బాధాకరం అని ఆయన తెలిపారు. అలాగే అలువాల గ్రామంలో గత 35 ఏళ్లగా టిడిపి పార్టీలో క్రియశీలకంగా వీరన్న పనిచేస్తున్నాడని, అయితే వీరన్నకు చంద్రబాబునాయుడు అంటే అమితమైన ప్రేమ. గ్రామ టిడిపి బూత్ కన్వీనర్‌గా పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. వీరన్నకు అనుకోకుండా అనారోగ్యం చోటు చేసుకోవడంతో కుటుంబసభ్యులు బాడీ చెకప్ చేయించి ట్రీట్‌మెంట్ కోసం కర్నూలు లోని అమీలియో ఆసుపత్రిని తీసుకువెళ్లారు. అక్కడ బాడీ చెకప్ చేసి నాలుగురోజుల ఇక్కడ ఉండాలని వైద్యులు సూచించారని తెలిపారు. చంద్రబాబునాయుడిని నంద్యాలలో అరెస్టు చేయడం మరుసటి రోజు కోర్టులో హాజరు పరచడం తదితర వార్తలు తెలుసుకొని మానసికంగా కుంగిపోయడు. తన ఇష్టమైన నాయకునికి ఎంత కష్టం వచ్చిందని తన కుటుంబసభ్యుల దగ్గర వాపోయడని తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు చంద్రబాబుకు బెయిల్ రాకపోవడంతో తీవ్ర మానసిక వత్తిడికి లోనయ్యడు. దీంతో గుండెపోటు వచ్చింది. ఈకారణంగా వీరన్న మృతి చెందాడని బివి తెలిపారు. మృతునికి భార్య కర్రెక్క, ముగ్గురు కుమారులు, ఒక కుతురు ఉన్నారని వారికి అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, అలువాల సర్పంచ్ భాషా, రమేష్‌నాయుడు, హనుమంత రెడ్డి టిడిపి నాయకలు పాల్గొన్నారు.

## పోలవరం జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించిన జెన్‌కో ఎండి



**పోలవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో అనుకున్న సమయానికి జల శక్తి పనులు పూర్తి చేయాలని అధికారులను జెన్ కో ఎండీ చక్రధర్ బాబు అన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా అంగుళూరులో జరుగుతున్న జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. జలవన రుల శాఖ, మేఘా ఇంజనీరింగ్ సంస్థ అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న పనుల పై జెన్ కో ఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం పోల వరం ప్రాజెక్టుకు చేరుకున్న చక్రధర్ బాబు స్పిల్‌వే, ఎగువ, దిగువ కాపర్ డ్యాం పనులను చూశారు. జల శక్తి ఎగువ ప్రాంతం, టన్నెల్ నుంచి ప్రయాణించి దిగువ నున్న కోన్ డ్రాఫ్ట్ ట్యూబ్లుఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నంచి క్రేన్ బాస్కెట్ లో పోలవరం జల విద్యుత్ కేంద్రం శిఖరాగ్రానికి వెళ్లి పనులను క్షునంగా చూశారు. జెన్ కో ఎండీ మాట్లాడుతూ ఇప్పటి వరుకు పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్దేశిత లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే ఒక ప్రణాళిక ప్రకారం పనులు చేసి త్వరితగతిన ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. విద్యుత్ ప్రాజెక్టు పూర్తి అయ్యి ఉత్పాదన ప్రారంభం అయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరుతుందని, పరిశ్రమలకు,వ్యవసాయ రంగానికి అవసరమైన మేర విద్యుత్ సరఫరా చేయవచ్చని తెలి పారు. జెన్ కో హైడెల్ డైరెక్టర్ ఎం వీవీ నత్యనారాయణ, హైడల్ ప్రాజెక్టు సి ఈ ఎం సూరజ్ కుమార్ ,సి ఈ సివిల్ డి బాబు రావు, ఎస్ ఈ కే నరసింహ మూర్తి, తదితరులు ఉన్నారు.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
**OPERATION CIRCLE : ELURU**

**e-TENDER NOTICE NO: P /09/2023-24**

e-tender is invited from the registered Contractors from **14.09.2023** for "Providing of labour charges for Loading of various materials at District stores, Vatluru in Operation circle, Eluru as per new SSR-2022-23 for **Rs.20.00Lakhs**" for a period of 12 months. For downloading detailed above 1No e-tender notices explore websites **www.apeasternpower.com** / **www.apeprocurement.gov.in** or contact O/o the Superintending Engineer, Operation, Eluru. Last date for receipt of Tender is **28-09-2023 at 11:00 Hrs.**

Ph : 9440816384 Advt-55 **Superintending Engineer**

వార్త

అతి విశాలమైన హృదయం
అతి త్వరగా ముక్కలవుతుంది.

-లాండన్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా వున్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేక పోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. మరెన్నో నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు కాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలివస్తున్నాయి. అప్పుడప్పుడు ఈ మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా, కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పట్టుబడినవాళ్లే శిక్షలు అనుభవించి తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, అటు పంజాబ్ తదితర ఉత్తరాది రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు పట్టుబడుతున్న కేసులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు అక్కడి నుండి పంజాబ్, తదితర ప్రాంతాలకు గంజాయిని తరలించే ముఠా పట్టుబడినట్లు సైబరాబాద్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. అరకులోయకు చెందిన గంజాయి వ్యాపారుల నుండి కొనుగోలు చేసి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు సరఫరా చేసే ఈ ముఠాతోపాటు ఒక తుపాకిని, పద్నాలుగు తూటాలు, రెండు మ్యాగజిన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా తనిఖీలు చేస్తూ ఆపినప్పుడు తుపాకులతో బెదిరిస్తూ పారిపోయే వారు. దాదాపు మూడు కోట్ల రూపాయల విలువైన గంజాయి ప్యాకెట్లను ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల విమానాశ్రయంలో పట్టుబడుతున్న హెరాయిన్ విలువ కోట్లల్లో ఉంటుందని అంచనా. కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం గతంలో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా. ఈ పట్టుబడుతున్నవన్నీ ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవికావు. విమానాశ్రయాల్లో కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొంటున్నారు. గంజాయి సాగు కూడా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరుగుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయిపంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూములను సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే సూత్రధారులు అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో అమాయక రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యధావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు అఫ్ఘానిస్థాన్ నుంచి ఆఫ్రికామీదుగా భారత్‌కు చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని దాదాపు అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్, పోలీసు తదితర విభాగాల మధ్య సరైన సమ న్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూ పోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. గతంలో ఎన్నోసార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. ఇందులో కొందరి పెద్దల పేర్లు కూడా బయటకు వచ్చాయి. విచారణలు జరిపారు. కేసులు పెట్టారు. ఆ తర్వాత ఆ కేసులు ఏమైనాయి? ఎందరికి శిక్షపడింది? తదితర ప్రశ్నలకు జవాబులు దొరకవు. చాలా కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేయాల్సిన అధికార గణం ఆశించిన స్థాయిలో సమర్థవంతంగా దర్యాప్తులు చేయలేకపోతున్నారనే వాదనను తోసిపుచ్చలేం. అందుకే మత్తుపదార్థాలు అమ్ముతూ పట్టుబడి జైళ్లకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగు తున్నారు. చట్టాలన్నా, పోలీసులన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీ మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ జాడ్యం రానురాను పెరిగిపోతున్నది. మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

మతం మానవుని కోసమే కానీ,
మానవుడు మతం కోసం కాదు.




అంబేద్కర్

మనిషి మనసులో ఉత్సాహం
అణగారితే, ప్రపంచంలో దాన్ని
మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్వెల్

## ప్రజావాక్కు



### కాటేస్తున్న కాలుష్యం

దేశంలో పెరుగుతున్న కాలుష్యంతో జీవనవిధానం గతి తప్పుతోంది. భూమి, నీరు, గాలిఇలా అన్నీ కలుషితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ప్రమాదకరమని తెలిసినా ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగావాడి పడేస్తున్నారు. ఏ నగరంలో చూసినా ఏయాత్రాస్థలంలో చూసినా ప్లాస్టిక్ దుర్గంధం పెచ్చరిల్లుతోంది. దీంతో మనం తినే ఆహారం, తాగేనీరు, పీల్చేగాలి అన్నీకలుషితం అవుతున్నాయి. దీనికితోడు నగరాలలో పరిశ్రమలు విడిచి పెడుతున్న పొగ జీవరాసులకు సెగగా మారింది. ప్లాస్టిక్‌లేని రోజుల్లో మన జీవన విధానం ఎలా ఉండేది. మనకున్న ఉపకరణాలేమిటో గుర్తుకు తెచ్చుకుని ఎవరికి వారు ప్లాస్టిక్ వాడకం పట్ల తమకు తాము నిషేధం విధించుకోవాలి. మన చుట్టూవున్న పరిసరాలను కలుషితం కాకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మరమ్మతు చేపట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని మండల విద్యావనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. ప్రతియేటా విద్యావనరుల కేంద్రాలకు నిధులు మంజూరు అయినా వాటిని మరమ్మత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిజిల్లా రేగొండ మండలంలోని మండల విద్యావనరుల కేంద్రం శిథిలావస్థకు చేరువలో ఉంది. మండల విద్యావనరుల కేంద్రం పైభాగం పెచ్చులు ఊడి పడడంతో నిత్యం వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విద్యావనరుల కేంద్రంఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యావనరుల కేంద్రాలను మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రగల్భాల మాటేమిటి?

గతంలో నాణ్యత లేని రేషన్ బియ్యం ఇచ్చేవారిని, తాము సన్నబియ్యం ఇస్తామనిచెప్పి,మరల మాట మార్చి నాణ్యత గల బియ్యం ఇస్తామనిముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇస్తున్న బియ్యం కూడా గతంలో ఇచ్చిన నాణ్యతా ప్రమాణాలతో ఉండటం, అవి పక్కదారి పడుతున్న వార్తలు నిత్యంవస్తున్నాయి.పక్కదారి పట్టడం లేదన్న అధికారులపైనా, పక్కదారి పడుతున్నందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సిపిఎస్ విధానం రద్దు చేయాలి

రెండువేల నాలుగుసెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తరువాతపెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈ విధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించేఅంశం.ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కు కాదు ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### చట్టం దృష్టిలో అందరూ సమానమే!

ఇది ఖచ్చితమైన అన్యాయమైన వ్యవహారమే. ఒకవేళ ఇందులో నిజం ఉంటే ఏ పార్టీ వారు అయినా ఇలాంటి వక్రమార్గంలో పయనించడం అనేది ముమ్మాటికీ చట్టాన్ని ఉల్లంఘించడమే కిందకు వస్తుంది.ఇప్పటికైనా వారుచేసిన తప్పు సరిదిద్దుకోకపోతే ఎప్పుడైనా, ఎప్పటికైనా వారు భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఎందుకంటే చట్టందృష్టిలో అందరూసమానమే. చట్టంతో చెలగాటమనేది ప్రాణసంకటమైన విషయం. అలాంటి శక్తివంతమైన చట్టంతో ఆటలాడుకోవాలని చూస్తే మాత్రం ఎంతటి వారికైనా ఏదోఒక రోజు చుక్కెదురు తథ్యం. ఎందుకంటే కరెంటు తీగను పట్టుకుంటే ఎలా మన ప్రాణాలకు హాని కలుగుతుందో ఆవిధంగా చట్టంతో జగడాలకుపోతే మాత్రం ఏదోఒక రోజు ఎంతటి వారైనా మాడిమసికాకతప్పదు.చట్టాన్ని ధిక్కరించడం అంటే మన గొయ్యిని మనమే దోక్కోవడం వంటిది అనివారు గుర్తుంచుకోవాలి.ఏమైనాస్ఫూర్తిదాయక సేవాతత్ప రత మెండుగా ఉన్నజర్నలిస్టుల ఆస్తుల జోలికివెళ్లే హక్కు ఎవరికీ లేదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న దాదాపు 35వేల మంది పారిశుధ్య కార్మికులను లేబర్ కాంట్రాక్టు పనులను సిబ్బంది నియామకం, పనిగంటలు, ఆరోగ్య సమస్యలు,వేతనాలు,వంటి అంశాలను ప్రభుత్వం దళిత సంక్షేమశాఖ, సామాజిక కార్యకర్తలు, విద్యావంతుల చేత అధ్యయనం చేయించాలి. గ్రామాల అభివృద్ధియే దేశ అభివృద్ధి. కనుక గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ప్రజల హృదయభాష హిందీ

*స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలకపాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితాలో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లాడుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మన అధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి.*

డా.కమలేకర్ నాగేశ్వరరావు

ఏదేని దేశ సంస్కృతికి వాహకము ఆ దేశ భాషయే. భాష లేకుండా సంస్కృతి వెలుగులోకి రావడం అసంభవం. ఆ విధంగా భాషకు, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రాచీన భారతదేశం బహుభాషా దేశం.ఇక్కడ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో భాష మాట్లాడటం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో మాట్లాడే భాషలను ప్రాంతీయ భాషలంటారు. వీటి ద్వారా కేవలం ఆ ప్రాంతంలోనే కార్యకలాపాలు జరపవచ్చు. ఆ ప్రాంతం దాటి ఇతర ప్రాంతాల్లో వ్యవహారాలు కొనసాగించాలంటే అందరికీ అర్థమయ్యే ఒక భాష అవసరం. నాటి నుండి నేటి వరకు ఆ అవసరం తీర్చుతున్న భాష హిందీ. స్వాతంత్ర్యం కోసం ఉద్యమం ఊపందుకున్నప్పుడల్లా హిందీ ప్రగతి రథం కూడా వేగంగా ముందుకు సాగింది. హిందీ జాతీయ చైతన్యానికి చిహ్నంగా మారింది. స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకులు గత 600-700 సంవత్సరాలుగా భారతదేశ ఐక్యతకు కారణం హిందీ అని గుర్తించారు. హిందీకి జాతీయ భాష హోదా కల్పించేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన జాతీయ నాయకులలో మహాత్మాగాంధీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. హిందీని భారతదేశమంతటా వాడుక భాషగా మార్చడంలో దానిని అనుసంధాన భాషగా అభివృద్ధి చేయడంలో జాతీయ భాష హోదా కల్పించడంలో మహాత్మాగాంధీపాత్ర సాటిలేనిది. గాంధీజీ దక్షిణాఫ్రికాలో హిందీ ప్రాముఖ్యతను అంచనా వేశారు. దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ వారి వర్ణవివక్ష విధానాలకు, దురాగతాలకు నిరసనగా గాంధీజీ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు మొదలైన భాషలు మాట్లాడే పిల్లలు నెటాల్ సత్యాగ్రహ ఆశ్రమంలో నివసించారు. వివిధ భాషల పిల్లలు ఆడుకుంటూ హిందీ మాట్లాడడం గాంధీజీ గమనించారు. దీని నుండి అతను హిందీ వివిధ భాషలవారి మధ్య కమ్యూనికేషన్ భాష అని గుర్తించాడు. ఆ పిల్లలకు హిందీ ద్వారా బోధించడం ప్రారంభించాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత గాంధీజీ దేశం మొత్తం పర్యటించారు. దేశ సమైక్యతలో హిందీ ప్రాధాన్యతను గుర్తించి, దేశవ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధికి పాటుపడ్డారు. 1910లో గాంధీజీ ఇలా అన్నారు. 'భారతదేశం నిజంగా స్వతంత్ర దేశంగా మారాలంటే, ఎవరి విశ్వాసమేదైనా సరే హిందీని జాతీయ భాషగా స్వీకరించాల్సిందే'. 1916లో లక్నో కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ హిందీలో ప్రసంగిస్తూ స్పష్టంగా ఇలా ప్రకటించారు. 'స్వరాజ్య స్థాపన ఎంత ముఖ్యమో హిందీ ప్రచారం కూడా అంతే ముఖ్యం' అదే సెషన్‌లో డిసెంబరు 26న 'ఆర్యసమాజ్ పెవిలియన్'లో గాంధీజీ అధ్యక్షతన 'ఒక భాష ఒకే లిపి' అనే అంశంపై దేశం ప్రయోజనం, ఐక్యతను స్థాపించడం కోసం హిందీ భాష, దేవనాగరి ప్రచారం జరగాలని' ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమిళం మాట్లాడే శ్రీరామస్వామి అయ్యర్, శ్రీరంగస్వామి అయ్యర్ ఈ ప్రతిపాదనకు మద్దతుదారులుగా నిలిచారు. భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష, అర్థం చేసుకునే భాష హిందీ. దేశంలోని అన్ని రాష్ట్రాలను కలిపే సమర్థత కలిగిన భాష హిందీ. హిందీ ఒక ప్రాచీన భాష, స్వాతంత్రోద్యమ కాలం కంటే ముందు నుండే దేశ ప్రజలను ఐక్యతా భావంతో నింపిన భాష హిందీ. గొప్పసాహిత్యం కలిగినటువంటి భాష. ప్రేమ్‌చంద్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేఠ్ గోవింద్ దాస్, బిహార్ రాజేంద్ర సింహా, మాఖన్‌లాల్ చతుర్వేది, మహాదేవి వర్మ, సుమిత్రానందన్, పంత్ సుభద్ర కుమారి చౌహాన్ లాంటి ఎందరో గొప్ప సాహితీకారులు, కవులను కలిగినటువంటి భాష హిందీ. అలాంటి హిందీని భారత్ అధికారిక భాషగా గుర్తించడంలో బిహార్ రాజేంద్ర సింహాగారి కృషి ఎనలేనిది. వారికృషి ఫలితమే సెప్టెంబర్ 14,1949న హిందీని అధికారిక భాషగా ప్రకటించడం జరిగింది. అంతేకాదు సెప్టెంబర్ 14 బిహార్ రాజేంద్ర సింహా పుట్టినరోజు కావడం కూడా మరో విశేషం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343(1)ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22భాషల్లో




హిందీని అధికారిక భాషగా గౌరవించిన ఈరోజు హిందీభాష కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు రాజ్ భాషా కీర్తి పురస్కార్ లేదా రాజ్ భాషా గౌరవ పురస్కార్ లాంటి అవార్డులను అందచేయడం జరుగుతుంది. అంతేకాదు పాఠశాల, కళాశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఘనంగా హిందీ దివస్ వేడుకలు జరుపుకుంటారు. ఇలా సెప్టెంబర్ 14న జాతీయ దినోత్సవం జరుపుకుంటే 1975లో నాగపూర్‌లో జనవరి 10వ తేదీన జరిగిన తొలి అంతర్జాతీయ హిందీ సమావేశానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 10వ తేదీన అంతర్జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటారు. నేడు హిందీ ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారుతోంది. ఈ ప్రపంచీకరణ యుగంలో హిందీ తన ఉపయోగాన్ని నిరూపించుకోవడంలో విజయం సాధించింది. హిందీ భారతదేశ ప్రజల హృదయ భాష మాత్రమే కాదు. అది ప్రపంచంలోని ప్రతి మూలలో కూడా కనిపిస్తుంది అనటంలో సందేహం లేదు.ఒకవైపు దక్షిణాఫ్రికా, ఫిజీ, మారిషస్, గయానా, ట్రినిడాడ్, సురినామ్, వంటి దేశాల్లోనూ, మరోవైపు అమెరికా, రష్యా, జపాన్,బ్రిటన్, జర్మనీ, ఇటలీ వంటి అన్ని ప్రధాన దేశాల్లోనూ హిందీ మూలాలు నిరంతరంగా సాగుతున్నాయి. కొరియా, చైనా, పోలాండ్ మొదలైనవి ఈ ప్రపంచీకరణ యుగంలో తమ మనుగడ సాగించడానికి హిందీపై ఆధారపడవలసి వస్తుంది. దీనికి ప్రత్యేకంగా స్పష్టమైన రుజువు అవసరం లేదు. నేడు ప్రపంచంలోని నలభైకి పైగా దేశాలలో 600కుపైగా విశ్వవిద్యాలయాలు, పాఠశాలల్లో హిందీ బోధించబడుతోంది. హిందీ విదేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐలకు కమ్యూనికేషన్ భాష మాత్రమే కాదు, ఇతర వ్యక్తులకు కూడా ఆసక్తికరమైన భాషగా మారింది. దేశంలో హిందీ సర్వవ్యాప్తి తెలిసిందే. తూర్పు, పశ్చిమ, ఉత్తర లేదా దక్షిణ భారతీయులు తమ మాతృభాష మాట్లాడతారో లేదోఅనే తేడా లేకుండా, వారందరూ హిందీ భాషలోనే సంభాషిస్తారు. 'హిందీ అబ్ దేశ్‌కో జోడ్నే వాలీ భాషా హీ నహీ, దిలోంకో జోడ్నే వాలీ భాషా హై' (హిందీ ఇప్పుడు దేశాన్ని ఏకతాటిపై కలిపే భాష మాత్రమే కాదు. ఖండాలను దాటి హృదయాలను కలిపే భాష కూడా. భారతదేశంతోపాటు ప్రపంచదేశాల్లోని ఈ భాష నేర్చుకునేందుకు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. హిందీ భాష లిపి దేవనాగరి లిపి. ఈ లిపి ప్రత్యేకత ఏమిటంటే ఏదైతే రాస్తారో, అదే చదువుతారు.అంటే ఇందులో నిశ్శబ్ద పదాలుండవు. ప్రస్తుత పరిస్థితు ల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకునేవారికి, విదేశాల్లో చదువు, ఉద్యోగానికై వెళ్లే వారికి సివిల్‌సర్వీసెస్ లాంటి ఉద్యోగాల సాధన లోనూ ఈ భాషపాత్ర అత్యంత కీలకం. మారుతున్న కాలానికి అనుగుణంగా హిందీకి ప్రాముఖ్యత పెరిగింది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా హిందీ మాట్లాడేవారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలక పాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితా లో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లా డుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మనఅధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి. ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలలోమాట్లాడబడుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 54 శాతం హిందీ మాట్లాడేవారున్నారు. ఉత్తర మధ్య భారత ప్రాంత 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు హిందీని మొదటి భాషగా ఎంపిక చేసుకున్నారు. పంజాబ్, గోవా, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోకూడా అత్యధికులు హిందీని రెండవ లేదా మూడో భాషగా ఎంచుకున్నారు.త్రిభాషా సూత్రం ప్రకారం పలు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాతృభాషలకున్న ప్రాధాన్యత హిందీకిలేదు. బ్యాంకులో తదితర కేంద్ర పాలన సంస్థల ఉద్యోగ ఉపాధి వ్యవహారాలలో హిందీ రాజభాషగా చెలామణి అవుతుంది. దక్షిణ భారతదేశంలో 73 శాతం హిందీ భాషా ప్రచారకులు, దక్షిణ భారత హిందీ ప్రచారసభలో చురుకుగా హిందీ నేర్పుతున్నారు. ఉత్తర భారత్ నుంచి దక్షిణాది వైపు అసంఖ్యాకంగా వలస వచ్చే కార్మికుల అవసరాలకు సంభాషణ సౌకర్యాలకు హిందీ భాషనే ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా హిందీని జాతీయ అను సంధాన భాషగా చెప్పవచ్చు. భారత జాతి ఐక్యత దృష్ట్యా హిందీ భాష అవశ్యకతను గుర్తించి హిందీ భాషను మరింత సుసంపన్నం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా హిందీని పాఠశాల, కళాశాల,డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిలో ఖచ్చితంగా ఒక సబ్జెక్టుగాఉంచి భాషాభివృద్ధికి కృషిచేయాలి. ప్రభుత్వాలు భాషాబోధకులకు పదోన్నతులు కల్పించి ప్రమాణాలు పెంచే ప్రయత్నాలు చేస్తే పాఠశాల స్థాయిలోనే భాషావికాసానికి ప్రోత్సాహం కల్పించినట్లవుతుంది. ●

# చైనా వైఖరి మార్చుకోకపోతే ముప్పే!

కనుమ ఎల్లారెడ్డి

చైనా ఏం మాట్లాడుతుందో,ఎప్పుడు, ఎలా ప్రవర్తిస్తుందో అర్థం కాని విషయం. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని వితండ వాదం చేస్తోంది. ఏకంగా స్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేయడం ఆ దేశ పైత్యాన్ని చూపిస్తోంది. ఈ యేడాది ఏప్రిల్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని పదకొండు ప్రాంతాల పేర్లు మార్పు చేయాలనే చైనా చేసిన ప్రయత్నాలను భారత్ తిప్పి కొట్టింది. ఎన్నోసార్లు భారత్ ప్రాంతాలను తమవే అని చెప్పుకుంటున్న చైనాకు భారత్‌తో ఎలాగైనా ఘర్షణ పడాలానే ధోరణిలోనే ఉంది. శాంతి,సుస్థిరత అనేవి చైనా చెబుతున్నా అవి బూటకపు మాటలే. భారత్‌లోని ప్రతిదీ మాదే అనే మాట చైనా అహంకారాన్ని చూపిస్తోంది. ఒకసారి సిక్కిం మాదే, మరోసారి అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని అంటోంది. అంతెందుకు మొత్తం భారత్ అంతా మాదే అంటే మేలు కదా! చైనా నాయకులకు భారత్ అంటే ఎందుకంతా అలుసో తెలియడం లేదు. ఆసియాలోనే కాక విశ్వవ్యాప్తంగా భారత్ ప్రతిభ వెలుగుతుండటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ఇటీవలే సాంకేతిక రంగంలో కూడా భారత్ అపూర్వ విజయం సాధించడం, చంద్రయాన్ ప్రయోగం సఫలం కావడం, అగ్ర దేశాల సరసన భారత్ చేరటం చైనాకు మంట కలిగిస్తున్నట్లు ఉంది. విశ్వంలోని ప్రతి దేశం భారత్‌కు చంద్రయాన్ విజయం పట్ల అభినందనలు వెల్లువెత్తుతుంటే చైనా, ఇంకా కొన్ని దేశాలు మౌనంగా ఉండటం దేనికి సంకేతం? జి20 దేశాధినేతలు భారత్‌కు రావడం, జి-20కి భారత్ నేతృత్వం వహించడం చైనాకు సరిపోవడం లేదు.అందుకే ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కాలేదు. జి-20 భారత్‌లో జరగడం దాదాపు దేశాధినేతలు, ప్రతినిధులు హాజరు కావడం భారత్ సహనశీలతను గుర్తించి, గౌరవించడం అపూర్వం. వారికి ఎప్పుడు ఏదేశ పర్యటనలోనూ కలగని ఆనందం కీర్తి భారత్ సందర్శనం ద్వారా లభించింది. సదస్సుకు హాజరు అయిన వారిని భారత్



ప్రధాని సాదరంగా ఆహ్వానించడం భారత్‌కే చెల్లింది. ఒకదేశ కూటమిలో ఉన్నప్పుడు కచ్చితంగా ఆ దేశ అధ్యక్షుడు హాజరు కావాలి. భారత్‌ను ఎలాగైనా ఇరుకున పెట్టాలనే యోచనతోనే చైనా ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి చైనాయే మోకాలొడ్డుతుంది. ఆసియాలో మాదే అగ్రాధిపత్యం కావాలనే చైనా కాంక్ష. చైనాకు సరైన బుద్ధి, జ్ఞానం ఉంటే భారత్‌తో సరైన సంబంధాలు ఏర్పరుచుకునేది. జి-20 సదస్సుకు ముఖం చూపలేక జిన్‌పింగ్ మొహం చాటేశారు అనేది సత్యం లేకపోతే అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం మావే అనే ధైర్యం చైనాకు ఎక్కడ నుంచి వచ్చింది. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం ఎప్పటి నుంచో భారత్‌లో అంతర్భాగాలు. అక్కడ భారత్ పరిపాలన ఉంది. రాష్ట్ర గవర్నర్లు ఉన్నారు. ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్నాయి.పరిపాలనసవ్యంగా సాగుతున్న దశలో చైనా, అరుణాచల్‌ప్రదేశ్ మాదే అనడంఎంత దుర్మార్గం. సిక్కిం విషయంలో అలాగే అంటున్నప్పుడు భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. దానితో సిక్కిం విషయంలో చైనా వెనక్కి తగ్గింది. ఇప్పుడు మళ్లీ అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని కొత్తపల్లవి ఎత్తుకుంది. ఇది చైనాకు మామూలే అని భారత విదేశీ మంత్రిత్వశాఖ వెల్లడించింది.వీటిపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపితే మాత్రమే చైనా వెనుక్కు తగ్గుతుంది. ఒప్పందాలు చేసుకోవడం, నాయకులతో కరచాలనం చేసుకోవడం,ఒప్పందాలు విస్మరించడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికి పంచశీల ఒప్పందంపై చైనా ఉల్లంఘించిన భారత్‌ను నివ్వెరపరచింది. 1954లో చేసుకున్న ఒప్పందం నీరుగార్చింది. పంచశీల ఒప్పందం ఓచరిత్రతత్మక ఒప్పందం అని 'హిందీ,చీని బాయి బాయి' అనే నినాదం ఉభయ దేశాలలోనే కాక ఆఫ్రికా, ఆసియా అంతా మార్మోగింది. అయితే పంచశీల ఒప్పందానికి 1962లో తీరని విఘాతం ఏర్పడింది. అప్పుడు చైనా అధ్యక్షుడుగా ఉన్న మావో సెటుంగ్ నాయకత్వంలో భారత్‌పై సైనికదాడి చేసింది. ఇలా చైనా దాడిచేయడం విశ్వాన్నే నివ్వెరపరచింది. ఏదిఏమైనా చైనా తన వైఖరి మార్చుకోక తప్పదు. సరైన నిర్ణయాలు తీసుకుంటే చైనాను అన్ని దేశాలు గౌరవిస్తాయి. ●

# విపత్తుల నిర్వహణ జాతీయ భావన

డా.ముట్నూరు ఉపేంద్ర శర్మ

ప్రపంచంలోనే పెద్ద లిఖిత రాజ్యాంగం మనది. ఇది భారత్ మౌలిక వ్యవస్థ స్వరూపాన్ని ఆవిష్కరించింది. కొన్ని విలువల పునాదుల మీద అది నిర్మితమైంది. ప్రతి భారత పౌరునికి సమధర్మాన్ని, సమన్యాయాన్ని అందించేలా రాజ్యాంగ రూపకర్తలు శ్రద్ధ తీసుకున్నారు. ఈ రోజు ఆలోచనలకు అనుగుణంగానే పౌరులకు ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో చేర్చారు. పౌరులకు కల్పించిన ఈ రోజు ప్రాథమిక హక్కులను తిరస్కరించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని రాజ్యాంగం విస్పష్టంగా చెప్పింది. ఈ హక్కులు, బాధ్యతల నిర్వహణ సమతూకంగా ఉండాలి. మహాత్మాగాంధీజీ అన్నట్టు హక్కు అంటేనే బాధ్యత. అందులో భాగమే ఈ జాతీయ విపత్తుల నిర్వహణ. ఈ మధ్యకాలంలో మనం చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనం, అడవుల కార్చిచ్చు ఇటువంటి విపత్తులను ఎదుర్కోవడానికి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయి. వారికి తోడుగా స్వచ్ఛందంగా ప్రజల సహకారం కూడా ఉంటే అనతికాలంలో ఉపశమనం పొందవచ్చు. ఈ విపత్తులు ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల వస్తున్నాయి. మొన్న ఒడిశాలో బాలాసోర్ వద్ద జరిగిన మక్కోణపు రైలు ప్రమాదం మానవ తప్పిదం వల్ల జరిగిన విపత్తు. ఇది చాలా దురదృష్టం. విపత్తు వల్ల ప్రధానంగా ఒకదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది. అయితే ఒక సమగ్ర విపత్తు నిర్వహణ ద్వారా మాత్రమే వీటిని ఎదుర్కోవచ్చును. సాధారణంగా ఈ నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి. ఒకటి విపత్తు పూర్వ నిర్వహణ, విపత్తు స్పందన, విపత్తు తర్వాత నిర్వహణ, పూర్వ నిర్వహణలో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని గుర్తించి, నిర్మూలన చర్యలను చేపట్టాలి. భవిష్యత్తులో అటువంటి సమస్య తలెత్తకుండా ఆలోచన చేయాలి. దీనివల్ల నష్టాన్ని నివారించవచ్చు. అంటే వర్షాకాలం వచ్చే ముందు పూడికలు తీయించడం కొండ చరియలు విరిగిపడకుండా మొక్కలు నాటడం వంటివి చేయాలి. ఇక విపత్తు సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటిని విపత్తు స్పందన అంటారు. ఈ సమయంలో



నష్టాన్ని నివారించడానికి ఎమర్జెన్సీ రెస్పాండ్ సిస్టం ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికి హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ. సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే సేవలన్నీ ఈ ఆర్ఎస్‌లో భాగమవుతాయి. విపత్తు అనంతర నిర్వహణ అంటే ఆపద సంభవించిన తర్వాత నిర్వహించే చర్యలన్నింటిని కలిపి విపత్తు అనంతర నిర్వహణ చర్య అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, కమ్యూనికేషన్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన ఆరోగ్య సేవలు, తాగునీరు లాంటివి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్యాంశాలు. ఆపద రకం తీవ్రతను బట్టి ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలుపాటు కొనసాగుతాయి. 2005కి ముందు మనదేశంలో విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీ లేదు. 1994లో జపాన్‌లోని ఏకోహామో నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా విపత్తు సంసిద్ధతను చర్చించారు. ఇదే సదస్సులో 1991-2000 దశకాన్ని ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచరల్ డిజస్టర్ రెడక్షన్‌గా గుర్తించారు. ఈ స్ఫూర్తితో భారత్ ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబరు 23న భారత ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ చట్టం తీసుకొచ్చింది. తరువాత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం. విపత్తు నిర్వహణకు సంబంధం ఉన్న అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు పర్చడం. జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలు రూపొందించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు ఇవ్వడం, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం వారిని భాగస్వామ్యం చేయడం. పాఠశాల, కళాశాల,స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులతో కలిసి విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం చేయాలి. విపత్తులు లేదా ఆపదలు సంభవించినప్పుడు ప్రజలంతా ఏకమై కుల,మత, వర్ణ విభేదాలు లేకుండా సవయే పరమావధి అనే ఆలోచనలతో ప్రభుత్వానికి సహకారం అందిస్తూ ముందుకుపోవాలి. జాతీయ దేశభక్తి భావనతో విపత్తుల నుండి బయటపడాలి. ●

# మీడియా ట్రయల్స్ వల్ల గోప్యతకు భంగం

## మీడియా బ్రీఫింగ్‌పై హోంశాఖ గైడ్‌లైన్స్ రూపొందించాలి

## చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ ఆదేశాలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 13:** కేసులలో మీడియా విచారణలకు సంబంధించి సుప్రీంకోర్టు తీవ్రంగాపరిగణించింది. దీనివల్లపక్షపాత రిపోర్టింగ్ వెలువడుతున్నదని, ఫలితంగా అటు బాధితుడు ఇటు నిందితుల గోప్యతకు భంగం వాటిల్లుతున్నదని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఇందుకోసం హోం మంత్రిత్వశాఖ సరైన మార్గదర్శకాలు రూపొందించాలని, పోలీసులు మీడియా సమావేశాలు ఏసందర్భంలో చేయాలన్న అంశంపైస్పష్టమైన మార్గదర్శకాలుండాలని, ప్రత్యేకించి క్రిమినల్‌కేసుల్లో వ్యవహారశైలిపై స్పష్టత ఉండాలని సుప్రీం వివరించింది.




హోంశాఖ మూడునెలల్లోనే సమగ్ర నివేదికను రూపొందించాలని, ప్రతిరాష్ట్ర డిజిపిలు, జాతీయ మానవహక్కుల కమిషన్‌లు వారి అభిప్రాయాలను హోంశాఖకు నెలరోజుల్లోపు అందచేయాలని, ఈలోగా తదుపరి విచారణ జనవరిలో ఉంటుందని చీఫ్ జస్టిస్ డివైచంద్రచూడ్‌తో కూడిన బెంచ్ ఆదేశాలుజారీ చేసింది. పోలీస్ సిబ్బందికి తగు అవగాహణ కూడా కల్పించాలని బెంచ్‌సూచించింది. న్యాయ వ్యవస్థలో విచారణలో ఉన్న కేసులకు మీడియా విచారణలు ప్రభావితం చేస్తాయని కేసు వివరాలను ఏ సమయంలో వెల్లడించాలన్నది కూడా ముందు పోలీస్‌శాఖ నిర్ణయించుకోవాలని బెంచ్ సూచించింది. ఇలాంటి సందర్భాల్లో అటు బాధితుడు, ఇటు నిందితుడి గోప్యతను కూడా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేసు రుజువయ్యేంతవరకూ నిందితుడిని దోషిగా చూడలేమని అలాంటప్పుడే మీడియా ట్రయల్స్ తీరని చిక్కులు తెచ్చిపెడతాయన్నారు. ప్రాథమిక హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ ఉందని న్యాయవిచారణ చేయాల్సిన కేసుల్లో మీడియా విచారణలు అనర్థం కలిగిస్తాయని న్యాయ మూర్తులు అభి ప్రాయపడ్డారు. 2017లో దాకల యిన పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీంకోర్టు ప్రభుత్వం ఇందుకు సంబంధించి పోలీసులకు కచ్చితమైన నిబంధనలు రూపొందించి అందచేయాలన్నారు.

అటు నిందితుడు, ఇటు బాధితుడు ఇద్దరికీ అన్యాయం జరగకుండా ఈ మీడియాట్రయల్స్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సుప్రీం బెంచ్ సూచించింది. ముసాయిదా నివేదిక అందించేందుకు కోర్టు ఆరువారాల గడువు ఇచ్చింది. నిందితుడిపై విచారణ నిష్పక్షపాతంగాను, విచారణ స్వేచ్ఛగాను సాగేదిగా ఉండాలని, ప్రతి స్థాయిలోను ప్రతి నిందితుడు కూడా అమాయకుడుగానే చెప్పుకుంటారని, అయితే మీడియా రిపోర్టింగ్‌వల్ల కొన్ని సందర్భాల్లో నిందితుడు సరైనవాడు కాదన్న భావన కలిగే ప్రమాదం ఉందన్నారు. గత మార్చిలోనే ప్రధాన న్యాయమూర్తి జర్నలిస్టులు రిపోర్టింగ్‌లో ఖచ్చితత్వం, నిష్పాక్షికతను పాటించాలని, బాధ్యతా యుతమైన రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఎంపికచేసిన కొన్ని ప్రసంగాలు, తీర్పులను ఉటంకిస్తే కేసులో కక్షిదారులకు విఘాతం కలుగుతుందన్నారు. జడ్జిల నిర్ణయాలు కొన్ని సందర్భాల్లో సంక్లిష్టంగాను, సూక్ష్మస్థాయిలో ఉంటాయని, ఎంపికచేసిన కొటేషన్లను వెలికి తీయడం వల్ల న్యాయమూర్తి ఇచ్చే తీర్పుపై ప్రభావం కలిగిస్తుందని అన్నారు. కోర్టులు విచారణచేసి నిర్ణయించేలోపే మీడియా విచారణలు ఒక వ్యక్తిని దోషిగా మార్చే ప్రమాదం ఉందని చీఫ్‌జస్టిస్ అన్నారు.

ప్రతి వ్యక్తి లేదా నిందితుడికి ఖచ్చితమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు కోరే ప్రాథమిక హక్కు ఉందని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తరపున కేసు విచారణలో పాల్గొన్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు రూపొందిస్తుందని, పోలీసులు మీడియాకు వివరాలిచ్చే సమయంలో కచ్చితత్వం ఉండేటట్లు ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు.

ఈ మీడియా విచారణలవల్ల బాధితుడు లేదా ఫిర్యాది దారుడి గోప్యతకు భంగం కలిగిస్తాయని బెంచ్ వ్యాఖ్యలు చేసింది. ఒకవేళ బాధితులు మైనర్ అయినా నిందితులు మైనర్ అయినా మరింత ఆందోళన కలిగించే వాతావరణం అలుముకుంటుందన్నారు. కేసు విచారణపూర్తి అయి తీర్పువెలువరించేంత వరకూ నిందితుడికి ఉన్న హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.



# ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తారా?

## మమతా బెనర్జీకి శ్రీలంక అధ్యక్షుడి ఆసక్తికర ప్రశ్న

**దుబాయి, సెప్టెంబరు 13:** విదేశీ పర్య టనలో ఉన్న బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకరినొకరు పలకరించుకుని పలు అంశాలపై కొద్దినిమిషాలపాటు చర్చలుజరిపారు. ఈసందర్భంగానే విక్రమ్‌సింఘే మమతా బెనర్జీని ఆసక్తికరమైన ప్రశ్న వేసారు. ప్రతిపక్ష కూటమి ఇండియాకు మీరు నాయకత్వం వహిస్తారా అని ప్రశ్నించడంతో మమతా కూడా ఎక్కడా తొణక్కుండా సమాధానం ఇచ్చారు. ఈ అంశం ప్రజలపై ఆధారపడి ఉంటుందని బెనర్జీ స్పందించారు. ప్రతిపక్షం కూడా ఇపుడు అధికారంలోకి వచ్చే సామర్థ్యంతో ఉందని ఆమె వెల్లడించారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ 12 రోజులపాటు దుబాయి, స్పెయిన్ దేశాల్లో పర్యటనకు బయలుదేరారు. మ్యాడ్రిడ్‌కు వెళుతుండగానే ఆమె ఈలోపు దుబాయిలో ఆగారు. దుబాయి ఎయిర్‌పోర్టులోనే ఆమె శ్రీలంక అధ్యక్షుడిని కలిసారు. నవంబరులో కోల్‌కత్తాలోజరిగే ఇన్వెస్టర్ల బిజినెస్ సదస్సుకు రావాలని ఆహ్వానించారు. ఈసందర్భంగానే మమతా విక్రమ్‌సింఘేకు తాను సొంతంగా వేసిన పెయింటింగ్స్‌ను బహూకరించారు. నన్ను చూడగానే ఆయన దగ్గరికి వచ్చి సాదరంగా పలకరించారని మమతా గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడువిక్రమ్‌సింగే కూడా మమతా బెనర్జీని శ్రీలంకకు రావాలని ఆహ్వానించారు.



# భూమిని పోలిన మరో గ్రహంపై జీవం ఉనికి

## కీలక ఆధారం గుర్తించామన్న నాసా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** అంతరిక్షంలో భూమిని పోలిన గ్రహాలను, వాటిపై జీవం ఉనికికి సంబంధించిన పరిశోధనలు కీలకమైన విషయాన్ని గుర్తించినట్లు నాసా తాజాగా ప్రకటించింది. మన సౌర కుటుంబానికి ఆవల సుదూరంలో భూమిని పోలిన గ్రహాన్ని గుర్తించామని, దానిపై సముద్రం ఆనవాళ్లు కనిపించాయని చెప్పింది. భూమితో పోలిస్తే ఈ గ్రహం దాదాపు 8.6 రెట్లు పెద్దగా ఉంటుందని తెలిపింది. ఈ కొత్త గ్రహాన్ని నాసా శాస్త్రవేత్తలు కె2,18బిగా వ్యవహరిస్తున్నారు. ఇది భూమికి దాదాపు 120 కాంతి సంవత్సరాల దూరంలో, కె2, 18 అనే శీతల మరుగుజ్జు నక్షత్రం కక్ష్యలో తిరుగుతోందని వివరించారు. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ సాయంతోనే కె2, 18 బి గ్రహాన్ని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ గ్రహంపై మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికిని గుర్తించినట్లు వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలు, మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికి ఆధారంగా ఈ గ్రహం ఉపరితలం కింద మహా సముద్రం ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు, జీవం ఉన్న చోట మాత్రమే ఉత్పన్నమయ్యే డిమెథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లను కూడా ఈ గ్రహంపై గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య!

**జైపూర్, సెప్టెంబరు 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలకు తెరపడడంలేదు. తాజాగా మరో విద్యార్థిని ఉసురు తీసుకుంది. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 25కు పెరిగింది. నీట్ కోసం శిక్షణ తీసుకుంటున్న 16 ఏళ్ల బాలిక తాజాగా ఉరివేసుకుంది. రాంచీకి చెందిన బాధిత విద్యార్థిని నగరంలోని బ్లేజ్ హాస్టల్‌లో ఉంటూ నీట్‌కు శిక్షణ పొందుతోంది. రాజస్థాన్ పోలీసులు చెబుతున్న దానిని బట్టి 2022లో 15 మంది, 2019లో 18 మంది, 2018లో 20 మంది, 2017లో ఏడుగురు, 2016లో 17 మంది, 2015లో 18 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే కరోనా కారణంగా కోచింగ్ సెంటర్లు మూతపడడంతో 2020, 21, ఒక్క విద్యార్థి కూడా ఆత్మహత్య చేసుకోలేదు. జెఇఇ, నీట్‌కు శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఒత్తిడి కారణంగానే ప్రాణాలు తీసుకుంటున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో హాస్టల్ రూములు, విద్యార్థులు ఉండే పేయింగ్ గెస్ట్ నివాసాల్లో సీలింగ్ ఫ్యాన్లను తొలగించాలని ఆదేశించారు. ఆత్మహత్యల నివారణకు విద్యార్థులకు మానసిక ఆలంబన, భద్రత కల్పించాలని కూడా కోటా జిల్లా కలెక్టర్ఓం ప్రకాశ్ బంకర్ ఆదేశించారు. కోటాలో విద్యార్థుల మరణాలు ఆపేందుకు ప్రతిపాదనలు సూచించాలని రాజస్థాన్ హైకోర్టు ప్రభుత్వాన్ని కోరింది. విద్యార్థుల మానసిక కౌన్సిలింగ్‌పై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను కోర్టు నొక్కి చెప్పింది. కోచింగ్ సెంటర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రాజస్థాన్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ బిల్లు 2023ని ప్రవేశపెట్టడాన్ని పరిశీలిస్తోంది.



# పార్లమెంటు సిబ్బందికి డ్రెస్ కోడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** లోక్‌సభ, రాజ్యసభ సిబ్బంది ఇకపై కొత్త యూనిఫాంలో కనిపించబోతున్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సిబ్బంది కొత్త డ్రెస్‌కోడ్‌తో దర్శనమివ్వబోతున్నారు. చాంబర్ అటెండెంట్స్, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్ సహా అందరూ సరికొత్త యూనిఫాం ధరించనున్నారు. సిబ్బంది ధర్శించే యూనిఫాంకు 'ఇండియన్' టచ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఇది కాషాయీకరణలో భాగమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బంది ధరించే నెహ్రూ జాకెట్, ఖాకీ ప్యాంట్లను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) రూపొందించింది. ఉద్యోగులు బంద్‌గాల సూట్‌కు బదులుగా ఎరుపు, నీలం రంగు కలగలిసిన మెజెంటా లేదంటే ముదురు గులాజీ రంగు నెహ్రూ జాకెట్ ధరిస్తారు. వారి చొక్కాలపై కమలం పువ్వును డిజైన్ చేశారు. ఇప్పుడిదే విమర్శలకు కారణమైంది. రెండు సభల్లోని మార్షల్స్ దుస్తులు కూడా మారాయి. వారు ఇకపై మణిపురి తలపాగాలను ధరిస్తారు. పార్లమెంట్ భవనంలోని సెక్యూరిటీ సిబ్బంది సఫారీ సూట్‌కు బదులుగా మిలటరీ దుస్తులను తలపించేలా కామోఫ్లేగ్ డ్రెస్ ధరిస్తారు. కాగా ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల ఎజెండా మాత్రం ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ సమావేశాల్లోనే దేశం పేరును భారత్‌గా మార్చే ప్రతిపాదన తీసుకొస్తారని సమాచారం.

## జి20 సెక్రటేరియట్‌కు ప్రధాని ఆకస్మిక పర్యటన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రధాని నరేంద్రమోడీ సుష్మాస్వరాజ్ భవన్‌లోని జి20 సెక్రటేరియట్‌లో ఆకస్మికంగా పర్యటించారు. ఆయనతో పాటు విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ కూడా పాల్గొన్నారు. భారత్ నేతృత్వంలో జి20 సదస్సు విజయవంతంగా ముగిసింది. అందుకు జి20 సెక్రటేరియట్‌లో ఉన్న విదేశాంగ మంత్రిత్వశాఖలోని అధికారుల కృషి ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ సెక్రటేరియట్‌ను సందర్శించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులను పలకరించారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు శ్రమించిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జి20 సదస్సుకు సంబంధించి తమ అనుభవాలను కూడా పంచుకున్నారు. అంతేకాకుండా అన్ని స్థాయిల్లోని సిబ్బందితో మోడీ సంభాషించారు. ఇదిలా ఉండగా జి20 సదస్సును విజయవంతం చేసేందుకు విదేశీ మంత్రిత్వశాఖ నుంచి 114 మంది అధికారులను ఇందులో చేర్చారు. ఈ బృందానికి షెర్పా అమితాబ్ కాంత్, ప్రధాన సమన్వయకర్త హర్ష్ ష్రింగ్లా మార్గదర్శకత్వం వహించారు. దాదాపు 200 గంటలపాటు నిరంతర చర్చలు, 300 ద్వైపాక్షిక సమావేశాలు దౌత్యవేత్తల బృందం నిర్వహించింది.

# మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ

## రూ.7210 కోట్లతో ఇ కోర్టు ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్రసదస్సును విజయవంతంచేసినందుకుగాను యావత్‌దేశప్రజలతరపునప్రధానమంత్రి నరేంద్రమోడీకి అభినందనలు తెలుపుతూ చేసిన తీర్మానానికి బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రూ.7210 కోట్లతో ఈ-కోర్టుప్రాజెక్టు-3, కొత్తగా 75 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పలు నిర్ణయాలను కేబినెట్ ఆమోదించింది. కేంద్ర సమాచార మంత్రి అనురాగ్ ఠాకూర్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలిపారు. 7210 కోట్లతో ఈకోర్ట్స్ మిషన్ మోడ్ ప్రాజెక్టుమూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవ్యవస్థలో మరింత పారదర్శకత, కాగిత రహిత కార్యకలాపాలకోసం రూపొందించిన ఈకోర్టులను వచ్చే నాలుగేళ్లలో అమలుచేస్తామని పేర్కొంది. ఈ ఫైలింగ్, ఈపేమెంట్ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉండే కోర్టు కాంప్లెక్స్‌ల్లో 4400 ఈ సర్వీసు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వీటితోపాటు 1650 కోట్లరూపాయలతో మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఉజ్వల యోజనకు అదనంగా మూడేళ్లలో వీటిని పంపిణీచేస్తామని తెలిపింది,. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవార ంజరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది, జి20లో ఆఫ్రికన్ యూనియన్ చేరిక, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయెన్స్ ఏర్పాటు వంటి ప్రధానిమోడీప్రతిపాదించిన అంశాలపై ఏకాభిప్రాయం తీసుకురావడం దేశం మొత్తానికి ఎంతో గర్వకారణమని కేబినెట్‌ప్రశంసించింది. ఇలా జి20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించినందుకుగాను ప్రధానిని కేబినెట్ సభ్యులు మొత్తంగా అభినందనలతో ముంచెత్తారు. కాగా ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ప్రతిపాదించగా కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే సైప్రస్ కేంద్రంగా ఉన్న ఔషధ ఉత్పత్తి కంపెనీ బెరహ్యాండా భారత్‌కు చెందిన సువెన్ ఫార్మాలో 9589 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ముందుకురావడంతో కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.




# ఆజమ్‌ఖాన్ ఆస్తులపై ఐటి దాడులు

**నోయిడా, సెప్టెంబరు 13:** సమాజ్‌వాదిపార్టీ నాయకులు మాజీ ఎంపి ఆజమ్‌ఖాన్‌కు సంబంధించిన 30 స్థిరాస్థులపై ఆదాయపు పన్నుశాఖ బుధవారం దాడులునిర్వహించింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ప్రాంతాల్లో ఈ 30 ఆస్తులున్నట్లు ఐటిశాఖ గుర్తించింది. ఈ దాడులన్నీ కూడా ప్రత్యేకించి అజమ్‌ఖాన్ స్థాపించిన ఆల్‌జవ్‌హార్ ట్రస్టుకు సంబంధించినవే ఉన్నాయి. పాత లక్నో ప్రాంతంలోని విభిన్న ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటిశాఖ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. మీరట్, రామ్‌పూర్, లక్నో, సహరాన్‌పూర్, ఘజియా బాద్ లలో ఈ దాడులు నిర్వహించారు. ప్రత్యేకించి పన్ను ఎగవేతలకు సంబంధించి మాత్రమే ఈ ఆదాయపు పన్నుశాఖ ఈ సోదాలుచేపట్టింది. వీటితోపాటే పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లోకూడా ఆజమ్‌ఖాన్‌కు ఉన్న ఆస్తులపైనా సోదాలు నిర్వహించింది. ఖాన్ కుటుంబం నిర్వహిస్తున్న కొన్ని ట్రస్టులపైనే ఐటిశాఖ దృష్టిపెట్టింది. రామ్‌పూర్‌సదర్ నియోజకవర్గం నుంచి ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర అసెంబ్లీ సెక్రటేరియట్ అంతకుముందు ఖాన్‌పై అనర్హత వేటు వేసింది. విద్వేషప్రసంగాల కేసుకు సంబంధించి ఆజమ్‌ఖాన్‌కు మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఆయనపై అనర్హత వేటు వేసింది. రామ్‌పూర్‌లో నియమించిన అధికారులపై తీవ్రస్థాయి ఆరోపణలుచేయడంతో 2019 ఏప్రిల్‌లో ఆయనపై కేసులునమోదుచేసారు. ప్రధానిమోడీ, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్‌లపై ఎన్నికల సమయంలో విద్వేష ప్రసంగాలుచేసారు. 2019 ఎన్నికల్లో ఉద్రేకభరిత ప్రసంగాలు చేసినందుకు ఆయనపూఐ కేసులునమోదయ్యాయి. మిలక్ కోటావాలి ప్రాంతంలో చేసిన ప్రసంగాలపై కేసులు నమోదుచేసారు. అలాగే 2022 మేనెలలో అలహాబాద్‌హైకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసింది. వక్ఫ్‌బోర్డు భూములను అక్రమంగా పొందారన్న అభియోగాలపైనే ఆయనకు బెయిల్ ఇచ్చింది. 1980 అసెంబ్లీఎన్నికల్లో జనతాపార్టీ ఎస్ టికెట్‌పై రామ్‌పూర్ స్థానం నుంచి ఎన్నికై తన రాజకీయ కెరీర్‌నుప్రారంభించారు. అఃలేష్ యాదవ్, ములాయం సింగ్‌కేబినెట్‌లలో మంత్రిగా పనిచేసారు.



# మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్

**చెన్నై, సెప్టెంబరు 13:** తమిళనాడులో మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న పథకాలకు తోడు మహిళలకు ఊరటనిచ్చే మరో కీలక పథకాన్ని ప్రారంభించేందుకు స్టాలిన్ ప్రభుత్వం సిద్ధమైంది. డిఎంకె సిద్ధాంతమైన సామాజిక న్యాయాన్ని చేతల్లో అమలు చేస్తూ ఇంటికి దీపమైన మహిళలకు కనీస ఆదాయాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించబోతోంది. అదీ పార్టీ వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి అయిన సెప్టెంబరు 15న ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి డిఎంకె వ్యవస్థాపకుడు సిఎన్ అన్నాదురై జయంతి రోజైన సెప్టెంబరు 15న సిఎం ఎంకె స్టాలిన్ కలైంజర్ మగళిర్ ఉరిమై తొగై (మహిళల ప్రాథమిక ఆదాయం) పేరుతో ఓ పథకాన్ని ప్రారంభించబోతున్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అర్హులైన 1.06 కోట్ల మంది మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు లభించబోతున్నాయి. స్టయిఫండ్ రూపంలో చెల్లించేందుకు స్టాలిన్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ పథకం పేదరికాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని పెంచడానికి ఓ సాధనం అవుతుందని భావిస్తున్నారు. కాంచీపురంలో జరిగిన ఈ ప్రయోగం డిఎంకెకు ఉన్న చారిత్రక నిబద్ధతను చెప్పడానికి ఓ సందర్భమన్నారు.

# వియత్నాం అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం - 54 మంది సజీవ దహనం

**హనోయ్, సెప్టెంబరు 13:** వియత్నాంలో ఓ అపార్ట్‌మెంట్ భవనంలో అర్ధరాత్రి వేళ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి 50 మందికిపైగా సజీవదహనమయ్యారు. డజన్లకొద్దీ గాయపడ్డారు. అత్యంత భయంకరమైన ఈ దుర్ఘటన వియత్నాం రాజధాని హనోయిలో చోటుచేసుకుంది. మంటల్లో కాలిపోతున్న బాధితుల ఆర్తనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం అట్టుడికిపోయింది. అర్ధరాత్రి వేళ కొంతమంది నిద్రలో ఉండగా మరి కొందరు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే తొమ్మిదంతస్తుల భవనం మంటల్లో కాలిపోయింది. పదంతస్తుల భవనం పార్కింగ్ ఫ్లోర్‌లో మొదట మంటలు చెలరేగాయి. అక్కడ నుంచి పై నున్న 9 అంతస్తులకు ఇవి వ్యాపించాయి. రాత్రి సమయం కావడంతో ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉన్నారు. ఆ భవనంలో మొత్తం 45 కుటుంబాలకు చెందిన 150 మంది వరకు నివాసం ఉంటున్నారు. ఇరుకైన ప్రదేశంలో భవనం ఉండటం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మంటల్లో చిక్కుకున్న చాలా మంది బయటపడలేక సజీవదహనమయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించగా ఇప్పటివరకు 54 మంది చనిపోయినట్లు అధికారిక న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. వీరిలో కనీసం ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలిపాయి. ప్రమాదం రాత్రి సమయంలో జరగడం వల్ల ప్రాణనష్టం అధికంగా ఉంది. కాగా ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. తొలుత పార్కింగ్ ఫ్లోర్‌లో మంటలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బాధితుల హాహాకారాలతో ఆ ప్రాంతం భీతావహంగా మారింది. మొత్తం 74 మందిని రిస్క్యూ సిబ్బంది రక్షించారు. ప్రమాదస్థలికి సమీపంలో ఉన్న ఓ మహిళ మాట్లాడుతూ సాయం కోసం బాధితులు కేకలు వేశారు కానీ మేము ఎక్కువ మంది రక్షించలేకపోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ ఇరుకైన స్థలంలో ఉందని, తప్పించుకోవడానికి బాధితులకు అవకాశం లేకపోయిందన్నారు. అపార్ట్‌మెంట్ భవనంలో చుట్టూ ఇనుపగ్రిల్స్ ఉన్న చిన్న చిన్న బాల్కనీలతో పాటు ఒకే ఒక నిష్క్రమణ ద్వారం ఉందని, కనీసం బయట ఎమర్జెన్సీ మెట్టు కూడా లేవని అధికారులు పేర్కొన్నారు.



# కేరళలో 'బంగ్లాదేశ్ వేరియంట్' కలవరం స్కూళ్లు, బ్యాంకుల మూసివేత

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** అత్యంత ప్రమాదకర నిఫా వైరస్ వెలుగు చూడడంతో కేరళ మరోసారి అప్రమత్తమైంది. ఇప్పటికే ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో వైరస్ కట్టడి చర్యలకు ఉపక్రమించిన అధికారులు, 7 గ్రామాలకు కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ముందు జాగ్రత్తగా అక్కడి బ్యాంకులు, పాఠశాలలతో పాటు ఇతర విద్యాసంస్థలను మూసివేశారు. ప్రస్తుతం వెలుగు చూసిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్ అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మరణాల రేటు అధికంగా ఉండే ఈ వైరస్ నిర్ధారణను వేగవంతంగా చేపట్టేందుకుగాను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నిపుణులు కేరళకు బయలుదేరారు. కోజికోడ్‌లోని మెడికల్ కాలేజీలో మొబైల్ క్యాంపును ఏర్పాటు చేసి పరీక్షలు చేయనున్నట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరితోపాటు చెన్నైలోని ఐసిఎంఆర్ ఎపిడమిక్ బృందాలు కూడా అక్కడికి చేరకొని సర్వే నిర్వహిస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో నిఫా కేసులు వెలుగు చూడడంపై ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీనాజార్జ్ స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం బయటపడిన నిఫా కేసు బంగ్లాదేశ్ వేరియంట్ అని పేర్కొన్నారు. ఇది మనుషుల మధ్య వ్యాపించగలదని, వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు అధికమని చెప్పారు. ఇప్పటి వరకు నాలుగు కేసులు వెలుగు చూడగా, అందులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో బాధితులకు సన్నిహితంగా మెలిగిన 130 మందిని గుర్తించి పరీక్షించినట్లు సమాచారం. మెదడును అత్యంత తీవ్రంగా దెబ్బతీసే నిఫా వైరస్‌ను 1999లో తొలిసారి గుర్తించారు. మలేసియా, సింగపూర్‌లోని పందుల పెంపకందారుల్లో ఈ ఇన్‌ఫెక్షన్‌ను కనుగొన్నారు. కేరళలో ఈ వైరస్ 2018లో తొలిసారి వెలుగు చూసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు వ్యాప్తిలోకి వచ్చింది. 23 మందికి వైరస్ నిర్ధారణ కాగా అందులో 21 మంది ప్రాణాలు కోల్పోయారంటే అదెంతో ప్రాణాంతకమో అర్థం చేసుకోవచ్చు. 2019, 2021ల్లోనూ ఇద్దరు బాధితులు మరణించారు. మరోవైపు నిఫా వైరస్‌కు ప్రత్యేకమైన టీకాలు, చికిత్స లేకపోవడం భయాలను మరింత పెంచుతున్నాయి. కొవిడ్‌తో పోలిస్తే నిఫా వైరస్ అత్యంత ప్రమాదకరమైంది.

# పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టడంపై కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** రోజురోజుకి సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతోంది. ఓవైపు టెక్నాలజీ అభివృద్ధి అవుతున్నా, మరోవైపు మనుషుల్లో బద్ధకం కూడా పెరిగిపోతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా ఫుడ్ డెలివరి చేసే యాప్‌లు వచ్చాక చాలామంది ఆహార అలవాట్లలో మార్పులు వచ్చేశాయి. కొంతమందైతే వండుకోవడమే మానేశారు. అలాగే ఇంట్లో ఉండే పెద్దలే కాదు, చివరికి వారి పిల్లలకు కూడా బయట నుంచి తెప్పించిన ఫుడ్‌నే పెడుతున్నారు. అయితే బయటి ఫుడ్ తినడంపై తాజాగా కేరళ హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలుచేసింది. ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఇంట్లోనే వండి పెట్టాలని సూచనలు చేసింది. స్విగ్గీ, జోమాటో లాంటి వాటి నుంచి ఆర్డర్ చేసే బదులుగా, తల్లి వండిన రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు తినిపించాలని తెలిపింది. అలాగే పిల్లలకు స్వేచ్ఛను కూడా ఇవ్వాలంటూ వ్యాఖ్యానించింది. ఖాళీ సమయంలో క్రికెట్, ఫుట్‌బాల్, లేదా వారు ఇష్టపడే క్రీడలను ఆడనివ్వడం అని కోరింది. అలాగే వారు ఇంటికి వచ్చినప్పుడు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసే ఫుడ్‌కు బదులుగా తల్లి వండిన ఆహారాన్ని పెట్టండని పేర్కొంది. అంతేకాకుండా భావితరాలదే భవిష్యత్తు అని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంట తింటేనే బాగుంటుందని చెప్పింది. ఇక యువతరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలా లేదా అన్న అంశాన్ని తల్లిదండ్రుల విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పింది. ఇప్పుడు కేరళ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది. ఇదిలా ఉండగా, మరోవైపు కేరళ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆలోచించాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. బయటి ఫుడ్ ఎంతవరకు మంచిదో తెలియదని చెబుతున్నారు.

# అక్రమ అరెస్టుపై నిరంతర పోరాటం



చనుబండ(చాట్రాయి), సెప్టెంబర్13, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరంతరం పోరాటం చేస్తామని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం చనుబండ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ను అమానుష,అరాచక రీతిలో అవినీతి జరగని ఒక స్కీమ్ ని స్కాం గా చిత్రీకరించి కేసు బనాయించి అరెస్ట్ చేసిన తీరు అప్రజాస్వామికం అని మండిపడ్డారు. రాజకీయ కక్ష తో కుట్రపూరితంగా చంద్రబాబు ను అరెస్ట్ చేశారని మోరంపూడి ఆరోపించారు. జగన్ రెడ్డి 31 కేసుల్లో నిందితుడిగా వుండి 16 నెలలు జైలు చేసిన జగన్ రాష్ట్రంలో నాయకులందరినీ జైలు కు పంపాలని ఆలోచన చేస్తున్నట్లు ఉందని మోరంపూడి దుయ్యబట్టారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి కి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పరసా శ్రీను, శెట్టి నాగరాజు, ఫిరంగి పుల్లయ్య, మొద్దు శీను, విస్సం పల్లి ప్రసాద్, తేనేటి రాజేంద్ర, రసూల్, చేకు పరమేష్, ధర్మరాజుల వాసు, చంటిబాబు, బజ్జూరి రాజా, మిద్దె చెన్నారావు, కుషూ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



## పాలకొల్లు లో ముమ్మరంగా నిరాహార దీక్షలు

### భారీగా పాల్గొన్న కార్యకర్తలు




ప్రభాతవార్త పాలకొల్లు : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గాంధీ బొమ్మలు సెంటర్లో ఎమ్మెల్సీ అంగర రామమోహన్,డా. నిమ్మల రామానాయుడు పీతల సుజాత తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి బాబు తో మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకొల్లు నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుండి బయటకి వచ్చేంతవరకు కూడా తెలుగుదేశంపార్టీ శ్రేణులంతా అండగా తోడుగా ఉంటాయన్నారు. తాలిబన్లను మించి, హిట్లర్ని మించి, ముషారఫ్ ని మించిన నిరంకుశ పాలన ఈరోజు ఈ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నాడు.అక్రమ అరెస్టుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలకు పిలుపునిచ్చాము. ఈ నిరసన దీక్షలతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటికిహా వెళ్లి చంద్రబాబు నాయుడుకి అండగా తోడుగా ఉండాలని చైతన్య కార్యక్రమాన్ని కూడా చేపట్టబోతున్న మన్నరు.

**ఎమ్మెల్యేబిరోడ్డుబిమీదబినడవకూడదా?**

శాంతియుతంగా జరుపుకొనే నిరసన కార్యక్రమాన్ని కూడా అడ్డగోలుగా ఈ ప్రభుత్వం అడ్డుకొంటుంది. వైసిపి నాయకులేమో నిన్న నరసరావుపేట బాణాసంచా కాల్చి పుట్టినరోజు వేడుకలు చేసుకున్నారు, కానీ తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం రోడ్డు మీద తిరగడానికి ఒప్పుకోవడం లేదు. ఒకే రాజ్యాంగంలో బ్రతికే ఇద్దరికీ రాజ్యాంగం ఒకే విధంగా వర్తించదా? నేను సింగిల్ గా నడుచుకుంటూ వెళ్తుంటే నన్ను అడ్డుకుంటున్నారు, ఆపుతున్నారు రేపు నేను హైకోర్టులో రిట్ వేస్తానని ఎమ్మెల్యే రామానాయుడు పోలీసులు తీరును తప్పు పట్టారు ఆయన ఇంటి నుండి నడిచి వెళుతుండగా పోలీసులు అడ్డుకోవడంతో నన్ను టచ్ చేయవద్దని ఎమ్మెల్యేగా ఎన్నో పనులు ఉంటాయని పోలీసులు తో అన్నారు 20 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు చేశామని కనీసం నిరాహార దీక్ష చేయడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం ఇప్పుడే చూస్తున్నామన్నారు.





## సీఎం జగన్ నిరంకుశ పాలనకు పోలీసులు సహకరించడం బాధాకరం : టిడిపి నేత బడేటి విమర్శ



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు కొంతమంది పోలీసులు నిస్సిగ్గుగా సహకరించటం బాధాకరమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబును జైలు పాలు చేసి వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కంటున్న కలలు జరగదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. బుధవారం ఏలూరు వసంత మహల్ సెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏలూరు నియోజవర్గ టిడిపి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మాగంటి బాబుతో కలిసి బడేటి రాధాకృష్ణయ్య శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కొద్దిసేపు దీక్షలు కొనసాగిన తర్వాత పోలీసులు అడ్డుకుని శిబిరాన్ని తొలగించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, సీఎం జగన్ కక్ష సాధింపు చర్యలపై నిప్పులు చెరిగారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని, ముమ్మాటికీ ఇది కక్ష సాధింపేనని ఆరోపించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లిపోయాయని, అన్ని వర్గాలు పళ్ళ బిగువున కోపాన్ని అదిమి పెట్టుకుని ఎన్నికల్లో జగన్ ని ఇంటికి పంపుదామని ఎదురుచూస్తున్నారని బడేటి చంటి విమర్శించారు. వైసిపి ప్రభుత్వం చేయించుకున్న సర్వేలన్నింటిలో అపజయం తప్పదని తేలిపోవడంతో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టారని, అవి కూడా విఫలం అయ్యాయని ఆయన ఆరోపించారు. చివరకు ప్రతిపక్ష నేతలను అక్రమంగా కేసుల్లో ఇరికించి తన పబ్బం గడుపుకోవాలని సీఎం జగన్ భావిస్తున్నారని, ఆయన ఆటలు సాగే పరిస్థితి లేదని గుర్తించాలన్నారు. ముందస్తు కుట్ర ప్రకారమే టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి అన్యాయంగా అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయపరంగా ఎదుర్కొని విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమాలు జరగలేదని అప్పట్లో పని చేసిన అధికారులు చెబుతున్నా రాక్షస ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుపై కుట్రపూరితంగా బనాయించిన అక్రమ కేసులు, అరెస్టు వ్యవహారాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి వారిని చైతన్యపరచి ప్రభుత్వ తీరును ఎండగడతామని బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్లు, డివిజన్ ఇంచార్జ్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా వసంత మహల్ సెంటర్లో చేపట్టిన నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేయడంతో అక్కడి నుండి చంటి తమ కార్యకర్తలతో చేపల తూము సెంటర్లో నిరసన దీక్ష శిబిరం కొనసాగించారు.

## చంద్రబాబును జైలుకు పంపాలనే జగన్ కుట్ర



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త** : దేశంలోనే కాకుండా ప్రపంచస్థాయిలో చంద్రబాబు నాయుడు ఎంతో మంచి పేరు తెచ్చుకుని రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే సీఎం జగన్ దురుద్దేశ్యంతో తనలాగానే చంద్రబాబు కూడా జైలుకు వెళ్ళారని చెప్పడానికే కుట్ర పన్ని చంద్రబాబును జైలుకు పంపించారని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ విమర్శించారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. 31మంది ఎం.పీలు, 151మంది ఎమ్మెల్యేలు జగన్‌కు ఉన్నా రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురాలేకపోయారని దుయ్యబట్టారు. చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినా ఆయన ఆణిముత్యంలాగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్‌చంద్రశేషు, నాయకులు బొమ్మాజీ అనిల్, సొంగా రోషన్‌కుమార్, ఆకుమర్తి రామారావు మాట్లాడారు. చంద్రబాబుపై జగన్ పెట్టిన కేసులు ఉండవని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ రాష్ట్రంలో ఘన విజయం సాధించి తిరిగి చంద్రబాబే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# వేగంగా పోలవరం.... జల విద్యుత్ కేంద్రం పనులు

- పరిశీలించిన జెన్ కో ఎం డీ చక్రధర్ బాబు
- జరుగుతున్న పనులపట్ల సంతృప్తి
- నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచన



పోలవరం, సెప్టెంబర్ 13: ప్రభాతవార్త : పోలవరం జల విద్యుత్ కేంద్రాన్ని ఏ పీ జెన్ కో మేనేజింగ్ డైరెక్టర్ కె వి ఎన్ చక్రధర బాబు బుధవారం సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి జెన్ కో, జలవనరుల శాఖ, మేఘా ఇంజనీరింగ్ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులోగా పోలవరం జల విద్యుత్ కేంద్ర నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఉదయం పోలవరం ప్రాజెక్ట్ చేరుకున్న చక్రధరబాబు పోలవరం స్పిల్ వే, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ లను పరిశీలించారు. ఆ తరువాత ఫెర్రెల్స్ తయారు చేసే ప్రాంతం పరిశీలించి అవి తయారు చేసేవిధానాన్ని గమనించారు. ఆ తరువాత పోలవరం జల విద్యుత్ కేంద్రం ఎగువ ప్రాంతం నుంచి నిర్మాణాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి జల విద్యుత్ కేంద్రం టన్నెల్స్ నుంచి ప్రయాణించి దిగువ ప్రాంతానికి చేరుకొని కోన్, డ్రాఫ్ట్ ట్యూబ్లు ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నుంచి క్రేన్ బాస్కెట్ లో పోలవరం జల విద్యుత్ కేంద్రం శిఖరాగ్రానికి వెళ్లి పనులను విహంగ వీక్షణం చేశారు. టైల్ రైజ్ ఛానల్ ను కూడా ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి పోలవరం జల విద్యుత్ కేంద్రం లో జెన్ కో కోసం నిర్మిస్తున్న కార్యాలయం వద్దకు వెళ్లి మొక్కలు నాటారు. అనంతరం జెన్ కో, ఎం ఈ ఐ ఎల్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు జరుగుతున్నాయని, ఇక నుంచి కూడా అలానే ఒక ప్రణాళిక ప్రకారం పనులు చేసి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి జెన్ కో, ముఖ్యంగా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి అయ్యి ఉత్పాదన ప్రారంభం అయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరుతుందని, పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి అవసరమైన మేర విద్యుత్ సరఫరా చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్ కో హైడెల్ డైరెక్టర్ ఎం వీ వీ సత్యనారాయణ, హైడల్ ప్రాజెక్ట్స్ సి ఈ ఎం సూరజ్ కుమార్, సివిల్ విభాగం సి ఈ వై కోటేశ్వర రావు, సి ఈ డిజైన్స్ ఎం రవీంద్ర రెడ్డి, హెచ్ పీ సి ఎస్ ఈ కే చంద్ర శేఖర్, ఎస్ ఈ సివిల్ డి. బాబు రావు, , పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ కే. నరసింహ మూర్తి, ఎం ఈ ఐ ఎల్ వైస్ ప్రెసిడెంట్ రంగరాజన్, జనరల్ మేనేజర్ శంకర్, డి జి ఎం క్రాంతి, ఏ జి ఎం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో యువతి మృతి



తణుకు తాడేపల్లిగూడెం రోడ్లో పెంటపాడు మండలం లో పెంటపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికి అక్కడే చనిపోయారు. ప్రభాతవార్త పెంటపాడు

## మద్ది ఆలయం వద్ద అభివృద్ధి కార్యక్రమాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రముఖ దేవాలయంగా విరాజిల్లుతున్న మండలంలోని గుర్వాయిగూడెంలోని స్వయంభు శ్రీమద్ది ఆంజనేయస్వామివారి దేవస్థానంలో ప్రస్తుత ధర్మకర్తల మండలి వారి పదవీ కాలంలో ఆలయం వద్ద గత రెండేళ్ల కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆలయ ధర్మకర్తల మ ండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. దేవాలయ నిధులతో రూ. 1.20కోట్లతో భక్తుల సౌకర్యార్థం శ్రీరామ సదనం భవన నిర్మాణానికి ఈ నెల 9వ తేదిన శంకుస్థాపన చేశామన్నారు. తమ సొంత నిధులు రూ.20లక్షలతో ఆలయం వద్ద షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేశామన్నారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం గతంలో ఉన్న సౌకర్యాలకు తోడుగా అదనంగా మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. నక్షత్ర వనం, రాశివనం ఏర్పాటు చేసి భక్తులు నక్షత్ర రాశిలను ఆధారంగా జపించవలసిన శ్లోకాలు, చేయవలసిన ప్రదక్షిణల సంఖ్య తెలియపర్చడానికి బోర్డులను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం కేంద్రం కౌంటర్, ఏర్పాటు చేయడం వల్ల ఆలయానికి వచ్చిన భక్తులు వారికి కావలసిన సమాచారాన్ని పొందడం జరుగుతుందన్నారు. రాజగోపురం వద్ద, ప్రాకార మండపం వద్ద స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు, వెంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భద్రత నిమిత్తం మండపం చుట్టూ స్టీల్ రెయిలింగ్, గేట్లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ సమయం నిర్ణయించి, పరిమితి లేకుండా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆలయ ముఖద్వారం వద్ద బస్ షెల్టర్‌ను ఆధునీకరణ చేసి, సిమ్మెంట్ బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల్లో భక్తిభావం పెంపొందించే విధంగా దేవాలయం తెరిచిన సమయం నుంచి మూసివేసే వరకు శ్రీఆంజనేయం ప్రసన్నాంజనేయం ఉచ్ఛారణతో ఆలయం వద్ద నుంచి ముఖద్వారం వరకు సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. దేవాలయం భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల సంఖ్య 16 నుంచి 32కు పెంచడమైందన్నారు. వాహన క్రమబద్దీకరణ, భద్రతకు పగటి సమయంలో ఇద్దరు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేశామన్నారు. దేవాలయం వద్ద తెలుగుదనం ఉట్టిపడేలా గోడలపై చిత్రీకరణ, ద్వారాల వద్ద వివిధ ఆకృతులతో ముగ్గులు, నేల చల్లదనానికి తెలుపు రంగు ఏర్పాటు చేశామని చైర్‌పర్సన్ సరిత విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. అన్నప్రసాద వితరణ కేంద్రం, స్టోర్ రూమ్ మధ్య గల ప్రదేశాల్లో షెడ్‌ను ఏర్పాటు చేశామన్నరు. లడ్డూ, పులిహోర ప్రసాదాల పోటు వద్ద బ్రాయిలర్ షెడ్‌ను ఏర్పాటు చేశామన్నారు. వేద పండితులకు ఆసనాలు ఏర్పాటు, నిత్యపారాయణ నిర్వహించే విధ:గా చేశామన్నారు. ధర్మకర్తల మండలి వారి సూచన మేరకు హనుమజ్జయంతి, పవిత్రోత్సవాలు, కార్తీక మాసోత్సవాలు తదితర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. ఆలయం వద్ద మెరుగైన విద్యుత్‌సరఫరా నిమిత్తం ఎలక్ట్రో మీటరు ఏర్పాటు చేశామన్నారు. తన సొంత నిధులతో చైర్‌పర్సన్ చాంబర్‌లో ఫర్నీచరు, ఏసీ సమకూర్చడం జరిగిందన్నారు. తన పదవీ కాలంలో ఆలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాల కల్పనలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవాలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు పూర్తి సహకారం అందించారని, వారందరికీ తాను ప్రత్యేక కృతజ్ఞతాభినవందనలు అందిస్తున్నానని చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

# కే గోకవరం పిహెచ్సిలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం



లింగపాలెం ప్రభాకర్ సెప్టెంబర్ 13... పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కె గోకవరం గ్రామపంచాయతీ సర్పంచ్ సిహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు బుధవారం గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భావ్ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కలుగజేయాలని ఆయన సూచించారు కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు అత్యధిక శ్రద్ధ కనబరుస్తున్నాయి అన్నారు ఉచిత వైద్య పరీక్షలు మందులు వైద్య సేవలు గ్రామీణ ప్రాంతంలో అందుబాటులో ఉన్నాయన్నారు కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి అబ్రార్ హుస్సేన్ ఆరోగ్య పరిరక్షకురాలు రాణి ,నాగేంద్ర, రాధా ,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు: వైసీపీ కన్వీనర్ పి.వి.ఎల్. నరసింహరాజు



కాళ్ల సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) : ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉండాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతున్నారని ఉండి నియోజకవర్గ వై. సి. పి. ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పి.వి.ఎల్. నరసింహారాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 30వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. ఈనెల 15వ తేదీ నుండి సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారన్నారు. ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వాటిని నమోదు చేసుకుని 30వ తేదీ అనంతరం వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందా విజయ రాజు, ఎం.పీ.పీ. పి .శిరీష విశ్వనాథరాజు, జడ్పిటీసి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, వైద్యాధికారులు గులాబీ రాజ్ కుమార్, సునీల్, వైసిపి మండల కన్వీనర్ గణేష్ రాంబాబు, ఎంపీటీసీ సత్యవతి, వీరమల్లు మోహనరావు (బోసు), గుండా సాయి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 16న ముఖ్యమంత్రి నిడదవోలు పర్యటన

## - ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు



నిడదవోలు సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 16వ తేదీ శనివారం నాడు నిడదవోలు పర్యటన దృష్ట్యా ఏర్పాట్లను ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు పర్యవేక్షిస్తున్నారు .తొలుత ఈనెల 14న ముఖ్యమంత్రి పర్యటిస్తారని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం పర్యటన కార్యక్రమాన్ని 16వ తేదీకి వాయిదా వేయడంతో స్థానిక బహిరంగ సభ జరిగే సభా వేదిక సెయింట్ ఆంబ్రోస్ హై స్కూల్ వద్ద సభా స్థలం తదితర ఏర్పాట్లను ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కాపు నేస్తం నాలుగో విడత నిధులను రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిడదవోలులో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభ రోడ్ షోలను జయప్రదం చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వం జగనన్న నాయకత్వంలో సంక్షేమ పథకాలకు చిరునామాగా మారిందని ప్రతి ఇంటికి నవరత్నాలు అందిస్తూ కాపు నేస్తం, చేయూత, ఆసరా, విద్యార్థులకు సైతం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరే విధంగా జన రంజికమైన పాలన అందిస్తున్న జగనన్నకు మనందరం తోడుగా ఉందామని ఆయన పర్యటనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పలు శాఖల అధికారులు ఏర్పాటులో నిమగ్నమయ్యారు .ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాట్రాయి ఇఓఆర్డి గా మురళీకృష్ణ

చాట్రాయి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఈఓఆర్డిగా మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గన్నవరం పంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న మురళీకృష్ణ పదోన్నతి పై చాట్రాయి ఇఓఆర్డిగా వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ చెప్పారు. మండలంలో అన్ని గ్రామాల సమస్యలు తెలుసుకుని బాధ్యతతో పని చేస్తానని మురళీకృష్ణ విలేకరులకు చెప్పారు.

# ఉసులుమర్రు నెం.53 అంగన్వాడి సెంటర్లో పోషణ మహోత్సవాలు



ప్రభాత వార్త పెరవలి మండలం : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కానూరు సెక్టార్ పరిధిలోని ఉసులుమర్రు నెం 53 అంగన్వాడి కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు గర్భవతులకు పిల్లలకు సంబంధించి తీసుకునే ఆహార నియమాలు ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పోషికాహార విలువలు గురించి అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి వివరించారు ఈ సమావేశానికి ఐసిడిఎస్ కానూరు సెక్టర్ సూపర్వైజర్ ఏ బాలసరస్వతి ఐటిసి ప్రీ స్కూల్ కోఆర్డినేటర్ స్వాతి జిఎంఎస్కె భాగ్యలక్ష్మి ఏఎన్ఎం అక్కమ్మ అంగన్వాడి టీచర్స్ కృష్ణవేణి సత్యవాణి ఆశ వర్కర్లు మరియు తల్లులు పాల్గొన్నారు

# వైకాపా ఐటీ విభాగ కమిటీ లో సెక్రటరీగా జిల్లా వాసికి అవకాశం



పెనుమంట్ర, సెప్టెంబర్-13, ప్రభాతవార్త: ఇరగవరం మండలం ఏలేటిపాడు గ్రామానికి చెందిన కొవ్వూరి బుల్లియ్య రెడ్డి (నాని రెడ్డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐటీ విభాగ కమిటీ లో సెక్రటరీగా నియమించారు. పార్టీ స్థాపించిన మొదటి నుంచే ఆయన విశేష సేవలందించారు. తనను గుర్తించి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , ఐటీ విభాగ అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి, పోసిమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో ఆయనకి వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పెన్షన్ దారులు

ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం ముక్కామల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్ దారులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి గండేపల్లి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో అర్హత కలిగి ఉండే ప్రతి ఫెన్సన్ దారులకు కచ్చితంగా అమలు చేయాలని నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ఆదేశించడం జరిగింది అని ఆ ప్రకారమే పార్టీలు కులాలు చూడకుండా ఆధార్ కార్డు పరిగణలో ఉన్న వయసును ఆధారంగా తీసుకొని నూతనంగా మండలంలో మంజూరైన పెన్షన్లు 555 కాగా గ్రామంలో సుమారు 67పెన్షన్లు మంజూరయ్యాయని ఆయన అన్నారు. చివరగా వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ అహ్మద్ అలీషా పెన్షన్ ఎంపిక పారదర్శకంగా జరిగిందని ఆధార్ అనుగుణంగా లబ్ధిదారులు ఎంపిక చేశామన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు ,గ్రామ కార్యదర్శి ఇంచార్జ్ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ వేంద్ర శ్రీను ,ఎస్సీ సెల్ నాయకులు చీపుర్ల సుందర్ రావు ,ముప్పిడి సంసాను ,బీసీ సెల్ నాయకులు వేంద్ర ఏసు, వెంద్రా చౌదరి, ఆవిడ దుర్గారావు ,మల్లేశ్వరం నాగు ,అంబటి దుర్గారావు వాలంటరీ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు తోడుగా మేము సైతం

## - నిడదవోలులో సామూహిక రిలే నిరాహార దీక్ష



నిడదవోలు సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో టిడిపి నాయకులు కుందుల సత్యనారాయణ నాయకత్వంలో గణేష్ చౌక్ సెంటర్లో చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుందుల సత్యనారాయణ మాట్లాడుతూ మచ్చలేని చంద్రబాబును సైకో ముఖ్యమంత్రి కావాలనే అరెస్టు చేయించి రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. అనేక నెలలు జైలు జీవితం గడిపిన జగన్ చంద్రబాబును కొన్ని రోజులైనా జైలులో ఉంచాలనే కోరికతోనే అక్రమ అరెస్టులకు పూనుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ వాళ్ళ కన్నా దారుణంగా వ్యవహరిస్తున్నారని పోలీసు రాజ్యాంగ మార్చారని ప్రజలందరూ ఈ సంఘటనలు గమనిస్తున్నారని ఎవరి నిజాయితీ ఏంటో ప్రజలందరికీ తెలుసునని రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దీక్షా శిబిరాన్ని జనసేన కార్యకర్తలు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పేరూరి సాయిబాబా, మద్దుకూరి రాధా, గుడ్ల బుజ్జి, లాల్ బహుదూర్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో టీడీపీ నిరాహార దీక్ష



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడంతో పాటు రిమాండ్‌కు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం జంగారెడ్డిగూడెం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ దీక్షలో టీడీపీ నాయకులు పాతూరి అంబేద్కర్, గుళ్ళపూడి శ్రీదేవి, ఘంటా శ్రీను, చిలపరెడ్డి ఇంద్రాణి, కోనేటి చంటి, రాగాని శ్రీనివాస్, కేఎల్‌ఎం.ఆనంద్, దొమ్మేటి శ్రీనివాస్, అద్దేపల్లి రవికుమార్‌లు కూర్చున్నారు. తొలుత విబిరాన్ని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, సాయిల సత్యనారాయణ, పెనుమర్తి రామ్‌కుమార్, తూటికుంట రాము, రాజాని స త్యనారాయణ, యాగంటి సుబ్రహ్మణ్యం, చిట్రోజు తాతాజీ, తడికమళ్ళ గోపాలరావు, చెరుకూరి శ్రీధర్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబుపై మూర్ఖోజులుగా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న తీరు, అక్రమ కేసులను బనాయించడం, ఆయనపై మరిన్ని కేసులు మోపేందుకు వారంట్లను సిద్ధం చేయడం వెనుక వైసీపీ చేస్తున్న కుట్రలను మారుమూల గ్రామాల ప్రజలకు టీడీపీ నాయకులు వివరించాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్‌చంద్రశేఖర మాట్లాడుతూ టీడీపీ కేడర్ మనోధైర్యం కోల్పోయేలా చేయడమే వైసీపీ కుట్ర అనే విషయాన్ని అన్నివర్గాల ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, బొమ్మాజీ అనిల్, సొంగా రోషన్‌కుమార్, ఆకుమర్తి రామారావు, మాముదూరి మహంకాళి, లీలాప్రశాంతి, కావమరపుకోట, లింగపాలెం మండల అధ్యక్షుడు కిలారి సత్యనారాయణ, గరిమెళ్ళ చలపతిరావు, మోటూరి వెంకటరామయ్య, ఘంటా సుధీర్, జంగారెడ్డిగూడెం పట్టణ, మండల టీడీపీ నాయకులు, నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణనాధుల ప్రతిమలు పంపిణీ



నిడదవోలు సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) : పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో మట్టి గణనాధుల ప్రతిమలను మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మట్టి గణనాధుల ప్రతిమలనే వాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. గమిని వీరన్న ఆర్థిక సహాయంతో జివిఎల్ఆర్ షాపింగ్ మాల్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, గుంటుపల్లి నాగ వెంకట శివకుమార్ ,కాళ్ళ రాంబాబు, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల రామచంద్రరావు, సాయి శ్రీనివాస్, అడ్డాల సత్య ప్రభాకర్, గొన్న బత్తుల రామారావు , పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : నిరుద్యోగ యువతీ యువకులు నైపుణ్యాలు అభివృద్ధికి, రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 ద్వారా స్వల్పకాలిక నైపుణ్య శిక్షన ఈ నెల 20 నుంచి ఇవ్వనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఘంటా సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు సమీపంలోని నాక్ శిక్షణ కేంద్రంలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ సర్వేయర్ కోర్సులలో రెండు నెలల స్వల్పకాలిక శిక్షణ ఇచ్చిఉపాధి కల్పిస్తామన్నారు. 9, 10వ తరగతి, ఐటీఐ పూర్తిచేసి, ఖాళీగా ఉన్న 45 ఏళ్ల లోపు యువతీ,యువకులు ఈ శిక్షణకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదిలోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9182342688ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# శ్రీనివాసపురంలో పెన్షన్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ అన్నారు. మండలంలోని శ్రీనివాసపురం గ్రామ సచివాలయం వద్ద బుధవారం కొత్తగా మంజూరైన 18 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యడ్లపల్లి రాధిక మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పెన్షన్లు అందిస్తోందన్నారు. అలాగే, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎమ్పీటీసీ జుజ్జవరపు తాతారావు, వైసీపీ నాయకులు చేతుల మీదుగా వితంతు, కల్లుగీత కార్మికులకు పింఛన్లను అంజదేశారు. వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపాల్టీలో పింఛన్లు పంపిణీ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఉదయం 11.30 గంటలకు కొత్త పింఛన్లను చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి పంపిణీ చేయనున్నారని కమిషనర్ పి.భవానీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మండల స్థాయి క్రీడాంశాల్లోఎంపికలు



పెనుమంట్ర, సెప్టెంబర్-13, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాల ప్రాంగణమునందు అండర్-14, అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి యోగ, కోకో, కబడ్డీ క్రీడాంశాల్లో సెలక్షన్స్ బుధవారం ఎంపికలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చిన్న సూర్యనారాయణ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఉంగరాల నాగేశ్వరరావు ఈ ఎంపికలు ప్రారంభించారు. ఈ సెలక్షన్స్ నందు మండలానికి చెందిన పీడీలు పీఈటీలు పాల్గొనడం జరిగింది. జడ్పీహెచ్ఎస్ పెనుమంట్ర వైఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ ఆలమూరు జడ్పీహెచ్ఎస్ మావుడూరు జడ్పీహెచ్ఎస్ పాలమూరు జడ్పీహెచ్ఎస్ జుత్తిగ గురుకుల పాఠశాల నెగిపూడి నుండి సుమారు వందమంది విద్యార్థిని విద్యార్థులు ఈ సెలక్షన్స్ లో పాల్గొనడం జరిగింది. ఈ సెలక్షన్స్ వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు సుజాత, కెనడి ఊహ కృష్ణ, శ్రీనివాసరెడ్డిలు, ఎంతో పారదర్శంగా నిర్వహించినట్లు మండల కో-ఆర్డినేటర్ పిడి కృష్ణారెడ్డి తెలియజేశారు.

# లింగపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 13 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది ఈ సందర్భంగా ఎత్తిపోతల పథకానికి భూ సేకరణ జరిగితే మిగులు భూమిని ఆన్లైన్ చేయడానికి సమస్యలు తలెత్తి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని లింగపాలెం లో బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ సభ దృష్టికి తీసుకు వచ్చారు సంబంధించిన సబ్ డివిజన్ రికార్డు మండల కేంద్రంలో ఉంచకుండా ప్రత్యేక కలెక్టర్ కార్యాలయంలో ఉంచారని దీని వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు మండల కేంద్రం లో భూముల సబ్ డివిజన్ అధికారులను ఉంచాలని కోరారు దీనిపై తాసిల్దార్ ఆర్ వి మురళి కృష్ణ స్పందిస్తూ ఉన్నతాధికారులకు సమస్యను తెలిపే రికార్డులను అందుబాటులో ఉంచేటట్లు చర్యలు తీసుకుంటామని అన్నారు లింగపాలెం మండలంలో ఈ ఏడాది 1095 హెక్టార్లలో పామాయిల్ మొక్కల తోటలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటికీ 2008 హెక్టార్లో మొక్కలు పంపిణీ చేశామని ఉద్యాన శాఖ సఫియా ఫర్విన్ తెలిపారు మూడేళ్ల నుంచి దరఖాస్తు చేసుకున్న రైతులకు కూడా పెట్టిన అందిస్తున్నామని అన్నారు మండలంలో 1,56 మొక్కలను దరఖాస్తు చేసుకుంటే అందరికీ అందించామని వివరించారు మండలంలో రైతు భరోసా 2023లో ఆరోహణ వారికి జమ కాకపోతే దరఖాస్తు చేసుకోకుండా అర్హులకు రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ ఎంపీపీ టు ఝాన్సీ రాణి ఎంపీడీవో ఆశీర్వాదం తాసిల్దార్ మురళీకృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపిపి కొదమ జ్యోతి కోరారు. బుధవారం జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణపై ఎంపీడీవో కే.విజయప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎమ్పీటీసీలు, కార్యాలయ సిబ్బంది, మండల అధికారులు, ఆరోగ్య, ఐసీడీఎస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ...,

## తెదేపా రిలే నిరాహారదీక్షలు



పెనుమంట్ర, సెప్టెంబర్-13, ప్రభాతవార్త: ఆచంటలో, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, తెలుగుదేశం పోలీట్ బ్యూరో సభ్యులు ఆదేశానుసారం యువ నాయకులు పితాని వెంకట్, ఆధ్వర్యంలోని యోజకవర్గ నాలుగు మండలాల, తెదేపా,నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు కండువాలతో నిరసన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ పోరాటంలో మేమంతా బాబు వెంటే.. అంటూ నినాదాలు ఇస్తూ, సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు ఇచ్చారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్టు చేయడం ఎటువంటి ఆధారాలు లేకుండా జైలుకు పంపించడం అన్యాయం అని అన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి ఇది పరాకాష్టగా మారింది అని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక 20 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. 73 సంవత్సరాల వయసులో కూడా, గుండె ధైర్యంతో ఉన్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. తప్పు చేసిన వాళ్ళు బయట తిరుగుతున్నారు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల కోసం నిరంతర శ్రామికుడిగా పనిచేస్తున్న, నాయకుడిని ఇంత అన్యాయంగా అరెస్టు చేయడం ఎక్కడ చూడ లేదని అన్నారు. ఇది వైఎస్ఆర్సిపి పతనానికి నాంది అని అన్నారు. 2024 ఎలక్షన్లలో వైయస్సార్ జగన్ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ప్రపంచ దేశాలు ఈ సైకో జగన్ పరిపాలన తీరును గమనించారని, 2024ఎన్నికల్లో తెదేపా పార్టీని ప్రజలు భారీ మెజార్టీతో బాబుని గెలిపిస్తారని అన్నారు. స్వచ్ఛమైన చంద్రబాబు గా మళ్లీ రాష్ట్రాన్ని, స్వర్ణాంధ్రప్రదేశ్,గా మార్చిరాష్ట్రాన్ని తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో, నాయకులు యువ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పొగాకు పంటకు బయోఫెస్టిసైడ్స్ వాడాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : వర్జీనియా పొగాకు రైతులందరూ బయోఫెస్టిసైడ్స్ వాడి నాణ్యమైన పొగాకును పండించాలని టుబాకో బోర్డు ఎక్స్‌టెన్షన్ మేనేజర్ జి.దామోదర్ సూచించారు. జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రం-1ను బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పొగాకు రైతులకు బయోఫెస్టిసైడ్స్, ట్రైకోడెర్మా, సూడోమోనాస్‌లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎస్థానిక మానికల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలోని పొగాకు నారుమడులను పరిశీలించి, సీటీఆర్ఐ అనుమతించిన వంగడాలను మాత్రమే పొగాకు నారుమడులకు, తోటలకు ఉపయోగించాలని సూచించారు. రాబోయే సీజన్‌కు బ్యారన్‌కు 35 క్వింటాళ్లు అనుమతించగా, దానికి మించి పొగాకును పండించినా, అనధికారి బ్యారన్లు నిర్మించినా రైతులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలం కేంద్రం సూపరింటెండెంట్ బి.శ్రీహరి, ఎస్‌జీవో కే.శ్రీధర్, పొగాకు రైతులు కూచిపూడి రమేష్, జి.మురళీ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కార్యాలయంలోనే నిరసన దీక్ష



ప్రభాతవార్త నరసాపురం : మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా నరసాపురం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు గారు మరియు నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ కోరాడ పాపారావు దొంగ పద్మారావు తాడివాడ రమేష్ గుడాల నాని మౌలాలి ఖాన్ మా ఊరి ఆనంద్. షాన్వాస్ ఖాన్ ముస్కుడి రవి నాగిడి రాంబాబు గల్లా బాబ్జి పట్టా మోహన్ బాబు ముస్కుడి రాజాబాబు సోమరాజు శ్రీనివాసరావు జానా రాంబాబు సమతం వెంకటేశ్వరరావు జి రామారావు దేశెట్టి సత్యనారాయణ మేక మధుసూదన్ రావు పావురాల వెంకటేశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# 15న ఏలూరులోని మెడికల్ కళాశాలను వర్చువల్ గా ప్రారంభించనున్న సీఎం జగన్

## -ఏర్పాట్లను పరిశీలించిన జెసి లావణ్యవేణి



ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 15వ తేదీన నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ వైద్య కళాశాలలను లాంఛనంగా ప్రారంభించి మొదటి ఏడాది మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి సందేశం ఇవ్వడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పేర్కొన్నారు. 15వ తేదీ ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలను వర్చువల్ గా ముఖ్యమంత్రి విజయనగరం నుంచి లాంఛనంగా ప్రారంభిస్తున్న సందర్భంగా సంబంధిత ఏర్పాట్లను బుదవారం జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పరిశీలించారు. కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజి ల మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థులతో ముఖ్యమంత్రి విజయనగరం జిల్లాలో కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుందని, మిగిలిన జిల్లాల వారితో వర్చువల్ ద్వారా ఆ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపిక చేసిన జిల్లాలకు చెందిన వైద్య విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి సంభాషించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నూతనంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్ణీత సమయంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. తొలిబ్యాచ్ వైద్య విద్యార్థులతో జెసి లావణ్యవేణి ముఖా ముఖి సంభాషిస్తూ తొలి బ్యాచ్ తరగతులు సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రారంభం అయ్యాయని అన్నారు. కొత్త కాలేజీ, కొత్త వసతి కల్పించడం జరిగిందని, జీజీహెచ్ ప్రిన్సిపల్, ఇతర బోధనా సిబ్బంది నియామకం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నూతన మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన తరగతి గదులను, పలు విభాగాలను ఆమె పరిశీలించారు. జెసి వెంట ప్రిన్సిపల్ కె.విజయకుమార్, ఏలూరు ఆర్డిఓ ఎస్.కె.ఖాజావలి, డియంహెచ్ఓ డా. శర్మిష్ట, నగరపాల సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, ఏలూరు తహాశీల్దార్ బి. సోమశేఖర్, ఎపిఎంఎస్ఐడి కో-ఆర్డినేటర్ సునీల్ కుమార్, ఇఇ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై కేసులు కొట్టేయాలని పూజలు



పెనుమంట్ర, సెప్టెంబర్-13, ప్రభాతవార్త: చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు న్యాయ స్థానములో కొట్టివేయలని కోరుతూ ప్రముఖ మాస శివరాత్రి సందర్భంగా నత్త రామేశ్వరం శ్రీ రామేశ్వర స్వామి వారికి టిడిపి నాయకులు అభిషేకాలు పురోహితులు కచిబోట్ల సూరిబాబు ప్రధాన అర్చకులు భాస్కర శర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు శ్రీరామ్ దుర్గా రెడ్డి ఎంపీటీసీ టివిన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ రెడ్డి, కడలి రాంబాబు, పి మణికంఠ, జెళ్ళ మనోహర్ ఉండ్రజవరపు కోటి తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ, గార్డెనింగ్‌పై విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం బోటనీ, హార్టీకల్చర్ విభాగాల ఆధ్వర్యంలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బీజడ్‌సీ, బీసీహెచ్ విద్యార్థులకు నర్సరీ, గార్డెనింగ్ అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌గా డి.వనజాక్షి వ్యవహరించారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఝాన్సీరాణి, విజయదీపిక, బద్రినారాయణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరిస్తా...!

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఎలీజా తెలిపారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పలువురు ఆయనను కలిసి సమస్యలను విన్నవించారు.

# చిన్న వెంకన్నను దర్శించుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ పద్మశ్రీ



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి గురువారం ఉదయం జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు సమర్పించారు. ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. ఈ ఈ క్రమంలో జడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి శామ్యూల్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మానుకొండ సుబ్బారావు, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత సతీష్,పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అత్తిలి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుని జన్మదినం సందర్భంగా అన్నదానం



అత్తిలి - సెప్టెంబర్ 13 (ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 364వ రోజు కు చేరుకుంది. అత్తిలి లోటిడిపి వ్యవస్థాపకుడైన కందుల శ్రీరామమూర్తి వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్లు పోలిశెట్టి చంటి,దాసం బాబ్జి, పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాస్, మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యన్నారాయణ,కాసగాని హనుమంతరావు, కొరిపల్లి హరి, బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,చేకూరి రవి,వర్రీ శ్రీను,గొనగాల సూర్యరాజు, పోలిశెట్టి గోపి, కందుల చైతన్య, చిట్టాల పార్వతి ,శిలబోయన దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిస్ యూనియన్ కు ప్రభుత్వ గుర్తింపు



అత్తిలి -సెప్టెంబర్ 13( ప్రభాత వార్త )రాష్ట్ర ప్రజా రవాణా విభాగంలో అత్యధిక సభ్యత్వం కల్గిన ఎంప్లాయిస్ యూనియన్ కు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.డి ఆలీ , డిపో కార్యదర్శి టివి శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా డిపో గ్యారేజ్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు .గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ కు , అమరావతి రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు కు , ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్సులకు కృతజ్ఞతలు తెలిపారు. డిపో మేనేజర్ పి వి.ఎన్. ఎమ్. ఏస్ ఎస్ మూర్తి గుర్తింపు పొందిన సంఘం వారికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# అర్హులకు పింఛన్లు

అత్తిలి -సెప్టెంబర్ 13( ప్రభాత వార్త ):రాష్ట్ర ప్రభుత్వం అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తోందని ఉరదళ్ళపాలెం ఎంపిటిసి గుండుమొగుల శ్రీనివాస్ అన్నారు .గ్రామం లో కొత్తగా పింఛన్లు మంజూరు ఐనవారికి పింఛన్లు అయన అందచేశారు .ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి సంవత్సరం పింఛన్ మొత్తాన్ని పెంచుతున్నారని చెప్పారు. .పాలూరు గ్రామం లో కూడా కొత్త పింఛన్లు సర్పంచ్ తానుకొండ దయా మణి , ఎంపిటిసి శరకడం రామలింగ విష్ణుమూర్తి అందచేశారు .

# వినాయక చవితి వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే నిర్వాహకులే బాధ్యులు : ఎస్పీ ప్రశాంతి




ప్రభాతవార్త-ఏలూరు : ఈనెల 18వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆహ్లాదకర వాతావరణంలో పండుగను జరుపుకునేందుకు ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి సూచించారు. ఉత్సవాల్లో ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా నియమ నిబంధనలు సూచించడం జరుగుతుందన్నారు. సూచించే నిబంధనలను వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలన్నారు. వినాయక ఉత్సవాల్లో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని చెప్పారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పందిరి/మండపాలు ఏర్పాటు చేసే కమిటీలు ముందుగానే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/ మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ లో చూపించి అనుమతి పొందాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయతీ/మున్సిపాలిటీ కి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా ప్రవేటు స్థలమైతే ఆ స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ అధికారులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవడంతో పాటు చుట్టుపక్కల నివసించే వారి సమ్మతి కూడా తీసుకోవాలని సూచించారు. అలాగే ఉత్సవ కమిటీలు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకుని ఆయా శాఖలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు/ మండపాలు వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో పకడ్బందీ జాగ్రతలు వహించి ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ చేయించుకోవాలని హితవు పలికారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని ఆదేశించారు. పందిళ్ళ/మండపాలు వద్ద శబ్ధకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు-2000 ప్రకారం గృహవాసాలు ప్రాంతాల్లో పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలని, అదేవిధంగా ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. భద్రత కోసం రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపలా ఉండి తగు భద్రతా ఏర్పాట్లు చేసుకావాలని చెప్పారు. అలాగే రాత్రి సమయాలలో పందిళ్ళు/మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదని అన్నారు. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లుకాని, ఫ్లెక్సీలుగాని రోడ్డుపైన రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదని, వినాయక పందిళ్ళ వలన ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది కలిగకుండా కమిటీలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. వినాయక విగ్రహం నిమజ్జనం ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదని హెచ్చరించారు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరగకుండా, మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించే వారు లేకుండా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. నిమర్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమర్జనకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ ప్రశాంతి స్పష్టం చేశారు.

# ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్ వెంకటేష్

## -సెప్టెంబరు 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష అమలు




ప్రభాతవార్త-ఏలూరు : ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే మనముందున్న కర్తవ్యమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఐటిడిఏ పివో యం. సూర్యతేజ, డియంహెచ్ఓ డా. ఎస్.శర్మిష్ట, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్, ఐసిడిఎస్, విద్యా తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష తరహాలోనే ఈ ఆరోగ్య సురక్షను కూడా చేపట్టాలన్నారు. ఒక నిర్ణీత రోజున హెల్త్ క్యాంపు నిర్వహించాలని, ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలన్నారు. వాటికి పరిష్కారం ఇచ్చే గొప్ప బాధ్యతను మనం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఇల్లు సందర్శించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభించే ఇంటింటి సర్వే ను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సరుక్ష కార్యక్రమం రూపొందించినట్లు చెప్పారు. ఎఎన్ఎంలు, సిహెచ్ఓ, ఆశ, వాలంటీర్లు, ప్రతిఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటారని వారికి అవసరమైన ఆరోగ్య సేవలను గుర్తిస్తారని చెప్పారు. 7 రకాల పరీక్షలు ఇంటివద్దే (బి.పి., షుగరు) చేస్తారన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి గ్రామాలు, పట్టణాల్లో హెల్త్ క్లీనిక్, సచివాలయాల యూనిట్ గా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పడతాయని, ఈ శిబిరాల్లో ప్రజలకు స్పెషలిస్టు డాక్టర్ల కన్సల్టింగ్ పరీక్షల నిర్వహణ, మందులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 27 మండలాలు మరియు యుఎల్ బిసి లతో కలిపి 31 ఉన్నాయని, 477 జగనన్న ఆరోగ్యశ్రీ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు దీనికి 62 బృందాలు ఏర్పాటు చేసినట్లు 104 వాహనాలు 41 కేటాయించినట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో స్పెషలిస్టు డాక్టర్లు 114 మంది, ఇతర స్పెషలిస్టులు 86 మంది, గైకానాలజిస్ట్ 9 మంది, చిన్న పిల్లల డాక్టర్లు 9 మంది, జనరల్ మెడిసన్స్ 9 మందిని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ డాక్టర్లను కేటాయించినట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్స్ 130 మంది, సిహెచ్ఓ లు 463 మంది, ఎఎన్ఎం లు 741 మంది, ఆశ వర్కర్లు 1861 మంది, కోర్ గ్రూప్ ఆఫీసర్స్ 6 గురు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం అమలుకు ఇప్పటికే జిల్లా, డివిజన్, మండలస్థాయి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 45 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూడా కీలక భాగస్వామ్యం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ టి. విశ్వనాథ్ శ్రీనివాస్, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డిప్యూటీ డియంహెచ్ఓ నాగేశ్వరరావు, డిఇఓ శ్యామ్ సుందర్, జిఎస్ డబ్ల్యూఎస్ రమణ, ఎస్సీ కార్పోరేషన్ ఇడి కుముదిని, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు...

## పాల్గొన్న ఉండి ఎమ్మెల్యే రామరాజు ..

ఉండి. సెప్టెంబర్13. ప్రభాతవార్త : చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ప్రతి ఒక్కరు ఖండించాలని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు పిలుపునిచ్చారు. అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే రామరాజు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు తెలుగు తమ్ముళ్లు చేపట్టారు . ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను పొంతన లేని ఆరోపణలతో స్కిల్ డెవలప్మెంట్ స్కాములో ఇరికించి అరెస్టు చేయటం దారుణం అన్నారు .నీతి నిజాయితీగల చంద్రబాబు నాయుడు పై బురద జల్లి ,మచ్చ వెయ్యాలని ఉద్దేశంతోనే ఈ అక్రమ అరెస్టులు చేశారని విమర్శించారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .తెలుగుదేశం ఒక క్రమశిక్షణ గల పార్టీ అని గుర్తు చేశారు .చంద్రబాబు సారథ్యంలో రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలుత ఎన్టీఆర్ విగ్రహానికిపూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో ఉండి మండల అధ్యక్షుడు కరీం మేరక నాగరాజు, మాజీ జెడ్పిటిసిలు కరిమేరక శ్రీనివాసు నాగ తులసి ,కాగిత మహంకాళి ,పార్టీ టౌన్ అధ్యక్షుడు కాగిత సత్యనారాయణ బుజ్జి ,కట్ట రాంబాబు,కునుకు శ్రీను, మోపిదేవి శ్రీను, పోత్తూరి వెంకటేశ్వరరాజు ,ముద్దు నూరి రంగరాజు, వాసు వర్మ,ప్రసాద్ రాజు ,గొట్టం బాబి, రుద్రరాజు సూర్యనారాయణ రాజు, పేరిచర్ల బాలకృష్ణ రాజు ,కేసన యాదగిరి ,ముదునూరి కృష్ణంరాజు ,సాయి లచ్చిరాజు,సాంబశివరాజు,బొచ్చు సరళ కుమారి ,నాగమణి ,తదితరులు పాల్గొన్నారు .

# మండలి మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అన్సరి భాష



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : వైయస్సార్సీపి పార్టీ కి కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఇటీవల మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ అన్సారి భాష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయిన గురువారం ఉదయం పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలారి ని దృశ్యాలు తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి సామ్యూల్, సొసైటీ చైర్మన్ లు గుర్రాల లక్ష్మణ్, చెరుకూరి ప్రసాదరావు, బండారు కాశీ విశ్వేశ్వరరావు,జుత్తుగ శ్రీనివాసరావు, గోరంట్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రిలే నిరాహార దీక్ష



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ద్వారకాతిరుమలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు,మరియు ఘంటా బాబ్జి, ఇమ్మడి రత్నాజీ, గంటా నాని, వాసిరెడ్డి ప్రవీణ్ కుమార్, కొటారు గాంధీ, కూరాకుల వీర వెంకట సత్యనారాయణ(బుజ్జి ), ఏలేటి సత్యనారాయణ,పొనుకుమాటి శ్రీసంధ్య,గువ్వల మావుళ్ళు, సుంకవల్లి శ్రవణ్ కుమార్,కొత్తపల్లి సుబ్బారావు, తదితరుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి అధ్వర్యంలో పెరవలి లో నిరహార దీక్ష శిభిరం

ప్రభాత వార్త పెరవలి మండలం : జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరి కి నిరసనగా బుధవారం తూర్పుగోదావరిజిల్లా నిడదవోలునియోజకవర్గం పెరవలి మండలం పెరవలి సెంటరులో నిరాహారదీక్ష చేపట్టిన నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లిశేషారావు ఈ కార్యక్రమంలోమాజీమంత్రివర్యులు కొత్తపల్లిశ్యామ్యూల్ జవహర పాల్గొని సంఘీబావం తెలియజేసి మీడియాతో మాట్లాడినారు మండల జనసేన పార్టీ సీపీఐ పార్టీలు సంఘీబావం తెలియజేసినారు ఈకార్యక్రమంలో పాల్గొన్న పెరవలిమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాలవెంకటరామకృష్ణమ్మ డీసిఎంయస్ మాజీ చైర్మన్ భూపతిరాజు రవివర్మ నిడదవోలునియోజకవర్గ ఐ టీడీపి అధ్యక్షులుఅబ్బిశెట్టిసత్తిరాజు పెరవలి మాజీ.టిడిపి అధ్యక్షులుసలాదికృష్ణమూర్తి పార్లమెంటరీఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డురామాంజనేయులు ఉండ్రాజవరం టిడిపి అధ్యక్షులు సింహాద్రిరామకృష్ణ నిడదవోలు టిడిపి అధ్యక్షులు వెలగనసూర్యారావు పెరవలి ఎంపీటీసి రాపాక ప్రమీల కుమారి ఖండవల్లి ఎంపీటీసి వనచర్లదివ్య క్లస్టర్ ఇంఛార్జులు వాకలపూడివీర్రాజు నల్లాకులవెంకటేశ్వరరావు నియోజకవర్గ ఐ టీడీపీ ప్రధానకార్యదర్శి మంగంరామారావు ముక్కామల ఉపసర్పంచ్ కాలదాసివీరేషుబాబు తెలుగుమహిళఅధ్యక్షులు నల్లూరిపుష్పావతి తెలుగుయువత. అధ్యక్షులుబద్రేదొరస్వామి మానికిరెడ్డిమురళీకృష్ణ సలాదిశ్రీహరి కాకిలేటినరేష్ షేక్ మీరావళ్ళీ కారుమూరిశేషు నిడదవోలుపట్టణపార్టీకార్యదర్శి తిరుపతిసత్యనారాయణ రావూరి నైజాం మండలపార్టీకార్యదర్శి చేబ్రోలుసత్యనారాయణ వేంద్రవెంకటరామమూర్తి నల్ల.సురేంద్ర కడలిసత్యనారాయణ మేడిచర్లబుజ్జి పడాలరామస్వామిరెడ్డి జన్ని.బ్రహ్మన్న ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ బండారుసాయిబాబా పొతాబత్తులశ్రీను దాసంనాగరాజు పేర్లనాగులు నామనబాలు బలుసువెంకట్రావు సంగీతజయరాజు పెన్మత్సమదు కౌరుబాబూరావు నరేంద్రవరపు వీరబద్రయ్య రెడ్డిసత్యనారాయణ దాసరిరాజబాబు మరియు నిడదవోలు నియోజవర్గం లోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువత మరియు అభిమానులు . పాల్గొన్నారు




# ఆసుపత్రి ప్రాంగణం శుభ్రం చేస్తున్న వైద్యులు

ఆగిరిపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : స్థానిక హోమియో వైద్యశాలలో మొక్కలు పెరిగటం , గడ్డి పెరిగాయి. వైద్యశాలలోనే పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు రోగాలు ప్రబలుతాయని స్థానిక వైద్యురాలు రజిత కాంపౌండర్ జ్యోతి లు బుధవారం పరిసరాలు చేసే కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని వైద్యాధికారి డాక్టర్ రజిత సూచించారు.



# వైభవంగా రుద్ర హోమము

ఆగిరిపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి మండలం కనసా నపల్లి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా రుద్ర హోమం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నక్షత్ర హారతి లు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు దేవులపల్లి సాయి నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చిన్న పొరపాట్లతో పెద్ద అనారోగ్యం

ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అల వాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించు కోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సి న పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్ధుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగు తుంది. వీటిని ఆపా లంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑

# పేదపిల్లల విద్యాభివృద్ధి సేవలో..

**భర్తతో జీవితం మాత్రమే పంచుకోలేదావిడ. ఆయన సేవనీ పంచుకున్నారు. అందుకే ఆయన చనిపోయినా ఆ ఆశయాన్ని బతికిస్తున్నారామె. ఉన్నదాంట్లో కాదు. ఉన్నదంతా సేవకే వెచ్చిస్తున్నారు. పిల్లలు బాగుంటే.. సమాజానికే కదా మేలంటూ విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు ఇరుకు గిరిజాదేవి.**



పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరమవ్వకూడదు. వసతులు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ రాణిస్తారని బలంగా నమ్ముతారు గిరిజాదేవి. అందుకే విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈవిడది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అదుర్రు గ్రామం. ఆర్టీసీలో సూపర్‌వైజర్‌గా చేసి, ఉద్యోగ విరమణ చేశారు. ఈమె భర్త ఐ.ఎల్.నారాయణ ఎఎస్పీగా పనిచేశారు. సంపాదనలో కొంతభాగం సేవకి ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థికసాయం చేసేవారు. పదవీ విరమణ అనంతరం కూడా సాయాన్ని ఆపలేదు. అప్పటిదాకా ఆయన నిర్ణయానికి తోడ్పాటు నిస్తున్న గిరిజాదేవి 2013లో భర్త చనిపోయాక ఆ బృహత్కార్యాన్ని తను కొనసాగిస్తూ వచ్చారు.

**ఇల్లు అమ్మి....** ఈ దంపతులకు పిల్లల్లేరు. పేద విద్యార్థులనే కన్నబిడ్డలుగా భావిస్తున్నారామె. ఆయన సంపాదనలో కొంత వెచ్చిస్తే గిరిజాదేవి మాత్రం ఉన్నదంతా ధారుపోస్తున్నారు. కాకినాడలో ఉన్న డాబా ఇల్లు. బంగారం ఆస్తి అమ్మేసి, అద్దె ఇంటికి మారారు. ఆ వచ్చిన సొమ్ము మొత్తాన్ని సేవకే వినియోగిస్తున్నారు. భర్త పేరిట 'ఐ.ఎల్.నారాయణ ట్రస్టు' ప్రారంభించి.. సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదుర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలకు ఇటీవల రూ.40 లక్షలతో ఆరు తరగతి గదులతో అదనపు భవనాన్ని నిర్మించారు. గతంలోనూ రూ.10 లక్షలతో సైన్సు బోధన కోసం ఓ భవనాన్ని కట్టించి ఇచ్చారు. ఏలూరు పోలీస్ క్వార్టర్స్‌లో రూ.16 లక్షలతో విద్యార్థుల కోసం శాశ్వత వసతి సౌకర్యాన్ని కల్పించారు. కాకినాడలోని ఓ ఆధ్యాత్మిక కేంద్రానికి రూ.12 లక్షలు విరాళం ఇచ్చారు. ఏటా కొంతమంది పేద విద్యార్థులను ఎంపిక చేసి, వారి విద్యాభ్యాసానికయ్యే ఖర్చు భరిస్తున్నారు.



**విద్యా సేవకే...** మా వారు విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చేవారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచారు. ఆయన చలవతో కొందరు చదువు పూర్తిచేసి మంచి స్థాయికి చేరగలిగారు! మా వారి ఆశయాన్ని నేను కొనసాగిస్తున్నా. ప్రతి నెలా వచ్చే ఫించనులో కొంత భాగాన్ని కూడా విద్యాభివృద్ధికే వెచ్చిస్తున్నా. మావారి స్వగ్రామంలోనూ, ఉద్యోగ విరమణ చేసిన ప్రాంతంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కోసం శాశ్వత భవనాల నిర్మాణాలు చేపట్టా. నా నిర్ణయానికి అందరి సహకారమూ తోడవ్వడం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. విద్యార్థులకు సాయం చేస్తే అది వారొక్కరికే ఉపయోగపడదు. సమాజాభివృద్ధికీ సాయమవుతుందని నమ్ముతా. విద్యకే కాదు.. మానసిక ప్రశాంతతనిచ్చే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు కూడా కొంత వెచ్చిస్తున్నాను. ఊపిరి ఉన్నంతవరకూ విద్యాభివృద్ధికి నిరంతరాయంగా సేవలందించడానికి నా వంతు కృషి చేస్తానంటారు 63 ఏళ్ల గిరిజాదేవి. విరాళాలు, భవనాలు కట్టించి ఊరుకోరామె. పాఠశాలకొచ్చి పిల్లలతో గడుపుతుంటారు. వారితో ప్రేమగా మాట్లాడుతూ చదువు గొప్పదనాన్ని చెబుతారు. వారి కలలు, ఇబ్బందుల గురించి తెలుసుకుంటారు. లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటిని సాకారం చేసుకోవాలంటూ ప్రేరణ కలిగిస్తుంటారు. వారి అవసరాలను తెలుసుకొని ఎవరికీ తెలియకుండా చేసే సాయాలూ ఎన్నో ఇంత చేస్తున్నారు కదా. అని ఎవరైనా పొగడబోతే మాత్రం 'ఇదంతా నా పిల్లల శ్రేయస్సు కోసమే కదా' అనేస్తారు. నిరాడంబరతకు ప్రాధాన్యమిచ్చే గిరిజాదేవి ఆ సేవల గురించి ఎక్కడా ప్రస్తావించడానికి ఇష్టపడరు. సేవకు ప్రచారమెందుకు? నా భర్త ఆశయాలను ఇలా నెరవేస్తున్నానంతే.. ఇందులో నా గొప్పదనం ఏముంది. అనే ఆవిడ సత్కారాలు చేస్తామంలూ ఎందరొచ్చినా సున్నితంగా తిరస్కరిస్తారు. ❑



# వీటితో కేన్సర్ దూరం

ఉల్లిగడ్డలు, అరటి, వెల్లుల్లి వంటి ప్రీబయాటిక్స్‌తో కేన్సర్ పెరుగుదలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో పై పదార్థాల కారణంగా ప్రీబయాటిక్స్ వల్ల వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం అయిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. శరీరంలోని కేన్సర్ కణాల పురోగతిని ఇవి నియంత్రించినట్టు క నుగొన్నారు. కణితి నిరోధక ఇమ్యూనిటీని పెంచడం ద్వారా ప్రీబయాటిక్స్ క్యాన్సర్ వృద్ధిని అడ్డుకుంటాయని తొలిసారిగా పై పదార్థాలను చేర్చుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతందని వారు అంటున్నారు. ఇక ప్రీబయాటిక్స్ నీర్ణవ్యవస్థలో మంచి బాక్టీరియాకు దోహదకారిగా ఉంటాయని ఎముకలు బలం పుంజుకునేందుకు అవస రమైన కాల్షియమ్‌ను శరీరం సంగ్రహించేందుకు అను కూలంగానూ పనిచేస్తాయని కూడా వారంటు న్నారు. ❑





# లక్ష్మీరూపం మగువకు హారం !

ధగధగ మెరిసే బంగారు నగ అమ్మాయి మెడలోకి చేరిందంటే లక్ష్మీకళ వచ్చేసినట్లే. కానీ, అచ్చంగా సిరుల తల్లి రూపాన్నే నగగా మార్చి వేసుకుంటే.. ఇంకెంత అందమో కదా! పసిడికి వజ్రాలు, తెలుపు రంగు రాళ్లను అద్ది చేసిన ఈ ఆభరణాలు అలాంటివే, బాగున్నాయి కదూ! శోభను తెచ్చిపెడుతోన్న ఇవి మీకూ చక్కగా నప్పేస్తాయి.

**చెలి చిట్కా**

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

















# కౌన్సెలింగ్ చేయించండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా రోజుల్లో చాల చిన్న వయసు లోనే అమ్మాయి లకు పెళ్ళిళ్ళి జరిగేవి. 20 ఏళ్ళ వయసుకే ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనే వాళ్లం. అయితే మా తరువాతి తరం అంటే మా కూతుళ్ళ కొడుకులు చదువుకోసం కొంత ఆలస్యంగా పెళ్ళిళ్ళు చేసుకున్నారు. అలాగే సమాజంలో పెళ్ళి చేసుకునే వయస్సు కొద్దిగా పెరిగింది. ఏది ఏమైనా అబ్బాయిలు, అమ్మాయిలు 25 సంవత్సపరాలకు ముందే పెళ్ళిళ్ళు చేసుకునేవారు. ఇప్పుడు 30 ఏళ్ళ వయస్సు వచ్చినా చాల మంది పెళ్ళి చేసుకోవడం లేదు. కొద్ది శాతం మంది అసలు పెళ్ళీ వద్దంకున్నారు. కొందరు పెళ్ళి చేసుకోవడానికి భయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. మా రోజుల్లో ఎక్కువ మంది పిల్లలు ఉండేవారు. ఒకరు కాక పోయినా ఒకరు తల్లి తండ్రులను ఆఖరి దశలో చూసుకునేవారు. ఇప్పుడు ఒకరు లేక ఇద్దరు పిల్లలతో ఆపేస్తున్నారు. వారు విదేశాలకు వెళ్ళిపోతే వృద్ధ తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. మనవళ్లతో ఆడుకోవాలన్న ఆశలు తీరడం లేదు. ఆఖరి దశలో గొంతులోగుక్కెడు నీళ్ళుపోసే వాళ్ళు కరవవుతున్నారు. నా మనవరాలు పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. ఇద్దరు పిల్లలు అమ్మాయి చిన్న వయసులోనే చనిపోయింది. నా కోడలు ఒక్క పాపతో చాలనుకున్నది. ఇప్పుడు ఆమె పెళ్ళి వద్దనడంతో నా కొడుకు, కోడలు చాల బాధపడుతున్నారు. ఆమె ఎం.టెక్ చదివి ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాది. 30 ఏళ్ళ వయసు వచ్చినా పెళ్లి వద్దంటోంది. ఈ కాలం అబ్బాయిలకు నమ్మలేమంటోంది. అసలు పెళ్లంటేనే అయిష్టం అంటున్నది. ఈ నేపథ్యంలో 84 ఏళ్ల వయస్సు ఉన్న నేను కూడ బాధపడుతున్నాను. నా మనుమరాలిని ఎలా మార్చాలో తెలియడంలేదు. ఆమెకు ఎన్ని విధాలుగా చెప్పినా ప్రయోజనంలేక పోతున్నది. మాకు పదికోట్ల ఆస్తి ఉంది. నా మనవరాలుకూడ బాగా పొదుపు చేస్తున్నది. పెద్ద ఇల్లు ఉంది, సంపద ఉన్నప్పటికి ఇంట్లో ఎవరికీ సుఖం లేదు. పెళ్ళి చేసుకోకుండా ఒంటరిగా ఉంటే నా మనమరాలి ఆఖరి దశ చాల ఘోరంగా ఉంటుందన్న బాధ నన్ను వేధిస్తోంది. అయితే ఆమెను మార్చడానికి వీలుకావడం లేదు. మీరే ఏదైనా మార్గం చూపగలరు.

**- శాంతమ్మ, అనంపురం.**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ తరంలో చాగా చిన్న వయస్సులో పెళ్ళి చేయడం మంచిదికాదు. అలా అని వయసు ముదిరిపోయేవరకు పెళ్ళి చేసుకోక పోయినా సమస్యలు వస్తాయి. ఇప్పటి పరిస్థితులను బట్టి 25 ఏళ్ళ వయస్సులో పెళ్ళి చేసుకోవడం చాలా మంచిది. ఉద్యోగం, కెరీర్ పేరుతో ఆలస్యం అయినా 30 సంవత్సరాలు దాటకుండా చేస్తే మంచిది అబ్బాయిలకు ఆలస్యం అయినా ఫరవాలేదు. అమ్మాయిల విషయంలో పలు సమస్యలు వస్తాయి. వయస్సు పెరిగే కొద్ది సంతానం కలిగే అవకాశాలు సన్నగిల్లుతాయి. అలాగే ఇతర సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఏ వయసులో ముచ్చట ఆ వయస్సులో తీర్చుకుంటే మంచిది. అయితే ఇప్పటి పరిస్థితులలో వివిధ కారణాల వల్ల పెళ్ళిళ్ళు ఆలస్యం చేస్తున్నారు. కొందరు సరైన సంబంధాలు వెదుకుతూ ఆలస్యం చేస్తున్నారు. కొందరు జాతకాల పిచ్చిలోపడి వచ్చిన వాటిని అంతా వదిలేస్తున్నారు. కొందరు సమాజంలో జరుగుతున్న ప్రేమ వైఫల్యాలు, దాంపత్య కలహాలు చూసి విరక్తి పెంచుకుంటున్నారు. కొంత మంది భయం, ఆందోళన అనుమానం లాంటి మానసిక సమస్యల వల్ల పెళ్ళి వద్దనుకుంటున్నారు. మీ మనవరాలు భయపడుతున్నాదని భావించాలి. దానికి కారణం దాంపత్య జీవితం పట్ల ఆసక్తి సన్నగిల్లడం లేదా జడత్వం ఒక కారణం కావచ్చు. లేదా ఇంకేవైనా వ్యక్తిగత కారణాలు ఉండవచ్చు. కాబట్టి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. మానసిక సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత కారణం అయితే చికిత్స చేయించండి. ❑

**వ్యధ**

**ఆధ్యాత్మికం**

# గురుత్వాన్నిచ్చిన సాయి

**ఏ తండ్రి అయినా** తన తనయుడు తనను మించిపోవాలనే కోరుకుంటాడు. ఇక అధ్యాత్మిక పథంలో సద్గురువు తన శిష్యులు తనంటివారు కావాలని కోరుకుంటాడు. సాయి బాబా కాశీనాథ గోవింద ఉపాసనీని తనంతటివాడు కావాలని కోరుకున్నారు. ఉపాసనీ 14 అశ్వత్థ వృక్షాలను నాటు అని అంతరార్థ యుక్తంగా పలికారు. అంతే కాదు సాయిబాబా 1913 జూలై గురుపూర్ణిమ రోజున గురుత్వాన్ని కూడా ఇచ్చారు. సాయిబాబా ఆదేశానుసారం ఉపాసనీ ఖండోబా ఆలయంలో ఆధ్యాత్మిక సాధన చేస్తున్నాడు. సాయిబాబా తన భక్తురాలైన చంద్రాబాయి బోర్కరును పిలచి, ఖండోబా ఆలయంలో ఉంటున్న ఉపాసనీకి గురుసేవ చేసిరమ్మని పంపారు. సేవ అంటే గురువుగా సేవించటం. ఆమె మంచి మానసిక ధారుఢ్యముకల వ్యక్తి కనుకనే బాబా ఆమెను ఆ పనికి పురమాయించాడు. ఆమె పూజా సామాగ్రితో ఖండోబా ఆలయానికి వెళ్లి ఉపాసనీ పాదాల చెంత కూర్చున్నది. ఉపాసనీ ఆశ్చర్యపోయి 'నా పాదాలను తాకవద్దు. వెళ్లిపో' అన్నారు. సాయి తనకు ఇచ్చిన ఆజ్ఞను అవేమీ వద్దు. నా పదాలను తాకవద్దు, వెళ్లు ' అంటూ కసురుకుంటూ పాదాలను వెనుకకు తీసుకున్నాడు ఉపాసనీ. 'కసిరినా సరే, కొట్టినా సరే. నేను సాయి ఆజ్ఞను పాటించవలసినదే అంటే ఆమె, ఆయన పాదాలను తన వైపుకు త్రిప్పుకున్నది. ఉపాసనీకి కోపం హెచ్చి పిడికిలి బిగించారు. ఆమె స్వరం పెంచి ' ఈ పాదాలు, ఈ శరీరం మీవేనా? మీ పాదాలు, శరీరం మాకు చెందుతాయి. ఈ ప్రపంచానికి చెందుతాయి. మీరేమి చెప్పి వినును అని ఆయన పాదాలపై పుష్పాలు ఉంచి, నైవేద్యంగా పాలను సమర్పించింది. ఉపాసనీ శాంతించలేదు. ఆమె ఊరుకోలేదు. 'మీరేమి మాట్లాడవద్దు. నన్ను చేసేది చేయనివ్వండి. ఈ గురుపూర్ణిమనాడు నా చేత మీకు గురుపూజ ప్రారంభింపచేశారు సాయి. మీరు వద్దంటే ఆగుతానా?' అన్నది ఆమె. ఉపాసనీ శ్రీ సాయినాథుని ఉన్నత సృజన వ్యక్తిగానే గాక, దేశ, విదేశాలను కూడా రక్షించి సరియగు మార్గాన్ని నిర్దేశింపగల మహా మహోన్నతుడని పేరుగడించాడు. షిరిడీకి కూతవేటు దూరంలో గల సాకూరీలో సాయిచే నిర్దేశింపబడిన ఉపాసనీ గురువయ్యాడు ఆయన ఆశ్రమం సాకూరీలో ఉంది.



**- యం.పి.సాయినాథ్**



## ఐసిసి ర్యాంకుల్లో టాప్-10లో
# ముగ్గురు బ్యాటర్లు

**కొలంబో:** ఆసియాకప్‌లో చెలరేగుతున్న భారతక్రికెటర్లు ఐసిసి ర్యాంకింగ్‌లో పైపైకి వెళ్లారు. పురుషుల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్‌నుంచి ముగ్గురు ఆటగాళ్లు టాప్10లో చోటు సాధించారు. పాకిస్థాన్‌నుంచి కూడా ముగ్గురు ఐసిసి ర్యాంకుల జాబితాలోచేరారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 863 రేటింగ్‌తో అగ్రస్థానంలో ఉంటే ఆసియాకప్‌లో రెండు అర్ధశతకాలుచేసిన భారత యువ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ 759 పాయింట్లతో రెండోస్థానానికి వచ్చాడు. ఇపుడు గిల్ బాబర్‌మధ్య రేటింగ్‌పాయింట్లు తేడా భారీగా తగ్గింది. పాకిస్థాన్‌పై అజేయశతకం బాదిన కోహ్లీ రెండుస్థానాలు పెరిగి ఎనిమిదోస్థానానికచేరుకోగా ఆసియాకప్‌లో వరుసగామూడు అర్ధశతకాలుచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మసైతం రెండుస్థానాలు మెరుగుపడి తొమ్మిదోస్థానానికి చేరాడు. ముగ్గురుభారత బ్యాటర్లు ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్10లో నిలవడం నాలుగున్నరేళ్ల తర్వాత ఇదే తొలిసారి. 2019జనవరిలో ధావన్, రోహిత్, కోహ్లీ టాప్10లో చోటు దక్కించుకున్నారు. పాక్ ఆటగాళ్లపరంగాచూస్తే ఇమాముల్ హక్ ఓస్థానం దిగజారి ఐదోర్యాంక్‌కు పడిపోయాడు. ఓపెనర్ ఫకర్‌జమాన్ మూడుస్థానాలు దిగజారి పదో ర్యాంక్‌కుపడిపోయాడు. ఆసియాకప్ సూపర్‌ఫోర్‌లో రెండు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసిన భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఐదుస్థానాలు మెరుగుపడి ఏడోస్థానానికిచేరాడు. హార్ధిక్ పాండ్య నాలుగుస్థానాలు మెరుగుపడి వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరోస్థానానికి చేరాడు. పాక్ బౌలర్లలో హారిస్ రవూఫ్ 8స్థానాలు మెరుగుపడి 21వ ర్యాంకుకు చేరుకోగా నసీమ్‌షా 11 స్థానాలు పెరిగి 51వ స్థానంలో ఉన్నాడబు. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఐసిసి వన్డే బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.



## టిమ్‌కుక్‌తో సింధు సెల్ఫీ

**శాన్‌ఫ్రాన్సిస్కో:** కాలిఫోర్నియాలో జరిగిన యాపిల్ ఈవెంట్‌లో పాల్గొన్న బ్యాడ్మింటన్ స్టార్‌క్రీడాకారిణి పివిసింధు యాపిల్ సిఇఒ టిమ్‌కుక్‌తో కలిసి సెల్ఫీ తీసుకుంది. ఈ ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ ఈరోజు యాపిల్ ఈవెంట్‌లో మునిగిపోయాను. ఇదొక మరపురాని క్షణం, అద్భుతమైన యాపిల్‌పార్క్‌ను చూడటం మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మీరు ఎప్పుడైనా ఇండియాకు వస్తే కచ్చితంగా మీతో కాలిసి బ్యాడ్మింటన్ ఆడతాను. ధన్యవాదాలు టిమ్‌కుక్ ఎంతో ఉత్సాహం, ఆశ్చర్యం గొప్ప సంభాషణ మీతోఅని క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడంతో క్రీడాభిమానులు కామెంట్లుపెడుతున్నారు. టెక్ దిగ్గజంతో బ్యాడ్మింటన్ దిగ్గజం కలుసుకోవడం సంతోషఫించాల్సిన క్షణం ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు గొప్ప వ్యక్తులు హ్యాపీ మూవ్‌మెంట్ అంటూ రాసుకొచ్చారు.

## నేను తీసిన ఆ రెండు వికెట్ల క్రెడిట్ రాహుల్‌భాయ్‌దే: కుల్దీప్ యాదవ్

**కొలంబో:** టీమిండియా వికెట్‌కీపర్ కెఎల్‌రాహుల్‌కారణంగానే తనకు వికెట్లు దక్కాయని చైనామెన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ అన్నాడు. బౌలింగ్‌కంటే బ్యాటింగ్‌పై ఎక్కువఫోకస్‌పెట్టానన్నాడు. ఏదో ఒకరోజుతనబ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందిస్తానని ధీమాతో ఉన్నాడు. ఆసియాకప్ 2023లో తన స్పిన్‌తో ప్రత్యర్థులను ఇబ్బందిపెడుతున్న కుల్దీప్‌యాదవ్ టీమిండియాకుప్రధానబౌలర్‌గా మారిపోయాడు. పాకిస్థాన్‌తో ఐదు వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ శ్రీలంకతో నాలుగు వికెట్లు తీసి భారత విజయంలో కీలకపాత్రపోషించాడు. తన సూపర్‌బౌలింగ్‌తో లోస్కోరింగ్‌గేమ్‌లో టీమిండియాను గెలిపించాడు. ఆ తర్వాత మీడియాతో కుల్దీప్ మాట్లాడుతూ కెఎల్‌రాహుల్‌కు క్రెడిట్ ఇచ్చాడు. రాహుల్‌ప్లానింగ్ అద్భుతమని, గడచిన రెండు మ్యాచ్‌ల్లో నేను తీసిన కొన్ని వికెట్లు ఆతని సలహాలతోనే వచ్చాయన్నాడు. సమర విక్రమ స్టంపౌట్, పాకిస్థాన్‌తో షాదాబ్‌ఖాన్ వికెట్ రాహుల్ ప్లానింగ్‌వల్లే పడేసినట్లు చెప్పానడు. ఇద్దరం కలిసి ఉచ్చుబిగిస్తే ప్రత్యర్థి బ్యాటర్లు చిక్కుకోవాల్సిందేనని ఈక్రెడిట్ అంతా కూడా రాహుల్‌భాయ్‌దేనని అన్నాడు.



## ఆసియా కప్ టోర్నీలో ఫైనల్‌మ్యాచ్‌పై ఉత్కంఠ
### భారత్ ప్యాక్‌మ్యాచ్‌లకే పోటీ తప్పదా?

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023టోర్నీలో హ్యాట్రిక్ విజయంతో దుమ్మురేపిన టీమిండియా మెరుగైన రన్‌రేట్‌తోఫైనల్‌కు వెళ్లింది. మరో మ్యాచ్‌ఫలితంతో సంబంధం లేకుండా ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన శ్రీలంక పాకిస్థాన్ మరో బెర్త్‌కోసం తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఈక్రమంలో ఇరుజట్లమధ్య గురువారం జరిగే మ్యాచ్‌కీలకంగా మారుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టేఫైనల్‌కు చేరుతుంది. వర్షంతో మ్యాచ్‌రద్దయితే మెరుగైన రన్‌రేట్ ఉన్న శ్రీలంక టోర్నీలో ముందంజవేస్తుంది. పాకిస్థాన్ శ్రీలంక చేతిలో ఓడిన బంగ్లాదేశ్ ఇప్పటికే ఇంటిదారిపట్టిన సంగతి తెలిసిందే. ఆసియాకప్ చరిత్రలో భారత్ పాకిస్థాన్ ఇప్పటివరకూ ఫైనల్‌లో ఆడలేదు.
టీమిండియా ఆరుసార్లు టైటిల్ గెలిచినా పాకిస్థాన్ రెండుసార్లు విజేతగా నిలిచినా ఇరుజట్లు ఫైనల్ ఆడలేదు. ఈటోర్నీ ప్రారంభానికిముందునిర్వహించిన మీట్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ స్పందిస్తూ ఈసారి గట్టిగా అనుకోండి అయిపోతుందని ఛలోక్తివేసాడు. భారత్‌ప్యాక్ ఫైనల్‌మ్యాచ్ ఆడాలంటే శ్రీలంక ఓటమి అవసరం. ఈటోర్నీలో రెండుసార్లు తలపడగా లీగ్‌మ్యాచ్ వర్షంతో రద్దయింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు చెలరగేడంతో పాకిస్థాన్ 228 పరుగుల తేడాతో చిత్తయింది. ముందురోజ శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. ఈమ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.1 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌట్ అయింది. అయినా కట్టుదిట్టమైన వ్యూహంతో 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కు వచ్చింది.

## వన్డేప్రపంచకప్‌కోసం అఫ్ఘాన్‌జట్టు రెడీ



**కాబూల్:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదో తేదీనుంచి ప్రారంభం కానున్న వన్డేప్రపంచకప్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ తన జట్టును ప్రకటించింది. హష్మతుల్లా షాహిదీ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఐపిఎల్‌లో లక్నో సూపర్‌ఘెయింట్ తరపున ఆడిన పేసర్ నవీనుల్‌హక్ రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆశ్చర్యకర విషయం ఏంటంటే ఆసియాకప్‌లో మంచి ప్రదర్శనచూపించిన గుల్బాదిన్‌నౌఇబ్‌కు ప్రపంచకప్‌లో చోటు రాలేదు. మాజీ కెప్టెన్ కరీం జనత్, షరాపుద్దీన్ అష్రఫ్, సులేమాన్ సఫీలకు కూడా నిరాసే ఎదురయింది. రషీద్‌ఖాన్, మహ్మాద్‌నబీ, ముజిబుర్‌రెహ్మాన్, నూర్ అహ్మాద్‌లతో ఆఫ్ఘన్ స్పిన్ విభాగం బలంగా ఉంది. నవీనుల్‌హక్, ఫజల్‌ఫారూకీ అబ్దుల్ రెహమాన్, ఒమర్జాయ్‌పేస్ బౌలింగ్ బాధ్యతలు తీసుకుంటున్నారు. ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ తన తొలిమ్యాచ్ అక్టోబరు ఏడున బంగ్లాదేశ్‌తో ఆడనుంది. అక్టోబరు 11న భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లు ఢిల్లీలో తలపడతాయి. హష్మతుల్లా షాహిదీ, రెహ్మానుల్లా గుర్బాజ్ ఇబ్రహీం జద్రాన్, రియాజ్‌హాసన్, రహ్మత్‌షా, నజీబుల్లా, జద్రాన్ మహ్మాద్‌నబీ, ఇక్రమ్ అలీఃల్, అజ్మతుల్లా, ఒమర్జాయ్ రషీద్‌ఖాన్, ముజిబుర్ రెహ్మాన్, నూర్ అహ్మాద్ ఫజల్ హాక్వీన్, ఫజల్ ఫారూఖీలు ఉంటారు.

## పోటీ ఇవ్వకపోతే మ్యాచ్‌ఫిక్సింగా?
### పాక్ మీమ్స్‌పై షోయబ్ అక్తర్ ఆగ్రహం



**కొలంబో:** భారత శ్రీలంక మ్యాచ్‌ఫిక్స్ అయిందంటూ పాక్ అభిమానులుచేసిన ట్రోలింగ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. చెత్తవాగుడు ఆపి ఆటను అర్ధంచేసుకోడం నేర్చుకోవాలని హితవు పలికాడు. ఆసియాకప్ 2023లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్4 మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. పాకిస్థాన్‌పై సెంచరీలుమోగించిన భారత్ ఆటగాళ్లు శ్రీలంకపై దారుణంగా విఫలం కావడంతో మ్యాచ్‌ఫిక్స్‌చేసారని ఆదేశ అభిమానులు ఆరోపించారు. పాక్‌ఫైనల్‌కు రావద్దని టీమిండియా కావాలనే ఓడిపోతున్నదని కామెంట్‌చేసారు. బ్యాటింగ్ విఫలం అయినా బౌలింగ్‌లో భారత్ సత్తాచాటి అసాధారణ విజయం అందుకుంది. దాంతో పాక్ అభిమానులు నోరుమూసుకున్నారు. ఈ ట్రోలింగ్‌పై షోబయ్ అక్తర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. అసలు పాక్ అభిమానులకు ఏమయిందో అర్థం కావడంలేదు. భారత్ మ్యాచ్‌ఫిక్స్‌చేసిందంటూ మీమ్స్ ట్రెండ్‌చేసారు. ఈమీమ్స్ చూసాక వీళ్లంతా బాగానే ఉన్నారా అనే సందేహం వస్తోందని, శ్రీలంక బౌలర్లు అసాధారణప్రదర్శనతో భారత్‌ను కట్టడిచేస్తే ఫిక్సింగ్ అని ఆరోపించడం భావ్యమేనా 20 ఏళ్ల వెల్లలాగే ఎలాంటి ప్రదర్శన ఇచ్చాడు బౌలింగ్‌లో ఐదు వికెట్లుతీసి బ్యాటింగ్‌లో 43 పరుగులుచేసింది గుర్తుకురాలేదా అని ఆగ్రహం వ్యక్తంచేసాడు. భారత్‌తరపున కుల్దీప్‌యాదవ్ నాలుగు వికెట్లు తీసి తన జట్టును గెలిపించాడు. రెండుజట్లమధ్యపోరు అద్భుతంగా ఉంది. పాక్‌జట్టు ఆటగాళ్లు పోటీ ఇవ్వలేకపోయారు. మన పేసర్లు సరిగ్గా ఆడలేదు. అప్పుడు ఇలాంటి ఫిక్సింగ్‌మాటలు ఎలా చెపుతారు అయితే తప్పకుండా పాక్ జట్టు పుంజుకుంటుందని అక్తర్ పేర్కొన్నాడు.

# వాణిజ్యం

## స్థిరాస్తి రుణాలకు ఆర్‌బిఐ కొత్త గైడ్‌లైన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** తమకు రావాల్సిన డబ్బుల విషయంలో బ్యాంకులు ఎంత చురుకుగా ఉంటాయో, రుణాలు పొందిన వారిని కొన్ని సార్లు అలాగే తమ చుట్టూ తిప్పించుకుంటాయి. ఇలాంటి నిర్లక్ష్యాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాపర్టీ లోన్స్ విషయంలో వినియోగదారులకు అనుకూలంగా ఆర్‌బిఐ పెద్ద నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లోన్ చెల్లింపులు పూర్తయ్యాక ఆస్తి పత్రాలను సకాలంలో తిరిగి అందించకుంటే కస్టమర్లకు నష్టపరిహారం చెల్లించాలని రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఈ మేరకు కొత్త ఉత్తర్వులను బుధవారం జారీచేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పాటు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్, రూరల్ బ్యాంక్స్, సహకార బ్యాంకులకు కూడా ఆర్డర్స్ పంపింది. రుణ చెల్లింపులు పూర్తయ్యాక డాక్యుమెంట్లను ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు తిరిగి అందించడంలో జాప్యం చేస్తున్నాయని ఎక్కువగా ఫిర్యాదులను అందుకోవడంతో రిజర్వ్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బిఐ కోడ్ ఆఫ్ ఫెయిర్ ప్రాక్టీస్ ప్రకారం కస్టమర్ ప్రాపర్టీ లోన్ వాయిదాలు పూర్తి చెల్లింపు తర్వాత వెంటనే ఆస్తిపత్రాలను పొందాలి. ఇకపై రుణ సంస్థలు లోన్ సెటిల్‌మెంట్ తర్వాత 30 రోజుల్లోపు కస్టమర్లకు ఒరిజినల్ డాక్యుమెంట్లను తిరిగి అందించాల్సి ఉంటుంది. కస్టమర్లు తమ సౌకర్యం ప్రకారం బ్రాంచ్ నుంచి పత్రాలను పొందవచ్చు. లోన్ మంజూరు సమయంలో బ్యాంకులు ఇచ్చే లేఖలో డాక్యుమెంట్ పత్రాలను ఎప్పుడు తిరిగి అందిస్తారనే తేదీని, డాక్యుమెంట్లు కలెక్ట్ చేసుకోవాల్సిన స్థలాన్ని బ్యాంకులు ముందుగానే సూచించాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. రుణ గ్రహీత మరణించినప్పుడు చట్టపరమైన వారసులకు వాటిని తిరిగి ఇచ్చే విధానాన్ని నిర్ణయించాలని తెలిపింది. అలాగే ప్రాపర్టీ లోన్ పూర్తిగా చెల్లించిన 30 రోజుల్లోపు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లను 30 రోజుల్లోగా తిరిగి అందించడంలో బ్యాంకు, ఫైనాన్స్ సంస్థవిఫలమైతే కస్టమర్లకు లేటు చేసిన ప్రతిరోజుకూ రూ.5 వేలు పరిహారంగా చెల్లించాల్సిందేనని రిజర్వ్ బ్యాంకు తన తాజా ఉత్తర్వుల్లో వెల్లడించింది.



## రాబడులు దాటేస్తున్న లీగల్ ఫీజులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఆర్థిక మాంద్యం చుట్టుముడుతుందన్న సంకేతాలతో ప్రపంచ దేశాల వృద్ధి రేటు మందగించింది. ఈ సమయంలో మంచి జోరు మీదున్న ఇండియా పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యల వల్ల గత నాలుగేళ్లలో దేశానికి ఇన్వెస్ట్‌మెంట్స్ వెల్లువెత్తాయి. ఇదే సమయంలో వివిధ రకాల ఖర్చులు ఆయాకంపెనీలకు గుదిబండగా మారినట్లు నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న వ్యాజ్యాలు, విలీనాలు, ఎక్విజిషన్ వల్ల దేశంలోని పలు కంపెనీల వృత్తిపరమైన, లీగల్ ఖర్చులు భారీగా పెరిగినట్లు ఏస్ ఈక్విటీ డేటా వెల్లడించింది. 2023లో 73 వేల కోట్ల మార్కును దాటినట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 23.4 శాతం పెరిగినట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 కంపెనీల మొత్తం లీగల్ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే 2019-2023 మధ్య 14.7 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. అదే కాలంలో రాబడిలోనూ 12.9 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 ఇండెక్స్‌లోని 29 కంపెనీల ప్రొఫెషనల్, లీగల్ రుసుములు రెట్టింపు అయినట్లు వెల్లడించింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఆదిత్య బిర్లా కేపిటల్ వంటి కంపెనీలు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పింది. ఇక దేశంలోని అతిపెద్ద కంపెనీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా అత్యధికంగా ఖర్చు చేశాయి. 2023లో టిసిఎస్ 21,337 కోట్లను ఎక్స్‌టర్నల్ కన్సల్టెంట్ల ఫీజుల కోసం వెచ్చించింది. ఇదే సమయంలో రిలయన్స్ ప్రొఫెషనల్ ఫీజులు కూడా 80శాతం పెరిగి 2,916 కోట్లకు చేరుకున్నాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలోని కంపెనీలు డేటా నిర్వహణ, గోప్యతా నిబంధనలు పాటించడంలో విఫలం కావడంతో ఆర్థికజరిమానాలు, వ్యాజ్యాల వల్ల చట్టపరమైన రుసుములు పెరిగే అవకాశం ఉంది. వీటికి తోడు రెగ్యులేటరీ ఫైలింగ్స్, బ్రోకరేజ్ సహా ఇతర ఖర్చులు అదనం. ఇవన్నీ కలిసి లీగల్ రుసుముల పెరుగుదలకు కారణం అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.



## అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు టాక్స్ రద్దు..

**వాషింగ్టన్, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్ర సమావేశానికి ముందు, భారత ప్రభుత్వం అమెరికన్ ఆపిల్స్ దిగుమతిపై అదనపు సుంకాన్ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తడంతో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ క్లారిటీ ఇచ్చింది. ఈ నిర్ణయం స్థానిక వ్యాపారుల వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపదని మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా ఆపిల్స్ దిగుమతి తక్కువగా ఉన్నప్పటికీ 50శాతం బేస్ డ్యూటీని అలాగే ఉంచామని, అదనపు సుంకాన్ని మాత్రమే రద్దు చేశామని ప్రభుత్వం తన వివరణలో పేర్కొంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి పీయూష్ కుమార్ మాట్లాడుతూ, ఏదైనా నిర్ణయం ప్రతికూల ప్రభావాన్ని చూపితే, స్థానిక ఆపిల్ పండించే రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం వద్ద తగినంత విధానపరమైన బాధ్యత ఉందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశీయ ఆపిల్స్‌తో పాటు వాల్‌నట్‌లు, బాదం పప్పులను పండించే ఉత్పత్తిదారులపై ఎలాంటి ప్రభావం



చూపబోదని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రభుత్వం ఈ నిర్ణయం ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం ప్రీమియం విభాగంలో పోటీని చూస్తుంది. ఇది దేశీయ వినియోగదారులకు మంచి ధరలకు మంచి నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది. 2019లో అమెరికన్ ఇండియన్ స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాన్ని పెంచిన తర్వాత అమెరికన్ యాపిల్స్, వాల్‌నట్‌లపై 20శాతం, బాదంపై కిలోకు రూ.20 చొప్పున అదనపు సుంకం విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ స్టీల్ అల్యూమినియం ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లోకి ప్రవేశం కల్పిస్తామని అమెరికా హామీ ఇవ్వడంతో ప్రభుత్వం ఈ సుంకాన్ని ఉపసంహరించుకుంది. ఎంఎఫ్ఎన్ సుంకం కింద, అమెరికన్ ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం పప్పుల దిగుమతిపై విధించిన కిలోకు 50శాతం, 100 శాతం, 100 రూపాయలు సుంకంలో ఎటువంటి మార్పులేదని ప్రభుత్వం తెలిపింది. వాస్తవానికి అమెరికన్ ఆపిల్ దిగుమతులు 2018-19లో 1,27,908 టన్నుల నుంచి 2022-23 నాటికి 4,486 టన్నులకు తగ్గాయి. అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు సుంకం విధించిన తర్వాత, ఇతర దేశాల ఆపిల్‌లు భారతీయ మార్కెట్‌లో దాని స్థానంలో నిలిచాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో భారత్, అమెరికా వివాదాల న్నింటినీ పరిష్కరించుకున్నాయని ప్రభుత్వం చెబుతోంది.

## ఫ్రీడమ్ సిప్‌తో మరింత రాబడి

**ముంబై, సెప్టెంబరు 13:** ప్రస్తుతం దేశంలో చాలా మంది తమ డబ్బును స్టాక్ మార్కెట్లలో ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో పెట్టుబడిగా పెట్టాలని చూస్తుంటారు. ఈ క్రమంలో మ్యూచువల్ ఫండ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. అలా సిప్ అనే పదం చాలా మందికి పరిచయమైంది. క్రమపద్ధతిలో కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడిగా పెట్టడాన్ని సిప్ అని పిలుస్తారు. ఇది ఆర్థిక క్రమశిక్షణను ప్రజలకు అలవాటు చేస్తుంది.
పైగా చిన్న మొత్తంలో దాచుకోవడాన్ని ప్రోత్సహిస్తుంటుంది. సాధారణంగా ఈ పద్ధతిలో క్రమం తప్పకుండా నిర్దిష్ట తేదీన ముందుగా ఎంపిక చేసిన మొత్తాన్ని ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ మొత్తాన్ని ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు విత్‌డ్రా చేసుకునేందుకు కూడా వెసులుబాటు ఉంటుంది.
ఇది సాధారణ సిప్ విధానం. అయితే ఇప్పుడు మనం ఫ్రీడమ్ సిప్ గురించి తెలుసుకుందాం. ఫ్రీడమ్ సిప్ అనేది మీ సాధారణ సిప్ ముగిసిన తర్వాత అమల్లోకి వస్తుంది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్‌డ్రావల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపి) అని రెండు భాగాలుంటాయి. ఉదాహరణకు మీరు 8 సంవత్సరాల పాటు ప్రతినెలా రూ.10వేలు పెట్టుబడి పెట్టాలని ఎంచుకుంటే, ఆ తర్వాత మీ ఎస్‌డబ్ల్యూపి ప్లాన్‌ని ఎంచుకునే అవకాశం ఉంటుంది. మీరు దానిని చేయకపోతే డిఫాల్ట్ ఎస్‌డబ్ల్యూపి ఆప్షన్ ఎంపికచేయబడుతుంది.

## బ్లూ డార్ట్ ఇక 'భారత్ డార్ట్'

**ముంబై, సెప్టెంబరు 13:** ఇండియా పేరును భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోన్న విషయం విదితమే. అయితే కార్పొరేట్ కంపెనీలు కూడా దీనిని క్యాష్ చేసుకోవాలని ముందుగానే తమ సేవల పేర్లలో మార్పులను చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో లాజిస్టిక్స్ మేజర్ బ్లూ డార్ట్ బుధవారం దేశంలో తన ప్రీమియం సర్వీస్ డార్ట్ ప్లస్ పేరును భారత్ ప్లస్‌కి రీబ్రాండ్ చేసినట్లు ప్రకటించింది. ఇది కంపెనీ ప్రయాణంలో కీలక మైలురాయిగా కంపెనీ పేర్కొంది. ప్రజల విభిన్న అవసరాలను తీర్చేందుకు తమ నిబద్ధతను నొక్కి చెబుతుందని అన్నారు. రీసెర్చ్ తర్వాత పేరు మార్పు ఆలోచన పుట్టినట్లు కంపెనీ వెల్లడించింది.



బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ భారత్‌ను ప్రపంచానికి, ప్రపంచాన్ని భారత్‌కు అనుసంధానం చేయడం కొనసాగించినందును ఈ పరివర్తన ప్రయాణంలో చేరాలని అన్ని వాటాదారులను ఆహ్వానిస్తున్నదని ప్రకటన పేర్కొంది. దీంతో కంపెనీ స్టాక్‌మార్కెట్లో 2.32 శాతం పెరిగి రూ.6,769 వద్ద ట్రేడయింది. భారత్‌డార్ట్ అనేది టైమ్ సెన్సిటివ్ డెలివరీ సర్వీస్, ఇందులో వేగం, భద్రత, వాల్యూ యాడెడ్ సర్వీసులతో డిజిటల్ పేమెంట్స్ ఎంపికలను కలిగి ఉన్న సేవగా కంపెనీ తెలిపింది. కంపెనీ ఇండియాలో తన భారత్ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్‌ను పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 220 దేశాల్లో తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పన్ను తర్వాత 59.74 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుస లాభాల నుంచి మంగళవారం నిఫ్టీ స్వల్ప విరామం తీసుకున్న విషయం విదితమే. తిరిగి బుధవారం లాభాల పరంపరను అందుకుంది. ఉదయం తీవ్ర ఊగిసలాట మధ్య ప్రారంభమైన మార్కెట్లకు మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతు లభించింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, పారిశ్రామికోత్పత్తి పుంజుకోవడం వంటి సానుకూల పరిణామాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 245.86 పాయింట్లు పెరిగి 67,466.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 76.80 పాయింట్లు పెరిగి 20,070 పాయింట్ల వద్ద స్థిరపడింది. భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ గతి లిమిటెడ్ షేరు 6.55 శాతం పెరిగి రూ.170.40 వద్ద నిలిచింది. ఐఓఎల్ కెమికల్స్ అండ్ ఫార్మా షేర్లకు గత కొన్ని రోజులుగా డిమాండ్ పెరిగింది. దీంతో కంపెనీ షేరు 19.62 శాతం పెరిగి రూ.525 వద్ద నిలిచింది. ఏరోఫ్లెక్స్ ఇండస్ట్రీస్ ఏరోస్పేస్ రంగంలోకి ప్రవేశించబోతోందన్న వార్తలతో షేరు 5.15శాతం పెరిగి రూ.156.30 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.